సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com /leaderramanamurthy/
www.twitter.com /leaderramanamurthy/

శనివారం • 24 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 236 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

సహస్ర ఘటాభిషేకం



శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా పుష్కర వార్షిక, మహా కుంభాభిషేక, సహస్ర ఘటాభిషేక వైభోత్సవం పురష్కరించుకుని శుక్రవారం నగరంలో వున్న మనోరమ థియేటర్ లక్ష్మీదేవి పేటలో వున్న షిరిడి సాయిబాబా ధ్యాన మందిరంలో ఆలయ శిఖరానికి కలశాలతో అభిషేకాలు చేస్తున్న భక్తులు -న్యూస్‌లీడర్, విశాఖపట్నం

హోదాకు... దారేది...?



- ఉభయ సభల్లో అడ్డుతగులుతున్న దాయాది రాష్ట్రాలు
- స్పీకర్ వెల్‌లోకి చొచ్చుకుపోతున్న అన్నాడీఎంకే,టీఆర్ఎస్
- ఆరో రోజు చర్చకు నోచని 'అవిశ్వాసం'
- ఆర్డర్‌లో లేదంటూ లోకసభ 27 కు వాయిదా
- రాజ్యసభలోను అదే తీరు




న్యూఢిల్లీ : రాష్ట్ర విభజన చట్టం అమలు,ప్రత్యేక హోదా అంశమై పార్లమెంట్ ఉభయసభల్లో పోరాడుతున్న ఏపీ ఎంపీలకు దాయాది రాష్ట్రాలు సహకరించకపోగా, అడ్డుతగిలే ధోరణితో వ్యవహరిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఏపీకి చెందిన అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష వైసీపీకి చెందిన ఎంపీలు అవిశ్వాస తీర్మాణం కోసం స్పీకర్‌కు నోటీసులు అందచేసిన విషయం తెలిసిందే. అయితే గత ఆరు రోజులుగా ప్రతీ రోజు స్పీకర్‌కు నోటీసులు ఇవ్వడమే తప్పా, ఇది చర్చకు మాత్రం నోచుకోవడం లేదు. లోక్‌సభ స్పీకర్ సభ ఆర్డర్‌లో వుంటేనే అవిశ్వాస చర్చకు ఆస్కారం ఇస్తామంటూ పదే పదే చెబుతుండడం,ఇదే అదునుగా ఏపీ దాయాది రాష్ట్రాలైన తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అన్నా డీఎంకే, టీఆర్ఎస్ ఎంపీలు సభలో గందరగోళం సృష్టిస్తూ సభ వరుస వాయిదాలకు కారకులు కావడం గమనార్హం. అవిశ్వాసంపై చర్చించాలంటూ ఏపీ ఎంపీలు, రిజర్వేషన్‌లు పెంపు అంశంపై తెలంగాణ, కావేరీ జలాలు విషయమై అన్నాడీఎంకే ఎంపీలు ఉభయ సభల్లో నిరసన తెలియచేస్తున్నారు. అయితే ఏపీ ఎంపీలు కాస్త సమన్వయంతో వ్యవహరిస్తున్నప్పటికీ, అవిశ్వాసం అంశం ప్రస్తావనకు వచ్చేసరికి ఒకేసారి అన్నాడీఎంకే, టీఆర్ఎస్ పార్టీలు సభ జరగనీయకుండా అడ్డుకోవడంతో ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతునే వుంది...శుక్రవారం ఉదయం లోక్‌సభ ప్రారంభమైన వెంటనే షహీద్ దివస్‌కు సంబంధించి స్పీకర్ సుమిత్రా మహాజన్ కీలక ప్రకటన చేశారు. స్వాతంత్ర్యసమరయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను జాతి గుర్తుచేసుకుంటున్నదని, వారి త్యాగాలు మరువలేనివని స్పీకర్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా అమరులకు నివాళులు అర్పించిన పార్లమెంట్ నిమిషంపాటు మౌనం పాటించింది. అమరులను తలుచుకుంటూ మౌనం పాటించడం పూర్తయిన వెంటనే సభలో ఎప్పటిలాగే నిరసనలతో అన్నాడీఎంకే , టీఆర్ఎస్‌లు హోరెత్తించాయి. మౌనం ముగిసిందన మిగతా 2లో ▶

అప్రమత్తంగా ఉండండి

దక్షిణాదిలో నాయకత్వాన్ని బలహీనపరచాలని చూస్తున్నారు
ఎంపీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు

మనపై కుట్ర జరుగుతోంది



అమరావతి : మోదీ, భాజాపా, ఎన్డీయే, యూపీఏపై కోపం లేదని.. రెండు జాతీయ పార్టీలు రాష్ట్రానికి అన్యాయం చేశాయన్నదే తమ బాధని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎంపీలంతా జాగ్రత్తగా వ్యవహరిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. రాబోయే ఇబ్బందులకు సిద్ధంగా ఉండాలన్న ఆయన అన్నింటినీ ఎదుర్కొనేందుకు సర్వసన్న ద్ధంగా ఉండాలని హితబోధ చేశారు. పార్లమెం టులో పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ఎంపీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వ హించారు. తెదేపా ఎంపీల పోరాటం ప్రజల్లోకి బలంగా వెల్లిందన్న చంద్రబాబు మిగతా 2లో ▶

457 వీసా రద్దు



మెల్‌బోర్న్ : హెచ్1 బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సర్కార్ కఠిన వైఖరి ఆందోళన రేకెత్తిస్తుండగా, తాజాగా ఆస్ట్రేలియా ప్రభుత్వ నిర్ణయం భారత టెకీలకు భారీ షాక్ ఇచ్చింది. అమెరికా బాటలో పయనిస్తున్న ఆస్ట్రేలియాలో విదేశీ ఐటినిపుణులకు ఉద్దేశించిన 457 వీసాను రద్దు చేసింది. దీని స్థానంలో ఒక కొత్త తాత్కాలిక నైపుణ్య కొరత (టెంపరరీ స్కిల్ షార్టేజ్) వీసాను తీసుకు వచ్చింది. మార్చి 18 నుంచి ఈ కొత్త వీసా పద్ధతిని అమలు చేస్తోంది. ఈ నిర్ణయం మిగతా 2లో ▶

మహారాష్ట్రలో ఎలుకల గొడవ

వారం రోజుల్లో 3,19,400 ఎలుకల్ని చంపేశారట



ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ సెక్రెటేరియట్ (మంత్రా లయ)లో వారం రోజుల్లో దాదాపు మూడున్నర లక్షల ఎలుకల్ని చంపేశారట. ఒక ఎలుకను చంపడానికి రూపాయి న్నర చొప్పున ఇవ్వడానికి ప్రభుత్వం కాంట్రాక్ట్ యిచ్చింది. అయితే సదరు కాంట్రాక్టరు కేవలం ఏడు రోజుల్లో 3,19,400 ఎలుకల్ని చంపినట్లు చూపించి బిల్లు పెట్టాడు. అయితే అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ జరిగినపుడు సీనియర్ బీజేపీ నాయకుడు, మాజీమంత్రి ఏక్‌నాథ్ ఖండ్సే దీనిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో 3,19,400 ఎలుకల్ని చంపారంటే ఎలా సాధ్యం మిగతా 2లో ▶

సోనియా గాంధీకి అస్వస్థత



న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ అస్వస్థతకు లోనయ్యారు. తన కుమార్తె ప్రియాంక వాద్రాతో కలసి ఆమె సిమ్లా పర్యటనకు వెళ్లగా అక్కడ అనారోగ్యం పాలవడంతో గురువారం రాత్రి చండీగఢ్‌కు తరలించారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో సోనియాగాంధీని ఢిల్లీకి తీసుకెళ్లారు. చండీగఢ్ లోని ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీలో చికిత్సకు సోనియా నిరాకరించడమే కారణమని ఓ అధికారి వెల్లడించారు. దాంతో ఆమెను ఢిల్లీకి తరలించినట్టు చెప్పారు. సోనియాగాంధీ పరిస్థితి నిలకడానే ఉందని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీ హాస్పిటల్ సూపరింటెండెంట్ రమేష్ చంద్ స్పష్టం చేశారు. సోనియాగాంధీ, తన కుమార్తె ప్రియాంకతో కలసి బుధవారం సిమ్లాకు 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న చరబ్రా గ్రామాన్ని సందర్శించారు. అక్కడే ప్రియాంకా కాటేజీ నిర్మాణం జరుగుతోంది.

రైతుల కోసం
అన్నాహజారే ఆమరణ నిరాహార దీక్ష



దిల్లీ: ఏడేళ్ల క్రితం అవినీతిపై పోరాటం చేసి యూపీఏ ప్రభుత్వాన్ని వణికించిన ప్రముఖ సామాజిక కార్యకర్త, లోక్‌పాల్ ఉద్యమకారుడు అన్నాహజారే మరోమారు నిరసనకు దిగారు. దిల్లీలోని చారిత్రక రామ్‌లీలా మైదానంలో శుక్రవారం ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. తొలుత రాజ్‌ఘాట్‌లో జాతిపిత మహాత్మాగాంధీకి నివాళులర్పించిన హజారే.. అక్కడి నుంచి షాహీద్ పార్కు వరకు తన అనుచరులతో ర్యాలీగా వెళ్లారు. అనంతరం రామ్‌లీలా మైదానంలో నిరశన దీక్షకు కూర్చున్నారు. కాగా.. అన్నాహజారే దీక్ష నేపథ్యంలో రామ్‌లీలా మైదానం పరిసర ప్రాంతాల్లో దిల్లీ పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. లోక్‌పాల్ చట్టం కోసం 2011లో హజారే నిరాహార దీక్ష చేసిన విషయం తెలిసిందే. అవినీతిని నిర్మూలించేందుకు లోక్‌పాల్ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ 2011 ఏప్రిల్ 5న నిరశన దీక్షకు దిగారు. ఆయన ఉద్యమానికి మేధా మిగతా 2లో ▶

కూలిన భవనం పైకప్పు

ఏడుగురి కార్మికులకు గాయాలు



కూలిన భవనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

గాజువాక, న్యూస్ లీడర్ : నిర్మాణ దశలో ఉన్న భవనం పైకప్పు అకస్మాత్తుగా కూలడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి. గాజువాకలోని సీయంఆర్ షాపింగ్ కాంప్లెక్సు సమీపంలో చైతన్యనగర్ జాతీయ రహదారికి ఆనుకొని వున్న స్థలంలో ఐదు అంతస్థుల భవన నిర్మాణం జరుగుతోంది. మొదటి దశ పనుల్లో భాగంగా రెండవ అంతస్థుకు గురువారం రాత్రి స్లాబ్ వేసారు. వేసిన కొద్ది గంటలకే స్లాబ్ కూలిపోవడంతో పనులు నిర్వహిస్తున్న ఏడుగురు కార్మికులకు గాయాలయ్యాయి. తెల్లవారు జామున సంఘటన జరగడంతో ఎవరికీ ఎటువంటి మిగతా 2లో ▶

25 రాజ్యసభ సీట్లు
6 రాష్ట్రాల్లో పోలింగ్



దిల్లీ : తెలంగాణ సహా మరో ఐదు రాష్ట్రాల్లో శుక్రవారం రాజ్యసభ ఎన్నికల పోలింగ్ జరిగింది. మొత్తం 25 సీట్లకు ఎన్నికలు జరుగుతుండగా అందులో 10 ఉత్తర్‌ప్రదేశ్ నుంచే ఉన్నాయి. తెలంగాణ నుంచి 3, పశ్చిమ్‌బంగా నుంచి 5, కర్ణాటక నుంచి 4, ఝార్ఖండ్ నుంచి 2, ఛత్తీస్‌గఢ్ నుంచి 1 ఉన్నాయి. ఉత్తర్‌ప్రదేశ్ నుంచి కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ కూడా బరిలో ఉన్నారు. యూపీలోని 10 స్థానాల్లో మిగతా 2లో ▶

జగమే మాయ!



నా ఎఫ్‌బి సమాచారం గురించి భయంలేదు..
నా ఫేస్‌బుక్ అకౌంట్స్ అన్నీ నకిలీవే..!

నీరవ్, చోక్సీలపై
ఎస్ఎఫ్ఐఒ దర్యాప్తు



న్యూఢిల్లీ : పంజాబ్ నేషనల్ బ్యాంకు స్కాంలో నీరవ్, చోక్సీలు నిధులు దారిమళ్లించేందుకు ఉపయోగించిన డొల్ల కంపెనీలను తేల్చేందుకు తీవ్ర ఆర్థిక నేరాల దర్యాప్తు సంస్థ (ఎస్ఎఫ్ఐఒ) రంగంలోకి దిగినట్లు అధికారులు తెలిపారు. పరారీలో ఉన్న ఆర్థిక నేరగాళ్లకు సంబంధించిన 117 కంపెనీల రికార్డులు, పత్రాలను సమర్పించాలని ఎస్ఎఫ్ఐఒ కోరింది. నీరవ్ మోడీ, చోక్సీలు సంస్థలు, కంపెనీలు, ట్రస్టులను ఉపయోగించి బ్యాంకుల ద్వారా సేకరించిన నిధులను దారి మళ్లించి వాడుకున్నట్టు సమాచారం. ఎస్ఎఫ్ఐఒ ఇప్పటికే మిగతా 2లో ▶

నీటి పైపులు
లీకులు



- ఒక వైపు వృధా... మరో వైపు వెధ
- కలుషితమౌతున్న పురపాలక సరఫరా
- మరమ్మత్తుల పేరిట గొట్టాలు వెలికితీత
- పని చేయకుండానే వదిలేస్తున్న సిబ్బంది
- జనాన్ని భయపెడుతున్న మేన్‌హోల్స్
- తరుచూ ప్రమాదాలు
- 14వ వార్డులో గోతిలో పడిన వృద్ధురాలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మహావిశాఖనగరపాలక సంస్థ నీటి సరఫరా విభాగం అధికారులు మంచినీటి పైపులు నిర్వహణకు నీళ్లువదిలేయడంతో ఒకవైపు మంచినీటి సమస్యతోపాటు కలుషిత నీటి సమస్య కూడా ప్రజలకు అవస్థలు పాలుచేస్తోంది. ఇప్పటికే ఎండలకు గొంతెండి నీటి కోసం తహతహలాడుతున్న జనానికి పురపాలక మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | శనివారం 24-3-2018 | Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
11377 8/3-8/4

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
11137 11/2 - 12/8



LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్ళి అవసరాలకు 5 Crores వరకు House/Flat/ Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేనివారు Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488
11384 13/3 - 15/4



కావలెను
SVS రెస్టారెంట్, ఊర్వశి జంక్షన్ కంచరపాలెం నందు పనిచేయుటకు వెయిటర్స్ పార్శిల్ బోయ్స్ / గర్ల్స్ కావలెను.
9642123143
11452 19/3-26/3

కావలెను
మా సంస్థలో పనిచేయుటకు తెలుగులో ధారాళంగా మాట్లాడే అమ్మాయిలు, చేతి వ్రాత అందంగా వ్రాయగలిగే అబ్బాయిలు అర్జెంటుగా కావలెను.
93916 66266
11389 16/3-24/3

కావలెను
గొడౌన్ అసిస్టెంట్స్, ఆటో డ్రైవర్లు కావలెను.
92466 12502
11456 22/3-29/3

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసీ వారిచే
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్ ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్. హోటల్‌లో రూ. 79/-లకే 30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970
11338 11/2 - 12/8

PLOT FOR SALE
పైడి-భీమవరం హైవే ఫేసింగ్ శ్రీ మిత్ర ఉడా 90 గజాలు నార్త్ బిట్ అమ్మకమునకు కలదు.
97045 45144
90308 43884
11454 20/3 - 27/3


OLD AC BUYING
More Value any old A/C 4000 to 5000 below 5 years A/C 6000 TO 12000 any Un Condition A/C 2500/- to 3000/- Towers A/C Package A/C Units buying only.
95509 53369
11380 9/3 - 11/4

LOANS..LOANS
గృహ, కమర్షియల్ బిల్డింగ్ కొనుట లేదా నిర్మించుట లేదా తనఖాపై, స్థలం, పొలం తనఖాపై, టేకోవర్+టాపాప్, ఇండస్ట్రీస్, ప్రాజెక్ట్స్, స్కూల్స్, హాస్పటల్స్, OD, టర్మ్‌లోన్ ఏదైనా upto 5cr Cibil Problem ఉన్నా ITR లేకున్నా సంప్రదించండి.
79890 77965
11091 10/3 - 12/4

ఉద్యోగ అవకాశం
ప్రముఖ కార్పోరేట్ సంస్థలో పనిచేయుటకు మేనేజర్స్/మేనేజర్ ట్రైనీలు కావలెను. ఉద్యోగులు, రిటైర్డ్ పర్సన్స్, వ్యాపార అనుభవం గలవారు అర్హులు. 30+, M/F, Part/Full Time. అధిక ఆదాయం.
9440559401, 8790511431
11510 15/3-16/4

కావలెను
పెందుర్తి, అక్కయ్యపాలెం, సీతమ్మధార, హెచ్.బి కోలనీ, సిరిపురం జంక్షన్, కూర్మన్నపాలెం, డాబాగార్డెన్స్, శ్రీకాకుళంలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్స్ కావలెను. 8గం॥డ్యూటీ, ఆదివారం శెలవు.
97010 91968
11511 17/3-25/3

రిసెప్షనిస్ట్ (M)బాయ్స్ కావలెను
శ్యామ్ డార్మెటరీ
2వ అంతస్తు, టైటాన్ షోరూం బిల్డింగ్ ద్వారకానగర్, వైజాగ్.
92466 15866
11391 21/3-28/3



RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET CRASH COURSE COACHING
11100 20/3 - 27/3

BUSINESS OFFER
MLM లీడర్స్‌కు ఆహ్వానం కేవలం రూ.1500/-లతో గోవా యాత్ర మరియు ప్రతి రోజూ రూ.400/- నుండి రూ.3000/- ఆపైన రూ.9000/- వరకు సంపాదించుకునే అవకాశం.
www.infitourism.com
85005 09034, 77992 19789
11089 9/3 - 25/3

HOUSE FOR SALE
2BHK, 2nd Floor (Group House) 820 Sft. Bread New @ Mindi/Highway నుండి 1 కి॥మీ దూరంలో అమ్మకమునకు కలదు.
70362 95699
11512 20/3 - 27/3

FLAT FOR SALE
2 BHK Flat 850 Sft for Sale అగనంపూడి Steel Plant Road, Rs. 17,00,000/- No Mediators
92471 72201
11456 21/3-28/3

సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు
థైరాయిడ్ (T3T4TSH) లిపిడ్ ప్రొఫైల్, లివర్, కిడ్నీ, ఐరన్ డెఫిషియన్సీ, డయాబెటిక్ (HBA1C), హీమోగ్రామ్, ECG మొదలగు ముఖ్యమైన 65 ఆరోగ్య పరీక్షలు కేవలం రూ.1000/- మాత్రమే.
శ్రీ శ్రీనివాస డయాగ్నొస్టిక్ సెంటర్ సత్యం జంక్షన్ దగ్గరలో శివాలయం ఎదురుగా, నక్కవానిపాలెం, విశాఖపట్నం.
7382259417, 8639232623
11098 19/3-3/4

కావలెను
ద్వారకానగర్ మెస్‌లో పనిచేయుటకు అనుభవం గల సప్లయర్స్, వెజిటబుల్ కట్టర్స్ పుల్కా, చపాతీలో అనుభవం కలవారు కావలెను.
99124 62673
11390 17/3 - 24/3

కావలెను
పార్లర్‌లో పనిచేయుటకు అనుభవం ఉన్న క్యాషియర్ (6:00am to 3:00 pm 3:00 pm to 11:00 pm), వెజ్ & నాన్ -వెజ్ కుక్ చపాతి & పరోటా మాస్టర్ దోశ మాస్టర్, గ్రైండర్, స్టాల్ బాయ్స్ (పార్శిల్స్)
81432 59226
79951 51290
91332 48466
11601 21/3-28/3

కావలెను
విక్రాంత్ సెక్యూరిటీ
అచ్యుతాపురం బ్రాండెక్స్ నందు సెక్యూరిటీ గార్డుగా పనిచేయుటకు స్త్రీ / పురుషులు కావలెను. అనుభవం మరియు ఇంగ్లీషులో మాట్లాడగలిగిన సూపర్ వైజర్స్ కావలెను. డ్యూటీ : 8 గంటలు యలమంచిలి, పరవాడ, అనకాపల్లి, అచ్యుతాపురం వారికి మాత్రమే ప్రాధాన్యత.
Venue : UM STUDIO & INTERNET పూడిమడక రోడ్, అచ్యుతాపురం
91001 03012
86391 77096
11099 19/3-3/4

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999
11451 19/3-3/4

హోటల్ V పార్లర్
బుధవారం & ఆదివారం (పార్శిల్ మాత్రమే)
1 చికెన్ బిర్యానీ
1 మటన్ బిర్యానీ
చికెన్ స్టార్టర్
కేవలం : రూ. 299/-
చైనీస్ కాంబో : వెజ్ ఫ్రైడ్‌రైస్ వెజ్ స్ప్రింగ్ రోల్ 250 మి.లీ. కూల్‌డ్రింక్ రూ. 100/- లకే
చికెన్‌ఫ్రైడ్‌రైస్ చికెన్ స్ప్రింగ్ రోల్ 250 మి.లీ. కూల్‌డ్రింక్ రూ. 150/- లకే
ఇండియన్ కాంబో : వెజ్ బిర్యానీ+2 పుల్కా వెజ్ స్టార్టర్ వెజ్ కర్రీ+ పెరుగు అన్నం రూ. 230/- లకే
చికెన్ బిర్యానీ+2 పుల్కా చికెన్ స్టార్టర్ చికెన్ కర్రీ పెరుగు అన్నం రూ. 299/- లకే
RTC కాంప్లెక్స్ TO రామాటాకీస్ రోడ్ GVMC జోన్-2 కార్యాలయం ప్రక్కన వైజాగ్. ఫోన్ : 88865 44961
11097 15/3-1/4

OFFICE TO-LET
అనకాపల్లి నెహ్రూచైక్ (4xRoads) దగ్గరలో మల్టీ కాంప్లెక్స్‌లో 2A/C ఆఫీస్ ఛాంబర్స్ + రిసెప్షనిస్ట్ హాల్ ఫర్నీచర్ + కంప్యూటర్‌తో సహా ఆఫీసు కొరకు అద్దెకు కావలసినవారు సంప్రదించండి.
90306 09099
11455 21/3-28/3

TRADING
Commodity మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి మీ పెట్టుబడి పై 15% to 20 % . ప్రతి నెల సంపాదించుకునే అవకాశం. మినిమం పెట్టుబడి 5000/-
1. FreeTrading A/c with Mobile App
2. Free Trading & Training
3. 100% Guarented Returns
70363 99399
63011 82606
11373 6/3-8/4

మద్యపానం మానేయడం ఎలా?
బరువు పెరగడానికి / తగ్గడానికి
షుగర్, ఆస్తమా, గ్యాస్, జాయింట్ పెయిన్స్‌కు మందులు
• విశాఖపట్నం : హోటల్ దాక్షాయని, చావులమదుం జంక్షన్, రైల్వే స్టేషన్ రోడ్, ప్రతినెల 5,19 తేదీల్లో
• రాజమండ్రి : మెట్రో లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతినెల 3,17 తేదీల్లో
• కాకినాడ : శ్రీ రామప్ప లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతినెల 4,18 తేదీల్లో
ఆదివారం / పండగ శెలవులో కూడా మందులు అమ్మబడును
11450 17/3 - 25/3

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
11383 12/3 - 12/4

మూలికా వైద్యం
అంగస్థంబన లేకపోవడం, సెక్సులో ఎక్కువసేపు చేయలేకపోవడం, అంగం లావుగా, దృఢంగా, బలంగా ఉండుటకు వనమూలికా ఔషధం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చును.
డా॥ సి.హెచ్. రామకృష్ణ విజయవాడ
84650 56299
11602 21/3-28/3

హోమియో
చర్మ, కీళ్ళు, గ్యాస్ట్రిక్, షుగర్, బి.పి. ఉబిపిర్లు, థైరాయిడ్, కిడ్నీ, గర్భాశయ, మానసిక, శారీరక వ్యాధులు, ఎలర్జీ, ఆస్తమా మొదలగు దీర్ఘవ్యాధులకు
అభినందన హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజిస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

లీడర్
చదవండి ! చదివించండి!!

నీటి పైపులు లీకులు

(మొదటిపేజీ తరువాయి)

కుళాయిలు ద్వారా సరఫరా అయ్యే కొద్దోగొప్పో నీటిని తాగుదామన్నా.. కుళాయి గుండా నీటిలో చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలు సరఫరా కావడంతో అయిష్టంగానే ఆ నీటిని సేవించకతప్పడం లేదు. రంగుమారిన కుళాయి నీటిపై చాలా కాలంగానే ప్రజలు గగ్గోలు పెడుతున్నా అధికార యంత్రాంగం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించడం గమనార్హం. నగరవ్యాప్తంగా మంచినీటి సరఫరా కోసం జీవీఎంసీ నీటి సరఫరా విభాగం అన్ని ప్రాంతాల్లో పైపులైన్లు వేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయా పైపులైన్లు ఏర్పాటుచేసే విషయంలో ముందు చూపు లేకుండా ఇష్టానురాజ్యంగా వేసినట్టు తెలుస్తోంది. నగరంలో అన్ని ప్రాంతాలకు మున్సిపల్ వాటర్ సరఫరా చేసేందుకు వీలుగా దశలువారీగా విస్తరిస్తూ వచ్చారు. ఈనేపథ్యంలో పలు మురికివాడల్లో కూడా పైపులైన్లు ఏర్పాటుచేశారు. ఈమేరకు అన్ని ప్రాంతాలకు నీరందించేందుకు వీలుగా పైపులైన్లు ఏర్పాటుచేసే విషయంలో ఏదో ఆదరబాదరాగా ఏర్పాటుచేశారు. దీంతో పలు పైపులైన్లు అండర్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసినప్పటికీ, మరికొన్ని మురుగుకాలువల్లోను, పెంటకుప్పలకు ఆనుకొని మరీ ఏర్పాటుచేశారు. అయితే ప్రజలు ఎంతో ప్రీతిగా సేవించే ఈ మంచినీటికి "స్వచ్ఛత" కల్పించే విషయంలో మాత్రం అధికారులు జాగ్రత్తలు తీసుకోవడం లేదని తెలుస్తోంది. ముఖ్యంగా నిర్వహణ విషయంలో అధికారులు, సిబ్బంది నామ్‌కేవాస్తేగా వ్యవహరిస్తున్నారన్నది పలు పైపులైన్లను పరిశీలిస్తే అవగతమౌతోంది. పలు పైపులైన్లు లీకులు ఏర్పడడంతో నీటి సరఫరా జరిగే సందర్భంలో నీరంతా రోడ్లుపైన, కాలువల్లోను వృధాగా పోతోంది. ఇప్పటికే నీటికి కటకటలాడుతున్న నగర వాసులకు వృధాగా పోతున్న ఆ నీరు కంట కన్నీరు తెప్పిస్తోంది. ఈ విషయాన్ని అలా వుంచితే.. ఇంతకీ ఆ పైపులైన్లు ద్వారా సరఫరా అవుతున్న నీరు మంచినీరేనా ? అన్నది పరిశీలిస్తే సవాలక్ష అనుమానాలు రేకెత్తుతున్నాయి. కాలువలు, పెంటకుప్పలు మీదుగా సాగుతున్న ఈ నీటిసరఫరా పైపులైన్లు కూడా అక్కడక్కడ లీకులు వుండడంతో నీటిలో అవి కలిసిపోవడం, ఆ కలుషిత నీరే ఇళ్లల్లో కొళాయిలు ద్వారా విడుదల కావడంతో చాలా కాలంగా ప్రజలు దీనిపై అసంతృప్తి వ్యక్తం చేస్తునే వున్నారు. ఇక ఈ విషయమై నీటిసరఫరా విభాగం అధికారులకు పలువురు ఫిర్యాదు చేస్తే పరిస్థితి మరోలా మారుతోంది. మరమ్మత్తు విషయంలో తాము ఆ పనిచేయమని చెప్పకపోయినా, మొక్కుబడి పనులకు శ్రీకారం చుట్టి మధ్యంతరంగానే ఆ పనిని వదిలేసే సందర్భాలున్నాయి. ఇందుకు ఉదాహరణగా జీవీఎంసీ 14 వ వార్డులోని నక్కవానిపాలెంలో పైపులైన్ పరిశీలిస్తే పరిస్థితి అద్దం పడుతోంది. ఈ ప్రాంతంలో అండర్ గ్రౌండ్‌లో వున్న పైపులైన్ లీకవుతున్న సమాచారాన్ని తెలుసుకొని అధికారులు, సిబ్బంది మరమ్మత్తులకు శ్రీకారం చుట్టారు. ఈమేరకు సాక్షాత్తూ మండల తహశీల్దార్ కార్యాలయం సమీపంలోనే వున్న ఆ పైపులైన్‌ను బయటకు తేసేందుకు పెద్ద గొయ్యిని తవ్వారు.. అంతవరకు బాగానే వున్నా మరమ్మత్తు మాత్రం దానికి చేయలేదు. కనీసం అక్కడ పైపులైన్ కోసం లోతుగా తవ్విన గొయ్యిపై ఎలాంటి పైకప్పు కూడా వేయకుండానే అలాగే వుంచేశారు. ప్రధాన రహదారి కావడంతో అటువైపుగా రాకపోకలు సాగించేవారికి ఈ గోతులు ప్రమాదాలకు ఆహ్వానిస్తున్నాయి. పగటి పూట కిందకు చూసుకొని నడవకపోయినా, రాత్రి వేళల్లో అటువైపుగా వెళ్లినా ఆ గోతులో పడాల్సిందే. ఇటీవలే ఒక వృద్ధురాలు ఆ రహదారి గుండా పోతూ కాలుజారి ఆ గోతులో పడిన సంఘటన అందరిలో మరింత భయాందోళనకు గురిచేసింది. ఒక వైపు మంచినీటి పైపులైన్‌ను మరమ్మత్తు చేయకపోగా, సమస్య మరింత జఠిలమయ్యేలా, ప్రమాదాలు కలిగే విధంగా పైపులైన్ కోసం తవ్విన గోతులపై ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టపోగా, కనీసం హెచ్చరికల బోర్డు కూడా ఏర్పాటుచేయకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నక్కవానిపాలెం పరిస్థితే నగరంలో అనేక ప్రాంతాల్లో కూడా దర్శనమిస్తున్నాయి. దీన్ని బట్టి మంచినీటి సరఫరా విభాగం పైపులు లైన్లు నిర్వహణ విషయంలో ఎంత శ్రద్ధ వహిస్తున్నారో ? నగర ప్రజలు కోసం వారు ఎంత కష్టపడిపోతున్నారో ? అవగతమౌతోందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ వాటర్ సప్లయ్ అధికారులు స్పందించి నగరంలో మున్సిపల్ వాటర్ వృధాగా పోకుండా, కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే నిర్వహణ విషయంలో ప్రజా జీవనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చిత్తశుద్ధితో నిర్వర్తించాలని పలువురు కోరుతున్నారు.

మనపై కుట్ర జరుగుతోంది

(మొదటిపేజీ తరువాయి)

నిన్న జరిగిన నిరసనలే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్లి అనుకున్న లక్ష్యం సాధించాలని సూచించారు. ప్రజల మనోభావాలు ప్రతిబింబించాలనే పదేపదే కేంద్రం చుట్టూ తిరిగామని, అయినా చేయలేదన్నారు. మనకు ఇవ్వాల్సినవి కోత పెడుతూ ఇతరులకు మాత్రం ధారాళంగా ఇస్తున్నారని మండిపడ్డారు. ఎవరిమీద తాము కుట్రలు, కుతంత్రాలు చేయడంలేదని.. రాష్ట్రానికి న్యాయం చేయాలన్నదే తమ డిమాండ్ అని స్పష్టంచేశారు. తెలుగుదేశం పార్టీ బలపడితే రాష్ట్రానికి రాజకీయంగా మేలు జరుగుతుందని, తెదేపాని బలహీనపరిస్తే రాష్ట్రం బలహీన పడుతుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం వినూత్న అభివృద్ధి కార్యక్రమాలు అనేకం చేపట్టామని, నాలుగేళ్లలో సగటున ఏడాదికి 10.5% వృద్ధి సాధించామని, తెలంగాణలో 8.5% వృద్ధి వచ్చిందని వెల్లడించారు. తెలంగాణకు ఆదాయం ఎక్కువ, జనాభా తక్కువ ఉండటంతో తలసరి ఆదాయంలో చాలా ముందుందన్నాని పేర్కొన్నారు. తలసరి ఆదాయంలో ఈ అంతరం పూడాలని అందుకు తగిన తోడ్పాటు కేంద్రం అందించాలన్నారు. తాము రాజకీయాల్లోకి వచ్చింది ప్రజలకు మేలుచేసేందుకని కుట్రలు, కుతంత్రాలు చేయడానికి కాదని, ఈ విషయం మూడు పార్టీల నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. హోదా ఒక్కటే తీసుకుని ప్రోత్సాహకాలను వదిలేయాలని వైకాపా చూస్తోందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌పై కుట్ర జరుగుతోందని, దక్షిణాదిలో నాయకత్వం బలహీన పరచాలని చూస్తున్నారని ఆరోపించారు. ఏపీలో ఇన్ని ఆందోళనలు జరుగుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని.. ఈశాన్య రాష్ట్రాలకు 3వేల కోట్ల రూపాయలు విడుదల చేసి ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చే నిధుల్లో మాత్రం కోత విధిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రతిఒక్కరూ ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో విశ్వసనీయత అతి ముఖ్యమన్న చంద్రబాబు... విశ్వసనీయత వల్లే 2014లో ప్రజలు తెదేపాని గెలిపించారన్నారు. విశ్వసనీయత లేదు కాబట్టే వైకాపాను ఓడించారని గుర్తుచేశారు. ప్రజల్లో తమపై ఉంచిన విశ్వసనీయత కాపాడుకోవాలని నేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, అసెంబ్లీ వ్యూహకమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

జైట్లీ రమ్మన్నారు.. వెళ్లమంటారా?

ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో ఎంపీ సుజనాచౌదరి, మంత్రి యనమల రామకృష్ణుడు పరస్పర విరుద్ధ అభిప్రాయాలు వ్యక్తంచేశారు. రైల్వే జోన్, ఇతర అంశాలపై స్పష్టత ఇస్తామని.. తన ఛాంబర్‌కి రావాలని అరుణ్ జైట్లీ తమకు సమాచారం ఇచ్చారని.. దీనిపై ఏం చేయమంటారు?అని సుజనాచౌదరి ముఖ్యమంత్రి చంద్రబాబుని అడిగారు. దీనిపై యనమల స్పందిస్తూ.. పోరాటం చేసే సమయంలో కేంద్ర మంత్రులను కలిస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని అభిప్రాయపడ్డారు. హోదాతో పాటు అన్ని అంశాలపై స్పష్టత ఇవ్వాల్సింది కేంద్రమే అని చంద్రబాబు స్పష్టం చేశారు. కేంద్ర మంత్రులు ఎక్కడైనా ఎదురైతే మర్యాద పూర్వకంగా మాట్లాడొచ్చని.. కానీ వారి ఛాంబర్లకు వెళ్లి కలవడం సరికాదని చంద్రబాబు తెలిపారు. హీరో శివాజీ చెప్పిన విషయాలను కొందరు పార్టీ నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఆ అంశాన్ని పరిశీలించాలని కోరారు.

6 రాష్ట్రాల్లో పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

8 చోట్ల భాజపా సులువుగా గెలుస్తుండగా.. సమాజ్‌వాదీ, బహుజన్ సమాజ్‌వాదీ పొత్తు కారణంగా మరో సీటు గెలవడంపై అనుమానాలు నెలకొన్నాయి. 245 మంది రాజ్యసభ సభ్యుల్లో ఉత్తర్‌ప్రదేశ్ నుంచే 31 మంది ఎంపీలు ఉంటారు. 2017 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించడంతో ఆ పార్టీకి ఎక్కువ రాజ్యసభ స్థానాలు వచ్చాయి. ప్రస్తుతం రాజ్యసభలో భాజపాకు 58 మంది ఎంపీలు ఉన్నారు. మొత్తం 58 మంది రాజ్యసభ అభ్యర్థుల పదవీకాలం ముగియనుండగా.. వాటిలో 10 రాష్ట్రాల నుంచి 33 స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవమయ్యాయి. ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో కేంద్రమంత్రులు రవిశంకర్ ప్రసాద్, ప్రకాశ్ జావడేకర్ కూడా ఉన్నారు. మిగిలిన 25 స్థానాలకు ఈరోజు పోలింగ్ కొనసాగింది. సాయంత్రానికి ఫలితాలు వెలువడుతాయి.

457 వీసా రద్దు

(మొదటిపేజీ తరువాయి)

భారతీయ ఐటి నిపుణులను భారీగా దెబ్బతీయనుంది. 90వేల మంది విదేశీ ఉద్యోగుల్లో అత్యధికులు భారతీయులే (22శాతం) కావడం గమనార్హం. ఆస్ట్రేలియా తాజా నిర్ణయం అక్కడిభారతీయులకు తీవ్ర ఎదురుదెబ్బగా పరిణమించనున్నది. నైపుణ్యం అవసరమైన ఉద్యోగాల్లో అర్హులైన ఆస్ట్రేలియన్లు లేనిపక్షంలో వారి స్థానంలో విదేశీయులను నాలుగేళ్లపాటు వివిధ కంపెనీలు నియమించుకునేందుకు 457 వీసా వీలు కల్పిస్తున్నది. ఇప్పుడు దీనిని రద్దు చేయడంతో అక్కడ శాశ్వత నివాసంకోసం చూస్తున్న భారతీయులకు ఇది నిజంగా చేదువార్త. దేశంలోని నిరుద్యోగ సమస్యను పరిష్కరించే క్రమంలో విదేశీయులు ఉపయోగించే వర్క్ వీసాలను రద్దు చేయాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రకటించింది.

మహారాష్ట్రలో ఎలుకల గొడవ

(మొదటిపేజీ తరువాయి)

అని ఆయన ప్రశ్నించారు. బ్రిహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌లో రెండేళ్ళలో ఆరు లక్షల ఎలుకల్ని మాత్రం చంపగలిగారు అని ఆయన వెల్లడించారు. అయితే మంత్రాలయ (సెక్రెటేరియట్)లో 3,19,400 ఎలుకలు వున్నాయని ఒక సర్వేలో వెల్లడయిందట. వీటిని చంపడానికి జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ ఆర్నెళ్ళు గడువు ఇస్తూ కాంట్రాక్టుకి ఇచ్చింది. అయితే కాంట్రాక్టర్ అన్ని ఎలుకల్ని ఏడురోజుల్లో చంపేసినట్టు బిల్లు పెట్టేశాడు. అంటే రోజుకి 45,269 ఎలుకల్ని చంపేశాడన్నమాట. అంతేకాదు నిమిషానికి 31.68 ఎలుకల్ని చంపినట్టు కాంట్రాక్టర్ లెక్క చూపించాడు. ఒక రోజు చంపిన ఎలుకల బరువు 9,125.71 కేజీలు వుంటుంది. అంటే వీటిని బయటకు తరలించాలంటే ఒక ట్రక్కు అవసరం. కానీ అలాంటి ట్రక్కు లేవి మంత్రాయలయానికి రాలేదు. మరి చచ్చిన ఎలుకలు ఏమయ్యాయి? అని ఖాండ్సే ప్రశ్నించారు. దీనికి బదులు మహారాష్ట్ర ప్రభుత్వం పది పిల్లుల్ని మంత్రాలయంలో వదిలేసి వుంటే ఇంత భారీ బిల్లు అయివుండేది కాదన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐఓ దర్యాప్తు

(మొదటిపేజీ తరువాయి)

ఫైర్‌స్టార్ డైమండ్ ఇంటర్నేషనల్, అదీశ్వర్ దియా-జ్యూవెల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లకు నోటీసులు పంపింది. కాగా, అమెరికా, హాంకాంగ్, బెల్జియం, రష్యా, మకావు, ఫ్రాన్స్, దక్షిణాఫ్రికా, అమెరికా, బ్రిటన్ కేంద్రంగా పెద్దసంఖ్యలో షెల్ కంపెనీలను వీరు ఏర్పాటు చేసినట్టు భావిస్తున్నారు. విదేశాల్లోని భారత దౌత్య కార్యాలయాల సహకారంతో ఆయా దేశాల్లో నీరవ్, చోక్సీల పేరుతో ఉన్న నివాసాలు, కార్లు, బ్యాంకు ఖాతాలు ఇతర ఆస్తుల వివరాలను దర్యాప్తు సంస్థలు సేకరిస్తున్నాయి. నీరవ్, చోక్సీలు సంవత్సరాల తరబడి ఎంత మొత్తం దారి మళ్లించారనే అంశంపై ఇడి ఇప్పటికే అమెరికా, బెల్జియం, దుబారు సహా 13 దేశాలను సంప్రదించిన సంగతి తెలిసిందే. ఆయా దేశాల్లో వీరి కంపెనీల కార్యకలాపాలు, బ్యాంకు లావాదేవాలను ఇడి అధికారులు ప్రశ్నించారు. త్వరలోనే ఈ కుంభకోణంపై నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీ, పిఎన్‌బి అధికారులపై అభియోగపత్రాలను నమోదు చేస్తామని సిబిఐ, ఇడి స్పష్టం చేశాయి. చార్జిషీట్‌ల ఆధారంగా విదేశాల్లో తలదాచుకున్న నిందితులను భారత్‌కు రప్పించే ప్రక్రియను చేపట్టనున్నట్లు ప్రకటించాయి.

హోదాకు దారేది ?

(మొదటిపేజీ తరువాయి)

దానికి సూచనగా స్పీకర్ సుమిత్రా మహాజన్ 'ఓం శాంతి..' అంటూ పేర్కొనడంతో వ్యూహాత్మకంగా అప్పటికే వెల్‌లో ఉన్న టీఆర్ఎస్, ఏఐడీఏంకే సభ్యులు మౌనం ముగిసిన మరుక్షణమే నిరసన నినాదాలు మొదలెట్టారు.. దీంతో స్పీకర్.. 'శాంతి తర్వాత అశాంతి..' అని చమత్కరించారు. లోక్‌సభ ప్రారంభమైన వెంటనే ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు చేతపట్టి నినాదాలు చేశాయి. దీంతో సభ్యులు సభను సజావుగా నడిపించడానికి సహకరించాలంటూ ఒక్కసారి మాత్రమే స్పీకర్ మహాజన్ కోరి.. కాసేపు అటూ ఇటూ చూసి... సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. కేవలం మూడు నిమిషాల్లోనే సభ వాయిదా పడింది. ఆ తరువాత కూడా సభలో ఇదే పరిస్థితి ఎదురుకావడంతో ఈ నెల 27 వ తేదీన లోక్‌సభ వాయిదా వేస్తూ స్పీకర్ ప్రకటించారు. ఇక రాజ్యసభలోను ఇదే పరిస్థితి ఎదురైంది. రాజ్యసభ ప్రారంభమైన వెంటనే విపక్ష ఎంపీలు తమతమ సమస్యల పట్ల ఆందోళనలు చేపట్టారు. సభ సజావుగా జరిగేందుకు సహకరించాలంటూ ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ ఎం. వెంకయ్యనాయుడు పదేపదే కోరినప్పటికీ ఫలితం లేకపోయింది. ఒకానొక సమయంలో వెంకయ్య ఆగ్రహం కూడా వ్యక్తం చేశారు. ప్రతి రోజూ ఇలాగే అయితే ఎలా అంటూ ఆయన ప్రశ్నించారు. అయినప్పటికీ నిరసన కార్యక్రమాలను విపక్ష సభ్యులు కొనసాగించడంతో... సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్టు వెంకయ్య నాయుడు ప్రకటించారు. దీంతో ఎప్పలాగే ఏపీ ఎంపీలు పార్లమెంట్ వెలుపుల తమ నిరసన తెలియచేశారు.

కూలిన భవనం పైకప్పు

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం లేని కారణంగా సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఉదయం నాలుగు గంటలకు గాయాలు పాలైన క్షత గాత్రులను గాజువాకలో ఉన్న ప్రవేటు ఆసుపత్రికి భవన యాజమాన్యం తరలించారు. వీరిలో ఒకరికి కాళ్ళు విరిగినట్లు తెలియ వచ్చింది. భవనం స్లాబ్ కూలి గాయాలతో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను గాజువాక తాహశీల్దార్ చేతన్ కుమార్ పరామర్శించి జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకొన్నారు. సంఘటనా స్థలానికి జోన్ కమిషనర్ చక్రధర్‌రావు చేరుకొని భవన నిర్మాణం జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా "లీడర్ ప్రతినిధి"తో మాట్లాడుతూ రాత్రి సమయంలో స్లాబ్ వేసిన కారణంగా సెంటరింగ్ వ్యవస్థలో సరిగా లేని కారణంగా వేసిన స్లాబ్ కూలి పనిచేస్తున్న ఏడుగురికి గాయాలు అయ్యాయని, గతంలో ఆఫ్‌లైన్ విధానంలో భవన నిర్మాణానికి అనుమతులు మంజూరు కాబడినట్లు రికార్డులు ఉన్నాయని తెలిపారు. భవన యాజమాన్యం కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందని గాయాలు పాలైన వారికి ఒక్కొక్కరికి సుమారు రెండు లక్షలు రూపాయలు పరిహారంగా వచ్చే వీలు ఉందని తెలిపారు. భవన నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ ఎటువంటి ప్రాతిపదికలు అమలు చేస్తున్నారు, వాటి వివరాలు తెలుసుకొని అధికారులకు ఆదేశించడం జరిగిందని, కాంట్రాక్టర్ తప్పిదం ఉంటే బ్లాక్ లిస్టులో పెట్టే ఆలోచన కూడా చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విధానంపై దర్యాప్తు చేయమని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

ఆమరణ నిరాహార దీక్ష

(మొదటిపేజీ తరువాయి)

పాట్కర్, అరవింద్ కేజ్రీవాల్, కిరణ్‌బేడీ, జయప్రకాశ్ నారాయణ తదితరులు మద్దతు పలికారు. ఆయన ఉద్యమంతో అప్పటి యూపీఏ ప్రభుత్వం దిగొచ్చింది. లోక్‌పాల్ చట్టాన్ని ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో 98 గంటల అనంతరం ఏప్రిల్ 9న హజారే దీక్ష విరమించారు.

PUBLIC NOTICE

This is to notify the below mentioned pledged gold with us are being placed under auction on 26th March 2018 at 47-13-6/1, Ratnasri Complex, Near Diamond Park, Cathalic Syrian Bank building, Dwarakanagar, Visakhapatnam-530016, AP during 11:00 am. Public or anyone having interest are invited to participate in the auction.

1) LOAN NO. 918222 2) LOAN NO. 926236
3) LOAN NO. 927685 4) LOAN NO. 930502
5) LOAN NO. 931012 6) LOAN NO. 939126
7) LOAN NO. 938886

Branch Head - 98499 92603
UAE Exchange & Financial Services Ltd.,
11458 one day

TODAY CLASSIFIEDS

WANTED
MARKETING EXECUTIVES (M)
2 Years Experience
Salar : 15k - 25k
OFFICE ASSISTANTS (F)
2 Yrs. Experience
Fluency in English & Computer Knowledge
Salary : 10k -15k
TRAINEE TECHNICIANS
10th/I.T.I. with or without Exp.
Age : 18-25 yrs
Salary : 8k-15k
NEO WEIGH TECH PVT LTD
Seethammadhara, VSP-13.
Ph : 2537541, 2730333
98484 46811
walk in 11 am to 5 pm
11603 23/3-30/3

ఆసక్తి విషయములో మాంద్యులు కాక ఆత్మయందు తీవ్రతగలవారై ప్రభువును సేవించుడి
PETER GOSPEL
90300 12223
11386 13/3-14/4

నిరుద్యోగులకు శిక్షణ, ఉపాధి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : టెక్ మహీంద్ర సంస్థ సహకారంతో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉపాధి కల్పిస్తామని భాగవతులు చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి బి.శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐ, డిప్లమో, ఇంటర్(ఒకేషనల్) పాసై 18నుంచి 28 సంవత్సరాలలోపు వయసున్న యువతీ, యువకులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, కంప్యూటర్ నైపుణ్యం, స్పోకెన్ ఇంగ్లీష్ సాఫ్ట్ స్కిల్స్‌లో శిక్షణతో పాటు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 7702115288 నెంబర్‌కు సంప్రదించాల్సిందిగా కోరారు.

వాతావరణ శాఖ విధివిధానాలపై అవగాహన



దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఆవిర్భావదినోత్సవం సందర్భంగా ఏయూ విశాఖ వాతావరణ శాఖ కార్యాలయంలో విపత్తుల ఎదుర్కోనే అంశాలపై శుక్రవారం ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు వాతావరణ శాఖ అనుసరించే విధానాలు, విపత్తుల సమయంలో వినియోగించే పరికారాలను ప్రదర్శించి విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించారు. కేవలం పరికారాలు మాత్రమే కాకుండా వర్షసూచన, ఇంకుడు గుంతలు, నదుల్లో నీటి నిల్వలు ఉపయోగాలుపై వివరించారు. ఎండ తీవ్రత ఎందువల్ల పెరుగుతుందన్న అంశాలుపై మాట్లాడారు. విపత్తులు ముందుగా గుర్తించి తీసుకోవల్సిన జాగ్రత్తలు, ముఖ్యంగా తుఫాన్లు హెచ్చరికలు తదితర వాటిపై సిబ్బంది అవగాహాన కల్పించారు. 1950వ సంవత్సరం మార్చి 23వ తేదీన వాతావరణ శాఖను ఏర్పాటు చేయడం జరిగింది. విపత్తులుకు సంబంధించిన ఫోటోలను పోస్టర్ రూపంలో కూడా ప్రదర్శనలో వుంచడం జరిగింది. ముఖ్యంగా గగనంలో మేఘాలు ఉధృక్తత, గాలి ఏ దశలో వీస్తుందో తెలియపరిచే నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలి చాయి. వాతావరణ శాఖ రెండు అంతస్తుల్లో కూడా ఈ అధునాతన పరికా రాలతో పాటు పూర్వం వినియోగించే వాటిని ఎగ్జిబిషన్‌లో అమర్చడం జరిగింది.

పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

24న 'ఎర్త్ అవర్'

డబ్ల్యూడబ్ల్యూఎఫ్ స్టేట్ డైరెక్టర్ ఫరీదా

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: పర్యావరణ పరిరక్షణ, మూగ జీవాల సంరక్షణ కోసం కృషి చేస్తున్నట్లు, డబ్ల్యూ.డబ్ల్యూ.ఎఫ్.స్టేట్ డైరెక్టర్ ఫరీదా తెలిపారు. ఇందులో భాగంగానే మంచి సందేశాన్ని అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ నెల 24న ఎర్త్ అవర్ అనే కార్యాక్రమాన్ని విశాఖలో చేపట్టినట్లు చెప్పారు. వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్(డబ్ల్యు.డబ్ల్యు.ఎఫ్), వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్(విజేఎఫ్) సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 24న నిర్వహిస్తున్న "ఎర్త్ అవర్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించారు. ఈ ఏడాది విజేఎఫ్ తమకు సహకరించడం తో భారీ ఎత్తున ఈ కార్యక్రమం చేయాలని సంకల్పించినట్లు వెల్లడించారు. వుడా పార్క్ లో రాత్రి 8:30 నుంచి 9:30 వరకు సుమారు ఒక గంట పాటు ఈ కార్యక్రమం కొన సాగుతుందని అన్నారు. ప్రజలు ఈ సమయం లో తమకు అవసరం లేని విద్యుత్ లైట్లను, తదితరమైన ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువుల స్విచ్ఛాఫ్ చేసి ఆ గంట సేపు విద్యుత్ ను పొదుపు చేయాలని పిలుపునిచ్చారు. విజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సీఎంఆర్, ఎంవీఆర్ అధినేతలు, వుడా పార్కు ఈ కార్యక్రమానికి తమ పూర్తి సహకారాన్ని అందజేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. వీజేఎఫ్ కార్యదర్శి ఎస్.దుర్గారావు మాట్లాడుతూ ప్రజాప్రయోగా కార్యక్రమాల నిర్వహణలో విజేఎఫ్ ఎప్పుడూ ముందు ఉంటుందని వెల్లడించారు. ఇందులో భాగంగానే ఎర్త్ అవర్ కార్యక్రమాన్ని డబ్ల్యు.డబ్ల్యు.ఎఫ్ సంస్థ తో కలసి నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వీజేఎఫ్ సభ్యులు, డబ్ల్యు.డబ్ల్యు.ఎఫ్.ఏ పి, తెలంగాణ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వసుమతి, పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

ప్రత్యేక హోదాతోనే బంగారు భవిష్యత్తు

జన జాగరణ సమితి కార్యదర్శి వాసు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్ : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తేనే విద్యార్థి, యువతకు బంగారు భవిష్యత్ వుంటుందని కేంద్రప్రభుత్వాన్ని నిలదీద్దాం - ప్రత్యేక హోదా సాధిద్దాం అన్న నినాదంతో జన జాగరణ సమితి విద్యార్థులతో నిరసన ర్యాలీ చేపట్టింది. ఈ ర్యాలీ సంపత్ వినాయకుని ఆలయం దగ్గర నుంచి దాబాగార్డెన్స్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. ఈ సందర్భంగా జన జాగరణ సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వాసు మాట్లాడుతూ ప్రత్యేక హోదా బీజేపీ భిక్ష కాదు 5కోట్ల ఆంధ్రుల హక్కు అన్నారు. ప్రదాని నరేంద్ర మోదీ ప్యాకేజీలతో ఆంధ్రులకు అన్యాయం చేయవద్దని ఆంధ్రులకు ఆగ్రహం వస్తే 2014లో కాంగ్రెస్‌కు పట్టిన గతే బీజేపీకి పడుతుందని గుర్తుచేసారు. ప్రజాంస్వామ్యానికి దేవాలయమైన పార్లమెంట్‌లో ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని నాడు హామీ ఇచ్చి నేడు అదే పార్లమెంట్‌లో ప్రత్యేక హెూదా అంశాన్ని చర్చకు రాకుండా కుట్రలు పన్నడాన్ని చూస్తుంటే ప్రజాస్వామ్యంపై ఏపీ ప్రజలకు విశ్వాసం పోతుందన్నారు. ఉత్తరాంధ్రలో గత 40ఏళ్ల నుంచి రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని పోరాటం చేస్తుంటే ఎన్నికల్లో గెలిపిస్తే విశాఖకు రైల్వేజోన్ తెస్తామని ఎం హరిబాబు, ఎమ్మెల్సీ మాధవ్ హామీ ఇచ్చి 4 సంవత్సరాలుగా కాలయాపన చేస్తు ఉత్తరాంధ్ర ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సమితి నాయకులు దామోదర్ గుప్త, శైలజ, నాయకులు కృష్ణకౌశిక్, లోకేష్, రోహిత్, అనుదీప్, మణికంఠరెడ్డి. సాయి, సునీల్, శరణ్య, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా షిర్డీసాయి పుష్కర వార్షిక మహోత్సవాలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఉగాది సంబరాలు పురస్కరించుకుని నగరంలో లక్ష్మీదేవిపేటలో షిర్డీసాయి బాబా ధ్యానమందిరంలో ద్వాదశ వార్షిక మహెూత్సవంలు నిర్వహిం చారు. ఈనెల 18వ తేదీ నుంచి 24తేదీ వరకూ జరుగుతున్న ఈకార్య క్రమంలో ఎప్పటివలే సాయినాధునకి రోజుకు నాలుగు పర్యాయాలు హారతి నైవేద్యం కార్యక్రమాలు నిర్వహిసు న్నారు. మేడేపల్లి మల్లిఖార్జునరావు దంపతుల ఆర్థిక సహకారంతో ఈ వేడుకలు నిర్వ హిస్తున్నట్లు నిర్వాహ కులు ఒక ప్రకటనలో తెలిపారు. 1918 సం.నుంచి 2018 వరకూ శతాబ్ధి ఉత్సవాలు కూడా ఈద్వాదశి వేడుకలతో నిర్వహిస్తు న్నారు. సాయినాధుని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రాంగణంలో అన్న దానం వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం వేడుకుల చివరి రోజు కావడంతో విశేష పూజా కార్యక్రమంతో పాటు మరింత శోభా యమానంగా చేయదానికి నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. మనో రమ సినిమాహాలు ప్రాంగణంలో ఈసాయిధ్యానమందిరంకు అధిక ప్రాధాన్య త వుండటంతో భక్తులు పోటెత్తుతున్నారు.



షిర్డీ సాయి ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు

హామీలు అమలు చేయకపోతే బీజేపీకే నష్టం

బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి అప్పలరాజు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు ముందు రాష్ట్రానికి ప్రకటించిన ప్రత్యేక హోదా, రైల్వేజోన్ తక్షణమే ప్రకటించాలని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు ఎస్. అప్పల రాజు డిమాండ్ చేశారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మా ట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలపై మా ట్లాడిన బీజేవైఎం జాతీయ కార్య వర్గ సభ్యుడైన ఆడారి కిషోర్ కుమార్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేయడం దారుణమన్నారు. పార్టీ పునరాలోచన చేయకపోతే రాష్ట్రంలో బీజేపీ భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. 13 సంవత్సరాలుగా పార్టీకి ఎనలేని కృషి చేశానని, అధికారంలో వున్నా లేకున్నా ప్రజల పక్షాన నిలబ డ్డామని తెలిపారు.



చేతులు నరికేసిన భర్త

విజయనగరం, న్యూస్‌లీడర్ : గుమ్మలక్ష్మీపురం మండలం కొత్తగూడలో దారుణం చోటు చేసుకుంది. తన భార్యతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడనే కోపంలో ఓ వ్యక్తి, వివా హేతర సంబంధం పెట్టుకున్న వ్యక్తి చేతులు నరికే శాడు. కొత్తగూడ గ్రామానికి చెందిన ఓ మహిళతో అదే గ్రామానికి చెందిన బిడ్డిక ధనుంజయ్ అనే వ్యక్తి కొంతకాలంగా వివా హేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ విషయం తెలిసి మహిళ భర్త పథకం ప్రకారం మరో ముగ్గురు వ్యక్తుల సహాయంతో ధనుంజయ్‌ను గ్రామం బయటికి తీసుకువెళ్లారు. ఉన్నట్టుండి కత్తితో ధనుంజయ్ రెండు చేతులూ నరికేశారు. ఈ విషయం గమనించిన గ్రామస్తులు ధనుంజయ్‌ను దగ్గరిలోని భద్రగిరి ఆసుపత్రికి తీసుకెళ్లారు. బాధితుడి పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖలోని కింగ్ జార్జి ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించడంతో అక్కడికి తరలించారు. బాధితుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



25న సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవాలు

- అంబికాబాగ్‌లో 28 వరకు ఉత్సవాలు
- దాతలు సాయంతో ఆలయనిర్మాణం
- దేవస్థానం ఈఓ జ్యోతి మాధవి



దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: అంబికా బాగ్ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం వార్షిక కల్యాణ మహెూత్సవాలు శుక్రవారం నుంచి ఈ నెల 28వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి డిప్యూటీ కలెక్టర్ ఎస్. జ్యోతి మాధవి తెలిపారు. శుక్రవారం దేవస్థానం అంబికాబాగ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 25న శ్రీరామనవమి పురస్కరించుకుని జగదాంబ సెంటర్‌లో వున్న అంబికాబాగ్ సీతరామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం సాయంత్రం 6.30 గంటలకు అంకురార్పణ, ధ్వజారోహణ, కార్యక్రమం జరుగుతుందన్నారు. 24న హోమాలు, 25న స్వామివారికి ప్రత్యేక అభిషేకా లు, సీతారాముల కల్యాణం, అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. 26న స్వామివారికి పట్టాభిషేకం, రథోత్సవం, వేడుకలు జరుగుతాయన్నారు. 27 సీతారాములు స్వామికి వసంత్సోవం, 28న పుష్పోత్సవం, నిర్వహించడమే కాకుండా 23 నుంచి 28 వరకు ప్రతి రోజు మధ్యాహ్నం అన్నదాన ప్రసాద వితరణ, భక్తిరస సాంస్కృతిక కార్యక్రమాలు కన్నులవిందుగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సీతారాములతో పాటు ఆంజనేయస్వామికి ప్రత్యేక అర్చనలు జరుగుతాయన్నారు. అభిషేకం చేయి భక్తులు రూ.1,116 లు చెల్లించి ముందస్తు రశీదు పొందాలన్నారు. విళంబి నామసంవత్సర చైత్రశుద్ధ నవమి ఆదివారం 25న ఉదయం 9.30కు నిర్వహించే సీతారాముల కల్యాణంలో భక్తులందురూ పాల్గొని స్వామివారి కృపను పొందాలని కోరారు. ప్రస్తుతం కనకమహాలక్ష్మి దేవస్థానం దత్తత దేవస్థానంగా వున్న అంబికాబాగ్ సీతారామ చంద్రస్వామి దేవస్థానంకు 5 కోట్ల రూపాయాలతో దాత ఆలయ నిర్మాణం కొనసాగిస్తున్నట్లు వివరించారు. సంపత్ వినాయక నగర్ ఆలయం ఆర్థిక సహాయంతో కోటి 20 లక్షల రూపాయాలతో ఐదు అంతస్తుల రాజగోపుర నిర్మాణం శరవేగంగా సాగిస్తున్నట్లు చెప్పారు. దాతలు ఆలయం పూర్తి నిర్మాణానికి విరాళాలు అందించి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో దేవస్థానం ఛైర్మన్ డబ్ల్యు భాస్కరరావు, ధర్మకర్తలు పిల్లి వెంకటరమణ, ఓడూరి శివయ్య, రావి చలపతిరావు, విజయకుమార్, సిహెచ్. దుర్గాప్రసాద్, ప్రధాన అర్చకులు బృందానం దేశికాచార్యులు, ఆలయ డిప్యూటి ఇంజనీరు సిహెచ్. వెంకటరమణ, ఏఈవోలు సూర్యకుమారి, రామారావు, పులి రామారావు తదితరులు పాల్గొన్నారు.

యువత దారితప్పితే సమాజానికి సమస్యే

ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు

ఏయూ క్యాంపస్,న్యూస్‌లీడర్: సమాజ అభివృద్ధికి యువతే ముఖ్య కాంణమని అలాంటి యువత దారితప్పితే సమాజానికి తీవ్ర ముప్పు వాటిల్లే అవ కాశముందని ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సిలర్ జి నాగేశ్వరరావు తెలి పారు. శుక్రవారం ఏయూప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో సెంటర్‌ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లుషన్ అండ్ ఇన్‌క్లూజివ్ పాలసీ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరుగు ప్రస్తుత సమాజంలో యువతపాత్ర జాతీయస్థాయి సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ మంచి బాలుడు మంచి వ్యక్తిగా ఎదుగుతాడన్నారు. సమాజంలో పిల్లలు పెడతోవ పట్టకుండా తల్లి దండ్రులు క్రమశిక్షణతో పెం చాల న్నారు. భారతీయకుటుంబ వ్యవస్థ మిగతా దేశాలకంటే భిన్నంగా వుం టుందన్నారు. పెద్దకుటుంబాలు వుండటంవలన సర్దుబాటు అలవాటవుతుం దన్నారు. వినయవిధేయతలతో ఎలా మెలగాలో తెలుస్తోందన్నారు. ప్రస్తుత యువత జీవనవిధానం భిన్నంగా వుంటుందన్నారు. స్వంతంగా ఆలోచిం చడం, స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోందన్నారు. తల్లిదండ్రుల నిర్లక్ష్యం కారణంగా కుటుంబాల్లో ఏర్పాటువాదాలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రస్తుత జనాభాలో 65శాతం మంది 35 సంవత్సరాలలోపు వయసు కలిగిన వారేనన్నారు.ఈకార్యక్రమంలో సెంటర్ డైరెక్టర్ విడి సత్యపాల్, పరిశోధ కులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులకు విశ్రాంతి అవసరం

ఆర్టీసీ ఈడీ అన్సారీ



విశ్రాంతి భవనం ప్రారంభిస్తున్న ఆర్టీసీ ఈడీ అన్సారీ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కష్టపడి పనిచేసే కార్మికులకు పనివేళల్లో కొంత విశ్రాంతి అవసరమని రాష్ట్రరోడ్డురవాణా సంస్థ విజయనగరంజోన్ ఈడీ ఎస్ఏ అన్సారీ తెలిపారు. శుక్రవారం ఎంవీపీ బస్‌స్టేషన్‌లో ఆర్టీసీ కార్మికుల విశ్రాంతికోసం నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం ఒత్తిడితో కూడిన ఉద్యోగం కావడం వలన కార్మికుల విశ్రాంతి కోసం భవన నిర్మాణం చెయ్యడం అభినందనీయమన్నారు. డ్రైవర్లు కండక్టర్లు డ్యూటీ దిగిన వెంటనే కాసేపు అలసట తీర్చుకుని ఇంటికి వెళ్ళడానికి ఈభవనం ఉపయోగపడుతోందన్నారు. దూరప్రాంతాలనుంచి ప్రయాణంచేసి డ్యూటీలకు వచ్చే సిబ్బందికి మరింత ఉపయోగమన్నారు. ఈకార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బౌద్ధరామాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలి

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: బౌద్ధరామాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని జిల్లా మహా బోధి సొసైటీ ప్రధాన కార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్ లో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బౌద్ధారామాలను సందర్శించేందుకు మయన్మార్ నుంచి బౌద్ధ బిక్షువులు విశాఖ వచ్చారన్నారు. విశాఖలోని ప్రాచీన బౌద్ధారామాలైన తొట్ల కొండ, బావి కోన, అనకాపల్లి బుద్ధుని కొండ లను వీరు పర్యటించారని, ఆ ప్రదేశాలుకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అలాగే బౌద్ధప్రదేశానికి ప్రభుత్వం 700 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అన్ని మతాలు మాదిరిగానే బౌద్ధలకు కూడా స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మయన్మార్ బౌద్ధ బిక్షువులు ఆగసరా బంతేజా, ఆషీన్ నంద సిరి బంతేజా, ఆషీన్ సూవన్న బంతేజా, సొసైటీ ఉపాధ్యక్షుడు మల్లిపూడి నాగేశ్వరరావు, మద్దిల భాస్కర రావు లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బౌద్ధులు

ప్రత్యేక హోదా పోరాటానికి సినీనటులు కదలి రావాలి

పోరాట సమితి నాయకులు జీఏ నారాయణ

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ప్రత్యేక హోదాపై తెలుగు చలన చిత్ర నటీనటులు ఉద్యమంలోకి వచ్చి వారి సందేశం ద్వారా తీవ్రతరం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జి.ఎ. నారాయణ రావు డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ భయపడుతూ ఉద్యమానికి మద్దత్తు ఇచ్చేవారిని కూడా రాకుండా చేయడం మంచి పరిణామం కాదన్నారు. ప్రభుత్వం ప్రత్యేక హోదా కోసం రాజేంద్రప్రసాద్‌తో హెచ్చరికలు పంపడం వలన అగ్రనటులు కూడా విశ్వాసం కోల్పోయే ప్రమాదం వుందన్నారు. ప్రత్యేక హోదా ఉద్యమానికి బాలకృష్ణ ఎందుకు నాయకత్వం వహించడం లేదో తెలపాలన్నారు. ప్రజలు నాయకత్వం వహించాలని చెబుతూనే మరోపక్క ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. ద్వారకానగర్ బస్ స్టేషన్ శాంతియుతంగా ప్రత్యేక హోదాపై నిరసన తెలుపుకుంటున్న తమని పోలిసులతో భయటకు నెట్టివేయడం దారుణమన్నారు.

జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియా స్కూల్ ప్రారంభోత్సవం

గోపాలపట్నం, న్యూస్‌లీడర్ : 66వ వార్డు భగత్‌సింగ్ నగర్ రైల్వే లే అవుట్‌లో పీజేఆర్ గ్రూప్ అధినేత పెతకంశెట్టి శ్యామ్ సుధాకర్ నూతనంగా జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లే స్కూల్ నుండి 10వ తరగతి వరకూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు బోధన చేస్తారని స్కూల్‌ను అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దామని దూరప్రాంతాలనుండి వచ్చే విద్యార్థులకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. పీజీఆర్ ట్రస్ట్ ద్వారా పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్నామన్నారు. పీజీఆర్ అంటే మంచి సంస్థ గా గుర్తింపు ఉందని అదే స్ఫూర్తితో జ్ఞాన భారతి స్కూలును ప్రారం భించామని, అతితక్కువ ఫీజులతో అనుభవజ్ఞులైన టీచర్లతో స్కూలు నడుస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో పాలమరశెట్టి శ్రీనువాసరావు, పెంటకోట అజయ్ కుమార్, కాళ్ళ కృష్ణ, మరడా ప్రదీప్, దొడ్డి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



సరస్వతీ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరం



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఏవీఎన్ పోలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రమణారావు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఏవీఎన్ పోలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రమణారావు తెలిపారు. కేరళలో జరిగిన పోటీల్లో బంగారుపథకం సాదించిన కళాశాలకు చెందిన కె. పవన్‌కుమార్‌ను శుక్రవారం అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17,18తేదీల్లో జాతీయస్తాయి పోటీలు జరిగాయన్నారు. జిల్లానుంచి 15మంది విద్యార్థులు పాల్గొనగా ఈకళాశాలకు చెందిన విద్యార్థికి టేబుల్‌టెన్నీస్‌లో బంగారుపతకం గెలుపొందడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ అదీప్ బానోజీరావు, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ గోపి, డి విజయప్రసాద్, ఎస్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్

పంచాంగం
శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరఋతువు, ఫాల్గుణ మాసం, శుక్లపక్షం

తి.సప్తమి ప. 10:07 వరకు
మృగశిర మ. 3:32 వరకు
వర్జ్యం రా. 11:27 నుండి 12:58 వరకు
దు.ము.ఉ.5-53 నుండి 7-53 వరకు
రా.కా.ప. 8-56 నుండి 10-43 వరకు

విశాఖపట్నం
శనివారం 24-3-2018

విప్లవమంటే నియంతృత్వమా?!

ఇప్పుడు చైనాకు 'చక్రవర్తి' జిన్‌పింగ్. జీవిత కాలమంతా ఆయన చైనా అధ్యక్షుడిగా కొనసాగుతారు. చైనా రాజ్యాంగంలో ఈమేరకు సవరణ చేశారు. దానికి నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (ఎన్‌పీసీ)గా పిలిచే ఆ దేశ పార్లమెంట్ ఇటీవల ఆమోదం తెలిపింది. 1976లో మావో మరణించేవరకు ఈ రకమైన అధికారాన్ని అనుభవించారు. తాజాగా జిన్‌పింగ్ ఆ హోదాను అలింగనం చేసుకున్నారు. మావో ఏక ఛత్రాధిపత్యం కొనసాగిన కాలంలో 'సాంస్కృతిక విప్లవం' పేరిట కోట్లాది మంది ప్రజల హననం జరిగింది. అనేక వికృత చేష్టలు చోటుచేసుకున్నాయి. అనాగరిక పద్ధతులు అదుపు తప్పాయి. భవిష్యత్‌లో ఈ పరిస్థితి పునరావృతం గాకుండా ఉండేందుకు చైనాలో సంస్కరణలు ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు డెంగ్ జియావోపింగ్... అధ్యక్షుడు రెండు దఫాలు అంటే పదేళ్ళకన్నా ఎక్కువ కాలం పదవిలో ఉండరాదన్న నియమం 1982లో తీసుకొచ్చారు. మొన్నటి వరకు సజావుగానే జరిగింది. కానీ ఇప్పుడు తూట్లు పొడిచారు. దాంతో జిన్‌పింగ్ తన జీవితకాలం "చైనా చక్రవర్తి"గా కొనసాగనున్నారు. కాలపరిమితి లేని పార్టీ ప్రధాన కార్యదర్శి హోదాతోపాటు మిలటరీ కమిషన్ అధినేతగా ఆయన కొనసాగుతున్నారు. చిత్రమేమిటంటే ఉపాధ్యక్షుడి పదవీ కాలంపై ఉన్న పరిమితిని సైతం తొలగించారు. 'చక్రవర్తి'కి సన్నిహితుడిగా ఉన్న వాంగ్‌కిషాన్‌కు ప్రయోజనం చేకూర్చేందుకు వీలుగా రాజ్యాంగ సవరణ తీసుకొచ్చారు. 21వ శతాబ్దంలో ఇలాంటి గుత్తాధిపత్యం, ఏక వ్యక్తి పాలన ఆమోదనీయం కాదు. ఈ విషయాన్ని చైనా సోషల్ మీడియా వ్యతిరేకిస్తోంది. ఆ పోస్టులను అధికారులు తొలగిస్తున్నారు. నియంతృత్వం ఇప్పుడక్కడ నగ్నంగా నాట్యమాడుతోంది. వర్తమాన సమాజానికి శోభ నివ్వని పరిస్థితులకు చైనా ప్రాణం పోస్తోంది. మావో ఆలోచనల్ని, డెంగ్ జియావోపింగ్ భావాల్ని, ప్రస్తుత అధ్యక్షుడు జిన్‌పింగ్ అభిప్రాయాలను చైనా రాజ్యాంగంలో పొందుపరిచారు. వీటిని ఎవరు విమర్శించినా శిక్షారులు. 'వన్ బెల్ట్ వన్ రోడ్'... అన్న జిన్‌పింగ్ అభిప్రాయం ప్రపంచాన్ని అలజడికి గురిచేస్తోంది. చైనా రాజ్యాంగం కాని, వ్యాపారం- వాణిజ్యం గాని, ఇతర దేశాలను లొంగదీసుకోవడానికి వేస్తున్న ఎత్తుగడలు కాని కమ్యూనిస్టు మూల సూత్రాలకు ఏమాత్రం అనుగుణంగా లేవు. పక్కా పెట్టుబడిదారి వైఖరినే అవి చాటుతున్నాయి. తాజా పరిణామాలవల్ల చైనా పొరుగు దేశాల్లో ఆందోళన సహజంగానే వ్యక్తమవుతోంది. భారత్‌లోనూ కలవరం కనిపిస్తోంది. డోక్లాం వివాదం, అరుణాచల్‌ప్రదేశ్‌లోకి చైనా బలగాలు చొచ్చుకు రావడం, పాకిస్తాన్‌ను అన్నివిధాలా ఆదుకోవడం, భారత భూభాగంనుంచి పాక్ కారిడార్ నిర్మాణం కలవరానికి కారణం. అంతేగాక శ్రీలంక, మాల్దీవుల జలాల్లో సైనిక స్థావరాలను చైనా సిద్ధం చేస్తోంది. ఆ దేశాల్లో తన పలుకుబడిని పెంచుకుంటోంది. నేపాల్‌లో సైతం తన పెత్తనాన్ని కొనసాగిస్తోంది. ఇండోనేషియా, ఫిలిప్పీన్స్‌లలోకూడా పట్టుబిగుస్తోంది. జిన్‌పింగ్ అధ్యక్ష పదవి చేపట్టాకే ఈ ప్రక్రియ ప్రారంభమైంది. చైనాను సైనికంగా, ఆర్థికంగా సూపర్‌పవర్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో భాగంగా ఆసియా, ఆఫ్రికా దేశాల్లో పలుకుబడిని పెంచుకుంటున్నారు. భారతదేశం చుట్టూ సైనిక వలయాన్ని సిద్ధంచేయడానికి చైనా పదరాని పాట్లు పడుతోంది. సముద్ర జలాల్లో, భూభాగాల్లో బలగాలను దింపి చక్రబంధనం చేసేందుకు ఉవ్విళ్ళూరుతోంది. చాలా కాలంగా చైనా టిబెట్‌ను ఓ ఆట ఆడుకుంటున్న సంగతి తెలిసిందే! దలైలామా దశాబ్దాలుగా ప్రవాస జీవితం కొనసాగిస్తున్నారు. 1950 సంవత్సరంలో చైనా టిబెట్ దురాక్రమణ అనంతరం భారత భూభాగంలోని అక్సాయ్‌చిన్ వాస్తవాధీన రేఖ (ఎల్‌ఓసి)ను దాటి రోడ్లు నిర్మించడంతో ఇరు దేశాలమధ్య మిత్రత్వం చెడింది. అదే సమయంలో టిబెట్‌లో దమనకాండను పెంచింది. చైనాలో టిబెట్ అంతర్భాగమంటూ పెద్దఎత్తున సైన్యం ప్రవేశించడంతో లక్షలాది మంది టిబెటన్లు చెల్లాచెదురయ్యారు. చాలామంది భారత్‌కు వచ్చారు. సరిహద్దులో భారత సైన్యాల పెకెట్ల ఏర్పాటును సహించని చైనా 1962 అక్టోబర్‌లో యుద్ధం ప్రారంభించింది. అప్పటి ప్రధాని నెహ్రూ శాంతి వచనాలు, పంచశీల సూత్రాలన్నీ గాలికి కొట్టుకుపోయాయి. సోషలిస్టు దేశంగా చెప్పుకునే చైనా తన దురాక్రమణ బుద్ధిని చాటుకుంది. ఆ యుద్ధం వేలాది మంది భారత సైనికులను పొట్టన పెట్టుకుంది. ఎంతో ఆర్థిక నష్టానికి కారణమైంది. ఎన్నో ఉద్రిక్తతలకు దారితీసింది. నెహ్రూ ఉదార స్వభావాన్ని చైనా సొమ్ముచేసుకుందన్న వాదన ఆరోజుల్లో బలంగా వినిపించింది. జీవిత కాలమంతా చైనా అధ్యక్షుడిగా కొనసాగిన మావో హయాంలో ప్రారంభమైన ఈ ఘర్షణ వాతావరణం తాజాగా ఏ హోదాలో, అంతే నియంతృత్వ అధికారాలతో గద్దెమీదున్న జిన్‌పింగ్ ఆ ఘర్షణలకు మరింత ఆజ్యం పోస్తున్నారు. అప్పుడు అక్సాస్‌చిన్ ప్రాంతం సమస్య ఉద్రిక్తతలను ఎగదోస్తే ఇప్పుడు డోక్లాం ఉద్రిక్తతలను పెంపొందిస్తోంది. గత 60 ఏళ్ళ సమస్యల పరిష్కారానికి చైనా సిద్ధంగా లేదు. పైగా ఆ సమస్యల ఆధారంగా పెత్తనం చలాయించడానికి ప్రయత్నిస్తోంది. పాకిస్తాన్, నేపాల్, శ్రీలంక దేశాలను పావులుగా మలుచుకుంటోంది. మావో నిరంకుశ లక్షణాలన్నింటినీ జిన్‌పింగ్ పుణికి పుచ్చుకున్నారు. ఈ నిరంకుశ విధానాన్ని, వెనుకబాటు ఆలోచనల్ని చైనా అసమ్మతి వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కొందరు జర్నలిస్టులు సైతం తప్పుపడుతున్నారు. కాని బహిరంగంగా ఆ విమర్శలు వ్యక్తం కావడం లేదు. కారణం గతంలో తియాన్మెన్ స్క్వేర్ వద్ద అసమ్మతివాదులపై నుంచి పాలకులు సైనిక ట్యాంకులను నడిపించి వేలాది మంది విద్యార్థులను, యువకులను పొట్టన పెట్టుకున్నారు. ఆ భయంతో ప్రజాస్వామ్యాన్ని, హక్కులను అసమ్మతివాదులు ప్రస్తావించకుండా బిక్కుబిక్కుమంటున్నారు.

నైపుణ్యాల కొలతలుగా పరీక్షలు

ఆఫ్రికాకు చెందిన ఒక ఆదిమతెగ తమ సమాజానికి చెందిన వ్యక్తి తప్పు చేస్తే ఆ వ్యక్తిని ఊరి మధ్యలో కూర్చోబెట్టి గ్రామస్థులంతా చుట్టూ కూర్చొని ఆ వ్యక్తి చేసిన మంచి పనులను గుర్తుచేసుకుంటూఒక్కరొక్కరుగా ఏకరువు పెడుతారట, దానితో తనలోని మంచితనాన్ని గుర్తుకు తెచ్చుకొని తప్పుచేసిన వ్యక్తి పరివర్తన చెందుతాడు. మనం అనాగరీకులమనుకునే ఆదిమ జాతుల్లోని ఈ పరిణతి నుంచి మనం నేర్చుకోలేమా?

పరిణతికి వయస్సు కొలమానం కానట్లే తెలివితేటలకు పరీక్షల్లో సాధించిన గ్రేడులు కొలమానాలు కాలేవు. ప్రస్తుత పరీక్షలగురించి చెప్పబడుతున్న నానుడి ఇది. 2011లో గూగుల్ సంస్థ ప్రాజెక్ట్ ఆక్సిజన్ పేరుతో ఉద్యోగ నియామక నమూనాపై ఒక అధ్యయనం చేసింది. ఉద్యోగార్థుల అకడమిక్ గ్రేడులకు వారి శక్తిసామర్థ్యాలకు ఎలాంటి సంబంధం లేదని ఆ అధ్యయనం తేల్చింది. అప్పటి నుంచి ఉద్యోగ నియామక నమూనాను సమూలంగా మార్చివేసింది. ప్రస్తుతం ఆ సంస్థలో అకడమిక్ గ్రేడులకు విలువ లేదు. అభ్యర్థి సమస్య పరిష్కార నైపుణ్యాలను పరీక్షించి ఉద్యోగం ఇవ్వబడుతుంది. ఎలాంటి అకడమిక్ అర్హతలులేని వారు కూడా గూగుల్‌లో ఉద్యోగాలు చేస్తున్నారు.పరీక్షలు పిల్లల్లోని శక్తిసామర్థ్యాలను వెలికితీసే సాధనాలుగా ఉండాలి. కానీ వారిలోని తప్పులను మాత్రమే గుర్తించే పరికరాలైనప్పుడే అవి ప్రమాదకరమవుతాయి. 2014 నుంచి 2016 వరకు 26,500 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. గతేదాది సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకు మూడు మాసాల్లోనే అరువై మంది విద్యార్థులు తెలుగు రాష్ట్రాల్లో ఆత్మహత్యలకు పాల్పడ్డారు. సంతోషంగా సాగవలసిన చదువులు చావులకు కారణం కావడానికి ప్రపంచవ్యాప్తంగా పెచ్చరిల్లిన కాగ్నిటివ్ కాపిటలిజం దాని ఫలితాలైన పరీక్షా విధా నాలే ప్రధాన కారణం.

పిల్లల్లోని విస్తృతమైన సమగ్ర వికాస అంశాలను కొలువడం కష్టమైన పని. ఆ పనిని చేయాలంటే బాగా శిక్షణ పొందిన టీచర్లు ఉండాలి. వారికి స్వేచ్ఛ ఉండాలి, తగిన వనరులు సమకూర్చాలి. వీటిని చేయలేక సులువైన బోర్డ్ పరీక్షల ప్రాధాన్యాన్ని బాగా పెంచుతూ ఉంటారు. విషయాల లోతులు తెలియని వారు ప్రస్తుతం అమల్లో ఉన్న ఈ పరీక్షా నమూనానే బలపరిచే చర్యలను చేపడుతుంటారు. ప్రధాని కూడా పరీక్షల పర్యవసానాలకు చింతించి పరీక్షలను ఎదుర్కొనే సూచనలతో పుస్తకం రాశారు తప్పా, పరీక్ష నమూనా మార్పు గురించి మాట్లాడలేదు.బోర్డ్ పరీక్షల ప్రారంభానికి ముందునుంచే ప్రత్యేక శిక్షణలు, పరీక్షల కేంద్రంగా బోధనల లక్ష్యం గ్రేడుల సాధనే అవుతున్నది. విద్యా శాఖామాత్యుల నుంచి, జిల్లా కలెక్టర్, విద్యా శాఖాధికారుల వరకు అందరూ ఒత్తిడిని పెంచే పనిలో భాగస్వాములవుతున్నారు. పరీక్షల చెడు పర్యవసానాలకు కారణమవుతున్నారు. ఈ విషయాలపై లోతైన పరిజ్ఞానం లేని కొన్ని స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రస్తుత పరీక్షల నమూనానే కాపాడే ప్రయత్నం చేస్తున్నాయి. వీరి కార్యక్రమాల్లో ప్రభుత్వ యంత్రాంగం కూడా పాలు పంచుకుంటున్నది. వీటివల్ల ఈ




కార్యక్రమాల తీవ్రత పెరుగుతున్నది. దీంతో ప్రస్తుత పరీక్షల నమూనా మరింత బలపడి వాటి పరిణామాల తీవ్రత ఇంకా పెరుగుతుంది. పిల్లలు నేర్చుకున్నారా లేదా అన్న విషయాన్ని తేల్చుకోవడానికి పరీక్ష లు నిదర్శనాలవుతాయి. ఆ మేరకు పరీక్షల పాత్రను ఎవరూ కాదనలేరు. కానీ ఆ పరీక్షలు విద్యా ప్రక్రియనంతా తీవ్రంగా ప్రభావితంచేసి విద్యా వ్యవస్థను పరీక్షా వ్యవస్థగా మార్చినప్పుడే ఇబ్బంది. పరీక్షలు వేటిని కొలువాలి? కొన్ని జ్ఞాన అంశాలనేనా లేక సమగ్రంగా అన్ని అంశాలనా. అం దరి నుంచి ఒకే రకమైన సమాధానాన్ని ఆశించాలా, లేక వేర్వేరు స్పందనలను ఆహ్వానించేట్లు ఉండాలా? పరీక్షలు ఫార్మేటివ్‌గా ఉండాలా లేక సమ్మేటివ్‌గా ఉండాలా? పరీక్షలు టీచర్ మేడ్‌గా ఉండాలా, లేదా బోర్డ్ పరీక్షలుగా ఉండాలా? బలహీనతలను తెలుసుకోవడానికి మాత్రమే డిజై న్ చేయబడాలా లేక బలాలను గుర్తించే విధంగా ఉండాలా? పరీక్షా ఫలితాలతో టీచర్ల సామర్థ్యాన్ని, స్కూల్ సామర్థ్యాన్ని ముడి పెట్టవచ్చా అన్న విషయాలపై స్పష్టత లేకపోతే దుష్పరిణామాలు తప్పవు.

ప్రస్తుత పరీక్షలు కొలువదగిన సులువైన విషయాలనే కొలుస్తాయి. కొలువడానికి కష్టమైన విషయాలను పట్టించుకోవు. స్మృతికి సంబంధించిన జ్ఞానాంశాలను కొలువడం చాలా సులువు. అందుకని మన పరీక్షలు ఈ అంశం కేంద్రంగానే ఉంటాయి. పిల్లల దృక్పథాలు, ఆసక్తులు, నైపుణ్యాలు, వైయక్తికంగా ఉండే శక్తిసామర్థ్యాలను, భిన్నంగా ఆలోచించే నేర్పు, స్నేహతత్వం, సహకారభావం, సహానుభూతి, ఓపికలాంటి అంశాలను కొలువడం కష్టం. అందుకని వీటిని విస్మరిస్తూ ఉంటాం. కానీ ఈ అంశాలే ప్రధాన విషయాలు. ప్రస్తుత పరీక్షలు అందరి నుంచి ఒకేరకమైన నిర్దిష్టమైన స్థిరమైన సమాధానాలను ఆశిస్తాయి. అందుకోసమే శిక్షణనిస్తాయి. ఇది డైవర్జెంట్ థింకింగ్‌ను ఆటంకపరుస్తుంది. సృజనాత్మకతను పెంపొందించని చదువుల వల్ల ఎలాంటి లాభం ఉండదు. ప్రస్తుత పరీక్ష లు సమ్మేటివ్ స్వభావాన్ని కలిగినవి. ఇవి పిల్లల్లోని బలాలను తెలుసుకునే అవకాశాన్నివ్వవు. కేవలం వారి బలహీనతలను తెలుసుకోగలిగినవి. వ్యక్తి నిర్మాణానికి సంబంధించి ఇది ప్రమాదకరమైన ధోరణి. ముఖ్యంగా చిన్న తరగతుల్లోనే ఈ పరీక్షల ఆధారంగా ర్యాంకులనిచ్చే పద్ధతి వల్ల ర్యాంకుల్లో ముందుండే పిల్లలు ఆ ర్యాంకులను నిలబెట్టుకోవడానికే నిరంతరం ప్రయత్నం చేస్తూ ఉంటారు. ఈ క్రమంలో విలువైన విషయాలను చాలా కోల్పోతారు. ర్యాంకుల్లో వెనుకబడే పిల్లలు తమ శక్తి సామర్థ్యాలు ఏమిటో తెలుసుకోలేని పరిస్థితుల్లో ఫెయిల్యూర్స్‌గా ముద్రబడిపోతారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రతీ మూడేండ్లకోసారి లెక్కలు, గణితం, భాష విషయాలపై అనే పరీక్షను నిర్వహిస్తుంది. ఈ పరీక్ష మన బోర్డ్, ప్రవేశ పరీక్షల మాదిరిగా గాక విస్తృతమైన జ్ఞానాంశాలను పరీక్షించేవిధంగా రూపొందించబడుతాయి. అయినప్పటికీ వీటికి గల పరిమితులపై విమర్శలున్నాయి. అంతర్జాతీయంగా జరిగే ఇలాంటి మరొక పరీక్ష అయిన ముందున్న దేశాలు పరీక్షలో ముందు ఉండలేకపోతున్నాయి. అంటే ఒకేరకమైన విషయాలను పరీక్షించే టెస్టుల్లో వ్యత్యాస ఫలితాలు వస్తున్నాయంటే వాటి విశ్వసనీయత తక్కువని అర్థం. అంతర్జాతీయ స్థాయి పరీక్షలే ఈ రకంగా ఉంటే, స్థానికంగా జరిగే బోర్డ్ పరీక్షల స్థాయిని ఊహించుకోవచ్చు. ఈ బోర్డ్ పరీక్షల ప్రమాద స్థాయిని తగ్గించడానికి చాలాదేశాలు ప్రత్యామ్నాయ విధానాలను అనుసరిస్తున్నాయి. ఫిన్లాండ్ ఫార్మేటివ్ అంచనాలకే ప్రాధాన్యం ఇస్తున్నది. టర్కీ స్కూల్‌దశ అంతటికీ ఒకేఒక మూడు గంటల ఆబ్జెక్టివ్ పరీక్షను నిర్వహిస్తుంది. దాని ఫలితాలను తర్వా త మాడరేట్ చేస్తుంది. చాలా యూరప్ దేశాలు గ్రేడులు, ర్యాంకుల ప్రకటనలను నిలిపేశాయి. జర్మనీ చాలావరకు ప్రాజెక్టు బేస్డ్ విధానాన్ని ఉపయోగించి పరీక్షిస్తున్నది.

బుద్ధుడు సందేశాలు



నిస్సారమైన సంసారం

ఆధ్యాత్మిక సత్యాలు చెప్పి వారిని శాంతింపజేశాడు.

అప్పుడు ఒక మనిషి బౌద్ధ కవి వద్దకు వచ్చి ఇలా అన్నాడు. "జనుల మరణాలు చూస్తుంటే నా హృదయం కలత చెందుతున్నది. ఆందోళన, ఆదుర్దా నా హృదయాన్ని వశపరచుకొని పీడిస్తున్నాయి. నా ఆందోళన ఇతరులను గురించి కాదు. నా గురించే ఆలోచించి వణికి పోతున్నాను. నా భయం పోగొట్టి, నన్ను కాపాడు". కవి అతనికి ఇలా సమాధానమిచ్చాడు. "ఇతరులపై జాలిపడే వానికి సాయం చేసి కాపాడవచ్చుగాని, నేను, నాది అనే స్వార్ధ చింతనతో ఆలోచించేవానికి ఏ సాయమూ అందదు. మానవులకు కష్టకాలం ఒక పరీక్ష వంటిది. అది వారికి ధర్మాన్ని, దాతృత్వాన్ని బోధిస్తుంది. నీ చుట్టూ ఇంత విషాదం అలముకొని, ప్రజలు బాధలతో అలమటిస్తుంటే, నువ్వు నీ స్వార్ధమే చూచుకొంటున్నావు. సోదరులు, మిత్రులు సంకట స్థితిలో ఉన్నా, అల్పమైన నీ కోరికలనీ, నీ స్వార్ధమే చూచుకొంటున్నావు. సోదరులు, మిత్రులు సంకట స్థితిలో ఉన్నా, అల్పమైన నీ కోరికలనీ, నీ స్వార్థాన్ని మరువలేకున్నావు". సుఖలాలసుడైన ఆ మనిషి మనస్సులోని దైన్యాన్ని గమనించి బౌద్ధ కవి ఈ కవితను రచించి, సంఘంలో సోదరులకు వినిపించాడు.

బుద్ధుని శరణుజొచ్చి నిర్వాణంలో విశ్రాంతి పొందు
లేకుంటే నీ జీవితమే శూన్యం, నిండుతుంది దైన్యం
సంసారాన్ని చూడటం వృథా కాలక్షేపం
జీవితం కల్ల, అందులో ఆనందం డొల్ల
ఈ లోకం, ఈ మనుష్యులూ అంతా తెరపై బొమ్మలు
స్వర్గలోక సుఖాలపై ఆశ నిండా భ్రమ
పంజరంలో పక్షిలా వళ్ళు పెంచుతూ
వాంఛిస్తాడు సుఖాల్ని పామరుడు
బౌద్ధ సన్యాసి మాత్రం అడవి పిట్టలా ఎగురుతాడు
అతనికి అడ్డులేదు సూర్య మండలం దాకా
పెరటిలోని కోడికి పెడతారు కడుపునిండా తిండి
కాని కొద్ది కాలానికే దాన్ని చట్టిలో వేస్తారు వండి
అడవి పక్షికి ఎవరూ ఆహారం పెట్టకపోయినా
అవుతుందిగదా భూమీ, స్వర్గం దాని సొంతం

"కష్టకాలం వచ్చింది, ప్రజలకు పాఠం చెబుతున్నది, అయినా వారు లెక్కచేయడం లేదు" అంటూ ఆ కవి నిస్సారమైన సంసారాన్ని గురించి గురించి కవిత రచించాడు.

దిన ఫలాలు

శనివారం -24-3-2018

మేషం: విద్యార్థుల భయాందోళనలు వీడి శ్రమించినా సత్ఫలితాలు లభిస్తాయి. సంఘంలోనూ కుటుంబంలోనూ మీ మాటకు ఆదరణ లభిస్తుంది. ఎవరికైనా ధన సహాయం చేసినా తిరిగిరాజాలదు.

వృషభం: ట్రాన్స్‌పోర్టు, ట్రావెలింగ్, ఎక్స్‌పోర్టు రంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం కానరాదు. వస్త్రం, బంగారం, వెండి, లోహ పనివారలకు, వ్యాపారులకు శుభదాయకం.

మిథునం: ఆర్థిక ఒడిదుడుకులు తలెత్తినా మిత్రుల సహకారం లభిస్తుంది. ముఖ్యుల పట్ల ఆరాధన పెరగగలదు. కుటుంబీకుల మధ్య ఆసక్తికరమైన విషయాలు చర్చకు వస్తాయి.

కర్కాటకం: మీ జీవిత భాగస్వామితో కీలకమైన విషయాలపై చర్చలు జరుపుతారు. విద్యార్థులు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. స్త్రీలు తెలియని అశాంతికి లోనవుతారు.

సింహం: ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. జాగ్రత్త వహించండి. కొబ్బరి, పండ్లు, పూలు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది.

కన్య: ఆర్థిక విషయాలలో ఆశించినంత సంతృప్తికానరాదు. ఆస్తి పంపకాల విషయంలో సోదరీసోదరుల మధ్య ఒప్పందం ఖరారవుతుంది. కష్టసమయంలో సన్నిహితులు ఆదుకుంటారు.

తుల: సంఘంలో గౌరవమర్యాదలు పెరుగుతాయి. ప్రముఖుల పరిచయాలు ప్రయోజనకరంగా ఉంటాయి. సోదరీసోదరులతో ఏకీభవించలేక పోతారు.

వృశ్చికం: గృహంలో మార్పులు, చేర్పులు వాయిదా పడతాయి. వాహనం ఇతరులకు ఇచ్చి ఇబ్బందులను ఎదుర్కొంటారు. దంపతుల మధ్య కొత్త కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

ధనస్సు: ఉద్యోగస్తులు అపరిచిత వ్యక్తులతో మెలకువ వహించండి. స్త్రీలకు నూతన పరిచయాలు వ్యాపకాలు అధికమవుతాయి.

మకరం: ఉద్యోగస్తులకు యూనియన్ కార్యకలాపాల వల్ల క్షణం తీరిక ఉండదు. సోదరులతో విభేదాలు తలెత్తుతాయి. కోర్టు వాయిదాలు ఉపసంహరించుకుంటారు.

కుంభం: బ్యాంకు పనుల్లో ఒత్తిడి, ఆటంకాలు ఎదుర్కొంటారు. శాంతియుతంగా వ్యవహరిస్తే మీ సమస్యలు పరిష్కారమవుతాయి. ఆస్తి వ్యవహారాల్లో సోదరుల తీరు మనస్తాపం కలిగిస్తుంది.

మీనం: ప్రయాణాలు, పుణ్యాల అమలులో జాగ్రత్త అవసరం. కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ శాఖతో అవగాన లోపిస్తుంది. ఉద్యోగస్తులకు పనిభారం అధికమవుతుంది.

కొవ్వును కరిగించే ఆరోగ్యకరమైన సూప్..!



అధిక బరువు... నేడు చాలా మంది ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యల్లో ఇది కూడా ఒకటి. ఏటా అనేక మంది స్థూలకాయంతో వివిధ రకాల ఇతర అనారోగ్యాలకు గురవుతున్నారు. దీంతో ఆ అధిక బరువును తగ్గించడం కోసం వారు అనేక రకాల పద్ధతులను కూడా పాటిస్తున్నారు. అయితే కేవలం అవే కాకుండా కింద ఇచ్చిన విధంగా ఓ సూప్‌ను తయారు చేసుకుని దాన్ని నిత్యం తాగుతుంటే దాంతో కేవలం వారం రోజుల్లోనే శరీరంలో ఉన్న కొవ్వును కరిగించడం ప్రారంభించవచ్చు. దాంతో తక్కువ రోజుల్లోనే అధిక బరువు తగ్గేందుకు అవకాశం ఉంటుంది. ఆ సూప్‌ను ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

ఫ్యాట్ బర్నింగ్ సూప్ తయారీకి కావల్సిన పదార్థాలు...

క్యాబేజ్ పెద్దది - 1
బీన్స్ - 10
టమాటాలు - 4
కొత్తిమీర - 1 కట్ట
క్యారెట్లు - 3
పొడవాటి ఉల్లికాడలు - 2
ఉప్పు - 1 టీస్పూన్
మిరియాల పొడి - 1 టీస్పూన్

తయారీ విధానం...

క్యాబేజీ, టమాటాలు, క్యారెట్లు, బీన్స్, ఉల్లికాడలు, కొత్తిమీర అన్నింటిని చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. వీటన్నింటినీ ఒక పాన్ లో వేసుకుని, వాటికి ఉప్పు, మిరియాలపొడి కలపాలి. సరిపడా నీళ్ళు పోసి 10 నిముషాలు స్టవ్ పై ఉడికించాలి. తర్వాత మంటను పూర్తిగా తగ్గించి సిమ్ లో పెట్టి, వెజిటేబుల్స్ మెత్తబడే వరకూ మళ్లీ ఉడికించాలి.

దీంతో ఫ్యాట్ బర్నింగ్ సూప్ రెడీ అవుతుంది. దీన్ని రెగ్యులర్‌గా తాగితే చాలు శరీరంలో ఉన్న కొవ్వు కరిగిపోతుంది. సన్నగా మారుతారు. అయితే ఈ సూప్‌ను తాగేవారు ఆల్కహాల్, కూల్ డ్రింక్స్, ఫాస్ట్ ఫుడ్స్, ఫ్రైలు, బ్రెడ్, మైదా ఐటమ్స్ తినడం మానేయాలి. వారం రోజులు క్రమం తప్పకుండా ఈ జ్యూస్ తాగితే అనూహ్యంగా బరువు తగ్గుతారు.

చరిత్రలో మార్చి 24

1603 :44 సంవత్సరాలు పాలించిన బ్రిటిష మహారాణి ఎలిజబెత్ మరణం.

1775 : భారత దేశానికి చెందిన ప్రముఖ కవి, రచయిత,వాగ్గేయకారుడు ముత్తుస్వామి దీక్షితులు జననం(మ.1835)

1882 : క్షయ వ్యాధికి కారణమైన మైకోబాక్టీరియా ట్యుబర్క్యులాసిస్‌ని రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు.


1977 : భారత ప్రధానమంత్రిగా మొరార్జీ దేశాయ్ నియమితుడైనాడు.(చిత్రంలో)

1984 : భారత హాకీ క్రీడాకారుడు అడ్రియన్ డీసౌజా జననం.

1896 : చరిత్రలో మొదటి రేడియో ప్రసార సంకేతాలను ఎ.ఎస్.పోపోవ్ సృష్టించాడు.

1998 : భారత లోక్‌సభ స్పీకర్‌గా జి.యమ్.సి. బాలయోగి పదవిని స్వీకరించాడు.

2008 : ఆరవ వేతన సంఘం (కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీత భత్యాల సవరణకోసం ఏర్పాటు చేసిన సంఘం), తన నివేదికను ఈ రోజున ఆర్థిక శాఖామంత్రికి సమర్పించింది.



ముత్తుస్వామి దీక్షితర్ కర్ణాటక సంగీతత్రయంలో ఒకరైన వాగ్గేయకారుడు. వాతాపి గణపతిం భజే అన్న కీర్తన విననివారుండరంటే అది అతిశయోక్తి కాదేమో. అది ఆయన రచించినదే. రామ స్వామి దీక్షితర్, సుబ్బలక్ష్మి అంబాళ్ పుణ్య దంపతుల సంతానంగా 1775లో పుట్టాడు. ఇతడు ముద్దు కుమారస్వామి దయవలన జన్మించిన ఇతనికి ముద్దుస్వామి దీక్షితర్ అని ఇతని తల్లిదండ్రులు పేరు పెట్టారు. ముద్దుస్వామి దీక్షితర్ కాలక్రమేణా ముత్తుస్వామి దీక్షితర్‌గా పిలువబడ్డాడు. భక్తిశ్రద్ధలుగల వ్యక్తి గుణగణాలను తన బాల్యంలోనే ఇతడు ప్రదర్శించాడు. తన తండ్రి వద్ద తెలుగు, సంస్కృతంతో పాటు శాస్త్రీయ సంగీతాన్ని కూడా ఈయన అభ్యసించాడు. సంగీతంపై వెలువడిన "వెంకటాముఖి" సుప్రసిద్ధ గ్రంథం "చతుర్‌దండి ప్రకాశికై"ను అధ్యయనం చేశాడు. కావలసినమేరకు మన ధర్మ గ్రంథాల పరమైన జ్ఞానాన్ని కూడా సంపాదించగలిగాడు. చిదంబరనాథ యోగి ముత్తుస్వామి దీక్షితర్‌ను కాశీకి తీసుకెళ్ళాడు. అక్కడ ఇతడిని ఉపాసనా మార్గంలో అతడు ప్రవేశపెట్టాడు. వారణాసిలో ఉన్నప్పుడు ముత్తుస్వామి ఉత్తరదేశపు సంగీతమైన హిందూస్తానీ కూడా నేర్చుకున్నాడు. "శ్రీనాథాధి గరు గుహోజయతి" అనే మాటలతో ప్రారంభమయ్యే తొలి కీర్తనను ఇతడు ప్రథమావిభక్త్యంతంగా సంస్కృతంలో రచించి రాగం కూర్చాడు.

శ్రీవేంకటేశ్వర వైభవము

భవిష్యోత్తర పురాణము



ఈ స్వామిపుష్కరిణీ తీర్థమునందు పర్వదినమున స్నానము చేసి తీరమునందు పితృభక్తి కర్మ శ్రద్ధగల యే మానవులు పితృశ్రాద్ధముల నాచరించెదరో వారి పితృదేవతలు సంతుష్టులై హరిమందిరమునకు చేరి పరమానంద పరవశులై నృత్యములు చేయుచుందురు.

పూర్వకాలమునందు శంఖుడను ఒక క్షత్రియుడు శ్రీ స్వామి పుష్కరిణియందు స్నానము చేసినంత మాత్రముననే రాజ్యమును పొంది చక్రవర్తియై సర్వసుఖముల ననుభవించెను. మరియు పూర్వము నారాయణుడను ఒక బ్రాహ్మణోత్తముడు శ్రీస్వామి పుష్కరిణీ తీర్థస్నాన మహిమచే తనే భగవత్సాక్షాత్కరము కలవాడై భగవంతునివలన వరమునుపొంది హరిమందిరమునుచేరి. అవ్మానసగోచరమగు నిత్యానందము ననుభవించకలిగెను. పూర్వమునందు దశరథపుత్రుడగు శ్రీరాముడు ఈ స్వామి పుష్కరిణీయందు స్నానమాచరించి ఆ స్నానమహిమచేతనే అపహరింప బడిన సీతను విజయలక్ష్మీతో సహా పొందకలిగెను. అందుచే తీరమునందు సమస్త కామప్రదాతయగు శ్రీస్వామి వారితో ప్రకాశించు నీ స్వామిపుష్కరిణీ తీర్థము కామధేనువుగానై సర్వమానవులకు సమస్త కామ్యములను కూడా సమకూర్చుచున్నది. అజ్ఞానమును తొలగించుచున్నది. విజ్ఞానమును ప్రసాదించుచున్నది.

(మరియు) భవిష్యోత్తర పురాణము:

జ స్వామి పుష్కరిణీ స్నానం, వేంకటేశ్వరదర్శనమ్.
మహా ప్రసాద స్వీకారః, త్రయం త్రైలోక్య దుర్లభమ్!!

తాణబ ముల్లోకములయందు శ్రీ స్వామి పుష్కరిణీ స్నానము, శ్రీవేంకటేశ్వర దర్శనం, మహాప్రసాదలాభము ఈ త్రయము మానవులకు పూర్వజన్మార్జిత సుకృత సముదాయముచేత లభించవలసియున్నది కాని అన్యథా దుర్లభమగుచున్నది. అనగా, మానవులలో విదేశీయులు, దూరదేశీయులు, ప్రాంతీయులు కూడా కొందరు ఈ తీర్థమును, ఈ దైవమును, ఈ ప్రసాదమును అనుభవించి కడతేరుటకు రాలేకపో వుచున్నారు. ఇది తెలియని విషయముకాదు. యేదో నిర్బంధముచేత వచ్చియు శ్రీ స్వామివారి దర్శనముకాక, మహా ప్రసాదము లభించక శ్రీ స్వామి పుష్కరిణీస్నానము చేయలేక, ప్రకృతివా సనాబద్ధులై అదృ ష్టములేక ప్రతిబంధకము లేదురేగ అన్నియు విరమించుకుని మరియొక పర్యాయము రాగలము. అప్పుడన్నియు సాధించగలము అని తృప్తి పడుచు వెళ్ళుచున్నారు. గాన ఈ తీర్థస్నానాది త్రయము దైవ ప్రసాద లభ్యము, అన్యథా దుర్లభమేనని తెలియద గియున్నది.

దం స్కందపురాణము:

పూర్వను చంద్రవంశీయుడగు నందరాజు ధర్మగుప్తుడను కుమారునకు రాజ్యభారమునందజేసి తాను రేవానదీ తీరమున వాన ప్రస్థాశ్రమమును స్వీకరించి ఆత్మావలోకనము చేయుటకై నివసించి యుండెను. తన కుమారుడగు ధర్మగుప్తుడు కారణాంతరమున శాపగ్రస్తుడై ఉన్మాదమును పొంది దేశ భ్రమణము చేయుచుండెను. నంద రాజు ఈ విషయమును తెలుసుకుని కుమారుని చేరవచ్చి దుఃఖించి ఈ దోషనివృత్తి మార్గము నరయుటకై కుమారుని వెంట బెట్టుకుని జైమిని మహర్షి ఆశ్రమమునకు వెళ్ళెను. నంద రాజు ఆ మహర్షి పాదముల వ్రాలి తన కుమారుని వృత్తాంతము నంతయు చెప్పి ఈ దోష పరిహారోపాయమును చెప్పి రక్షింపుమని ప్రార్థించెను. ఆ మహర్షి ధ్యానమార్గముచే నంతయు తెలుసుకుని, ఓ రాజా! నీవు ఇచ్చటి కనతిదూరములో, శ్రీవేంకటభూధర శిఖరమునందు పవిత్రాతి పవిత్రమగు స్వామిపుష్కరిణీ తీర్థముకలదు. అచ్చటికి నీ కుమారునితో సహా వెళ్ళి, పుణ్యపురుషులతో క్రిక్కిరిసి ప్రకాశించు నా స్వామి పుష్కరిణీ తీర్థ మునందు నీ కుమారుని స్నానము చేయించుము.


స్నాన మాత్రముననే ఉన్మాదము తొలగి స్వస్థచిత్తుడు కాగలడు అని చెప్పెను. ఆ మహర్షి వచనముల కానంద రాజు సంతసించి, తన కుమారునితో శ్రీ వేంకటాద్రికి వెళ్ళి శ్రీ స్వామి పుష్కరిణీ యందు కుమారుని స్నానముచేయించెను. వెంటనే ధర్మగుప్తుడు ఉన్మాదము తొలగినవాడై స్వస్థచిత్తుడాయెను. పిమ్మట చాలాకాలము రాజ్యపరిపాలన మొనరించెను. ఇంతియేకాక శ్రీ స్వామి పుష్కరిణీ స్నానము అపస్మారము, భూతావేశము మొదలగు సర్వదోషములను నివర్తింపచేయును.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
శనివారం 24-3-2018

వృద్ధులకు గుర్తింపు కార్డులు పంపిణీ

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పట్టణంలోని గవరపాలెం వీవీ రమణ రైతు భారతిలో 60సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులకు రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు కార్డులు పంపిణీ చేయబడునని గ్రామీణ వయో వృద్ధుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాండ్రేగుల అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిజిబుల్డ్ వెల్ఫేర్ వారిచే ధృవపరిచిన గుర్తింపు కార్డులను అందజేయబడునని, అర్హులైన వృద్ధులు మూడు చిన్న స్టాంప్ సైజ్ పాస్ ఫోటోలు, ఆధార్ కార్డు, రేషన్‌కార్డుల జెరాక్సులు తీసుకొని రావాలని అప్పారావు కోరారు.

జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావాలి


అవార్డు గ్రహీతలకు సన్మానిస్తున్న దృశ్యం

కోటవురట్ల, న్యూస్‌లీడర్: లక్కబొమ్మల తయారు చేయడంలో జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావాలని మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణ రాజు అన్నారు. కైలాసపట్నం గ్రామంలో లక్కబొమ్మల తయారీలో రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించిన పలువురుకి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కబొమ్మల తయారీలో గతంలో ఏటికొప్పాక అగ్రస్థానాన్ని ఉండేదని అటువంటిది కైలాసపట్నం గ్రామానికి జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకురావడంతో కృషి చేయాలన్నారు. అందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా అవార్డు సాధించిన తంగేటి రాంబాబు, తంగేటి అయ్యన్న, తంగేటి లక్ష్మణరావు, ఎస్.దేవుళ్లను సన్మానించారు. జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లియోగ్రాండ్ అధినేత పెదపాటి గోవిందరావు, జెడ్‌పిటిసి వెంకటలక్ష్మి, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, ఎస్సై తారకేశ్వరరావు, సిహెచ్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో మోదీ ప్రభుత్వం విఫలం


ప్రముఖ హాస్యనటుడు అంబటి శ్రీనివాసరావు


మాట్లాడుతున్న శ్రీనివాసరావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: గత నాలుగేళ్లగా స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించేందుకు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల లో పలు కార్యక్రమాలను నిర్వహించానని ప్రముఖ సినీ హాస్యనటుడు అంబటి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షుడు మళ్ల సురేంద్ర స్వగృహంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ పరిపాలనా దక్షుడని ఆలోచనలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా వస్తుందని ఆశతో తెలుగు ప్రజలు ఓటు వేసి గెలిపించారన్నారు. గెలిచిన నాలుగేళ్లలో విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వడంలో మోదీ విఫలమయ్యారన్నారు. జీఎస్టీ, నోట్ల రద్దు తదితర నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ప్రజలు ఓపికపట్టారని ఆయన అన్నారు. అర్బన్‌జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర మాట్లాడుతూ ప్రత్యేకహెూదాను కోరుతూ గత 2 నెలలుగా తెలుగు ప్రజలు రోడ్లెక్కి ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో స్పందన కనిపించకపోవడం అన్యాయమన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఎన్ఏడి, న్యూస్‌లీడర్



కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వారి సౌజన్యంతో ఎన్ఏడి కొత్తరోడ్డు జంక్షన్లో చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంచర పాలెం ట్రాఫిక్ సిఐ జి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై చలివేంద్ర శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి శంకరనారాయణ సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమి వేడుకలకు ఏర్పాట్లు

రావికమతం, న్యూస్‌లీడర్: రావికమతం మండలంలో శ్రీరామనవమి వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. రావికమతంలోని గెంజివారి రామాలయంలో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా జరిపేందుకు ఆలయ ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 26న సీతారాముల కల్యాణాన్ని జరిపేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా గ్రామంలోని మహిళలచే తలంబ్రాలు సిద్ధం చేయిస్తున్నారు. ఒక్కో ఇంటి నుంచి పిడికెడుకు తక్కువ లేకుండా సుమారుగా 108 కేజీల తలంబ్రాలుగా పూజలు చేస్తున్నారు. స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు రాములవారి కల్యాణానికి సమర్పించేందుకు వీటిని సిద్ధం చేస్తున్నారు. కల్యాణంలో గ్రామస్థులంతా భాగస్వాములు కావాలని కోరుతూ శ్రీసాయి దత్త లోకేశ్వర స్వామిజీ, రామసేతు, సమరసత సేవా ఫౌండేషన్ కార్యకర్తలు వీధుల్లో దీప ప్రజ్వలన కార్యక్రమాన్ని చేపడుతున్నారు.

అంగన్వాడీ చిన్నారుల బడి వేళలు మార్పు

రోలుగుంట, న్యూస్‌లీడర్: అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో చిన్నారుల బడి సమయం మార్పు చేశామని నర్సీపట్నం సిడిపిఒ ఎం.శ్రీకళ తెలిపారు. అయితే టీచర్లు, ఆయాలు మాత్రం కేంద్రాల్లో మధ్యాహ్నం మూడు గంటల వరకూ ఉండాలన్నారు. స్థానికంగా సూపర్‌వైజర్ విజయకుమారి నిర్వహించిన అంగన్వాడీ కార్యకర్తల సమావేశంలో సిడిపిఒ మాట్లాడారు. వేసవిలో చిన్నారుల పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు మాత్రమే కేంద్రంలో ఉంచాలన్నారు. అలాగే కేంద్రాల్లో ప్రాథమిక వైద్యంతో పాటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. చిన్నారులను ఎట్టి పరిస్థితులలోనూ ఒంటరిగా ఇళ్లకు పంపించొద్దన్నారు. కేంద్రాల నిర్వహణకు సంబంధించిన రికార్డుల్లో సమాచారం సమగ్రంగా ఉండాలని సూచించారు. తమ కేంద్రాల్లో గల బడి ఈడు పిల్లల వివరాలను గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ముందుగా సమాచారం ఇచ్చి వారిని ఆయా పాఠశాలల్లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఉపాధి హామీలో వ్యవసాయ అనుబంధ పనులు

గొలుగొండ, న్యూస్‌లీడర్: ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టేందుకు మాత్రమే ప్రాధాన్యత కల్పిస్తున్నామని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్లస్టర్ ఏపిడి శ్రీనివాసరావు అన్నారు. మండలంలో ఉపాధి కార్యాలయంలో పలు పెండింగ్ పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2017-18 ఏడాదిలో నర్సీపట్నం డివిజన్‌లో 49లక్షలు పని దినాలు కల్పించాల్సి ఉండగా 43లక్షలు 13వేల పనిదినాలు పూర్తయ్యాయన్నారు. నర్సీపట్నం క్లస్టర్‌లో 86శాతం పని దినాలు పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం 28వేల మంది కూలీలకు పనులు కల్పిస్తున్నామన్నారు. డివిజన్‌లో పారమ్ పాండ్లు 1600 నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా 496 నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. మిగిలినవి పనులు జరుగుతున్నాయన్నారు. 16 పాఠశాలల్లో క్రీడా మైదానాలు అభివృద్ధికి పనులు చేపడుతున్నామన్నారు. పెండింగ్ బిల్లులు వారం రోజులుగా ఆయా ఖాతాలకు జమ అవుతాయన్నారు.

సంతలో ఆశీలుపాటపై గ్రామస్తుల ఆగ్రహం

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగులలో సోమవారం, గురువారం జరిగే వారపు సంత పది లక్షల 99వేల రూపాయలకు ఆశీలుపాట పలకడంతో స్థానికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరం ఈ వేలం పాట తొమ్మిది లక్షల 12వేలు పలికింది. ప్రస్తుతం ఆశీలుపాట రెండు లక్షలకు పెరగడంతో పంచాయతీకి ఆదాయం సమకూరినా సామాన్యులకు భారమవుతుందని కొంత మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సంతలో గిరిజనులు పండించే చింతపండు, అనాస, సీతాఫలాలకు ఎక్కువగా ఆశీలు వసూలు చేయడంతో కొనుగోలుదార్లు, ఇంటి అవసరాలకు కొనుగోలు చేసేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఆశీలు పాట ఎక్కువగా పెరగడంతో ఇంకా ఎక్కువగా ఆశీలు వసూలు చేసే అవకాశం ఉందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. అయితే ఆశీలు ఎక్కువగా వసూలు చేయకుండా ఉండేందుకు సంత జరిగే ప్రాంతంలో ధర పట్టీ బోర్డులను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలి

24న తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన

పరుచూరి భాస్కరరావు


మాట్లాడుతున్న భాస్కరరావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
అప్పటి కాంగ్రెస్ ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆంధ్రప్రదేశ్‌కు ఐదేళ్లు ప్రత్యేక హెూదా ఇస్తానంటే ప్రతిపక్షంలో ఉన్న మోదీ ఐదేళ్లు కాదు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా పదేళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారని పరుచూరి భాస్కరరావు అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక విజయ రెసిడెన్సీలో ఏర్పాటయిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగేళ్లు అయినప్పటికీ విభజన చట్టంలో పొందుపరిచిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడం అన్యాయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా వచ్చే వరకు పార్టీ జెండాలను ప్రక్కన పెట్టి అందరం కలిసి ఉద్యమించవలసిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక హెూదా వస్తే పరిశ్రమలు వస్తాయని, నిరుద్యోగ్యులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన మాటను నిలుపుకోకపోతే ప్రజలు క్షమించరన్నారు. గురువారం అనకాపల్లిలో అఖిలపక్ష పార్టీలు నిర్వహించిన జాతీయ రహదారుల దిగ్భందనం కార్యక్రమం విజయవంతమైందన్నారు. తాను కూడా ఆ కార్యక్రమంలో పాల్గొనేవాడినని, కాని వ్యక్తిగత అవసరాల కారణంగా వేరోచోట ఉండడం వలన పాల్గొనలేకపోయానని అన్నారు. ఇకపై అనకాపల్లి నియోజకవర్గం నుంచి ప్రత్యేక హెూదా సాధనకు ఎవరు ముందుకు వచ్చి పోరాడిన వారితో కలిసి తాను కూడా పాలుపంచుకుంటానన్నారు. గత 15 సంవత్సరాలుగా అనకాపల్లి ప్రాంత ప్రజలు తనకు విడదీయరాని బంధం ఉందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఐదు కోట్ల ప్రజలు ఉద్యమబాట పెట్టినప్పుడు కేంద్ర ప్రభుత్వం దిగి వస్తుందన్నారు. తమిళనాడు రాష్ట్రంలో జల్లుకట్టుకు అక్కడ ప్రజలందరూ కలిసి ఉద్యమం చేస్తే కేంద్రం ప్రభుత్వం దిగివచ్చి అనుమతి ఇచ్చిందన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని పార్టీలతో పాటు ప్రజలంతా కలిసి ప్రత్యేక హెూదా ఉద్యమంలో పాల్గొన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం దిగి వస్తుందన్నారు. ప్రత్యేక హెూదా వచ్చే వరకు మన ఉద్యమాన్ని ఆపేందుకు వెనుకడుగు వేయరాదన్నారు. శనివారం ఉదయం పది గంటలకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రత్యేక హెూదా సాధనకు రెండు గంటలపాటు నిరసన అనంతరం నెహ్రూచౌక్‌లో మానవహారంగా ఏర్పడి ఆర్డీవోకి ప్రత్యేక హెూదాను కోరుతూ వినతిపత్రం అందించడం జరుగుతుందని భాస్కరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో బుదిరెడ్డి చిన్నా వేగి త్రినాథరావు, పూడి పరదేశినాయుడు, ఒమ్మి రాముయాదవ్, దొండా అశోక్‌కుమార్, గొల్లవిల్లి కోటేశ్వరరావు, కరణం శ్రీను తదితరులు పాల్గొన్నారు.


29న పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ కేకేవీఏ నారాయణరావు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
ఈ నెల 29వ తేదీన పౌర్ణమి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షను నిర్వహించడం జరుగుతుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు కేకేవీఏ నారాయణరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ముందుగా కళ్యాణి నర్సింగ్‌హెూమ్‌వద్ద దరఖాస్తులను తీసుకొని 28వ తేదీ సాయంత్రానికల్లా అందజేయాలని కోరారు. గత పదేళ్లుగా సంస్థద్వారా ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్‌ను నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులంతా వినియోగించుకోవాలని ఆయన కోరారు. గత ఏడాది ఈ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన ఒక విద్యార్థి రాష్ట్రస్థాయిలో 77వ ర్యాంకు వచ్చిందని గుర్తు చేశారు. ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తీర్ణత పొందినవారికి ఏప్రియల్ ఒకట తేదీ నుంచి తరగతులు ప్రారంభించడం జరుగుతుందని డాక్టర్ నారాయణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు పెతకంశెట్టి ఆదికోటి, కర్రి సుబ్రహ్మణ్యం, అక్ష నాయుడు(అప్పర), బుద్ద సోమేశ్వరరావు, పెతకంశెట్టి శివాజీ, గంధం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖను ఆక్సిజన్ హబ్‌గా చేయాలి

ఎమ్మెల్యే గణబాబు




ఎన్ఏడి, న్యూస్‌లీడర్: విశాఖను ఆక్సిజన్ హబ్‌గా తయారు చేయాలని ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు అసెంబ్లీలో కోరారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. సభ మొదలవగానే స్పీకర్ కోడెల శివప్రసాద్ ప్రశ్నోత్తరాలు చేపట్టారు. విశాఖను ఒక ఆక్సిజన్ హబ్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి చేసే విధంగా అవసరమైన కృషి జరుగుతోందని ఆయన అన్నారు. స్మార్ట్‌సిటీలో భాగంగా విశాఖ నగరమునకు 9వ స్థానం రావడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ అభివృద్ధికి సహకరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల విశాఖ నగరంలో హుదూద్ తుఫాన్ సమయంలో విశాఖ నగర ప్రజలు అతలాకుతలంమైపోయారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొన్ని రోజుల సమయంలోనే విశాఖను పచ్చదనంతో ఎంతగానో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ప్రజలతో నేరుగా మాట్లాడుటకు ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సిస్టం ఏర్పాటు చేశారని, బీచ్‌లో సైక్లింగ్ మొదటి దశ ఇప్పటికే పూర్తయ్యిందని ఆయన తెలిపారు. నగర ప్రజల పార్కింగ్ కోసం మల్టీ లెవల్ పార్కింగ్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. నగరంలో 1000 ఓపెన్ విశ్లేషణలు ఉన్నాయని అవి స్మార్ట్ సిటీల అభివృద్ధిలో భాగంగా పార్కుల కొరకు అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. అదే విధంగా175 గ్రేవ్‌యార్డ్స్ విశాఖలో ఉన్నాయని అవి పచ్చదనం కోసం అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. అదే విధంగా నగరంలో గత ప్రభుత్వం బీఆర్ టీఎస్ రోడ్లను నిర్మించిందని అసంపూర్తిగా నిర్మాణాలతో ఉన్నాయని వాటి నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ విషయంపై ఒకసారి ఆలోచించాలని ఆయన అసెంబ్లీ సమావేశంలో అన్నారు.

24న రాములోరి కళ్యాణ రాటముహూర్తం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: గవరపాలెం చినరామస్వామి కోవెలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో భాగంగా ఈ నెల 24 శనివారం ఉదయం 9.09 గంటలకు పెళ్లిరాట మహెూత్సవం ఆలయ ధర్మకర్త విల్లూరి జోగినాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ విల్లూరి పైడారావు తెలిపారు. అదేవిధంగా 26వ తేదీ సోమవారం 12-30 గంటలకు రాములవారి కళ్యాణ మహెూత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు యావన్మంది పై కార్యక్రమాల్లో స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని పైడారావు కోరారు.


24న ఉచిత వైద్య పరీక్షలు


కొణతాల సురేంద్ర

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతీ ఏడాది మార్చి 24న ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని డాక్టర్ కొణతాల సురేంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీఏటా దేశంలో క్షయవ్యాధినపడి 82 మంది మృతిచెందుతున్నారన్నారు. 211 మంది కొత్తగా వ్యాధిగ్రస్తులు తయారవుతున్నారన్నారు. ఈ సంఖ్యనుబట్టి వ్యాధి తీవ్రత ఎంతగా ఉందో అర్థం అవుతుందన్నారు. అయితే దీనిపై ముందుగా వ్యాధికి సంబంధించి అవగాహన చేసుకొని క్రమతప్పకుండా మందులు వాడితే ఎటువంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. దీనిలో భాగంగా శనివారం ఉదయం 9 గంట నుంచి ఒంటిగంట వరకు సురేంద్ర ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టు సోదరులంతా వినియోగించుకోవాలని అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాపర్తి వెంకటరావు, మళ్ల భాస్కరరావులు కోరారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ


ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొక్కిరాపల్లి శివారు రెల్లివీధి గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం, దేవాదాయశాఖ ఆర్థిక సహాయంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ప్రతిష్ఠ కార్యక్రమంలో పెందుర్తికి చెందిన సాయిదత్త పీఠాధిపతి శ్రీదత్తసాయి లోకేశ్వరానంద పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్వరానంద మాట్లాడుతూ సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ మత్స్యకార గ్రామాలలో రాష్ట్ర వ్యాప్తంగా 500 దేవాలయాలు నిర్మాణం జరిగిందని, టీటీడీ ద్వారా మరో 500 దేవాలయాలు త్వరలోనే నిర్మాణం జరగనున్నాయన్నారు. గ్రామాలలో సనాతన ధర్మాన్ని


విగ్రహ ప్రతిష్ఠ చేస్తున్న శ్రీదత్తసాయి లోకేశ్వరానంద

ఆచరించేందుకు ప్రతి దళితవాడలోను వారికి వచ్చిన హిందూ దేవాలయాన్ని నిర్మించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, కౌన్సిలర్ మజ్జి మీనా, వీరబాబు, మజ్జి రాంబాబు, ఎస్ఎస్ఎఫ్ ఉత్తర కోస్తా జోనల్ మహిళా కన్వీనర్ ఇందిరాదేవి, అనకాపల్లి డివిజన్ ధర్మ ప్రచారక్ ఆదారి గంగాధర్, దేవాలయ కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి నాగరాజు, ధర్మ ప్రచారక్ సత్యనారాయణ, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

ఖ్వాజా గరీబ్ ఛాదర్ చందనోత్సవ వేడుకలు


ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
స్థానిక జీవీఎంసీ 40 వ వార్డు పరిధి పంజాబ్ హోటల్ కూడలి వద్ద హజ్రత్ ఖ్వాజా గరీబ్ నవాజ్ ఛాదర్ "పవిత్ర వస్త్రం "చందనోత్సవ వేడుకలు వైసిపి నగర ప్రచార కమిటీ బర్కత్ అలీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు నిర్వహించిన కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పలువురు ముస్లిం సోదరులకు ఖురాన్‌లో సుక్తులను వివరించారు. చిన్నారులు నాతే కలాంలు ఆలపించారు. కార్యక్రమంలో భాగంగా విశాఖ జిల్లాలో ఉన్న వివిధ మదర్సాల్లో విద్య నభ్యసిస్తున్న సుమారు 700 విద్యార్థులకు దుస్తులు అందజేశారు. ఈనెల 25 హజ్మీర్ షరీఫ్ వద్ద జరగనున్న హజ్రత్ ఖ్వాజా గరీబ్ నవాజ్ దర్గా షరీఫ్ వద్ద జరగనున్న చందనోత్సవ వేడుకల్లో పాల్గొని చాదర్ "పవిత్ర వస్త్రం" సమర్పించనున్నట్లు బర్కత్ అలీ తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గున్న వైసిపి నగర పార్లమెంట్ ఇంచార్జ్ తైనాల విజయకుమార్, నగర అధ్యక్షులు మళ్ల



విజయ్ ప్రసాద్, అనకాపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ గుడివాడ అమర్ నాథ్, ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్తలు సత్తి రామకృష్ణ రెడ్డి, పసుపులేటి ఉషా కిరణ్, గాజువాక ఇంచార్జ్ నాగిరెడ్డి, 40వ వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకట రెడ్డి చాదర్ "పవిత్ర వస్త్రం" దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన దావత్ "అన్న సమారాధన "కార్యక్రమంలో మర్రిపాలెం పరిసర ప్రాంతల నుండి ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాయలేడి అరెస్ట్


బాధిత బాలిక


నిందితురాలు మేరీ


గాజువాక : న్యూస్‌లీడర్
పదవ తరగతి పరీక్ష రాసి ఇంటికి తిరిగి వస్తున్న బాలికకు మాయమాటలు చెప్పి బాలిక చెవులకు ఉన్న బంగారు రింగులను అపహరించే ప్రయత్నం చేసిన మహిళపై గాజువాక పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాజువాక ఎస్ఐ భాస్కరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి గాజువాక ప్రాంతం హెస్కూల్ రోడ్డులో నివాసం ఉంటున్న బాలిక కుటుంబం నివాసం ఉంటుంది. బాలికకు బీసిరోడ్డులో ఉన్న పాఠశాలలో పదవ తరగతి పరీక్షకు సెంటర్ రావడంతో రోజూ వెళ్ళి పరీక్ష రాసి వస్తూ ఉంది. గురువారం రోజువారీ కార్యక్రమంలో బాగంగా పరీక్షరాసి బస్‌లో కొత్త గాజువాకలో దిగింది. ఇంతలో స్థానిక వికాస్ నగర్లో నివాసం ఉంటున్న మేరీ అనే మహిళ బాలికతో హారిక ఆసుపత్రికి అడ్రాసు చెప్పాలని తెలపడంతో తనకు తెలియదని బాలిక బదులిచ్చింది. ఈలోగా మాటల్లో బాలికను పెట్టి మచ్చిక చేసుకోని మేరీ అనే మహిళ ఆటోలో ఎక్కించుకోని దువ్వాడ స్టేషన్ పరిధికి తీసుకోని వెళ్ళింది. అక్కడకు వెళ్ళి ఇక్కడ దొంగలు ఉన్నారు. బంగారం దోచేస్తారు తీసి దాచుకో అంటూ బాలిక చెవులకు ఉన్న బంగారు రింగులను తీసే ప్రయత్నం చేయడంతో బాలిక బిగ్గరగా కేకలు వేసింది ఇంతలో చుట్టుప్రక్కల ఉన్న స్థానికులు చేరుకోని మహిళను పట్టుకొన్నారు. పోలీసులకు సమాచారం అందించడంతో మేరీ అనే నిందుతురాలిని పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ



ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
చంద్రన్న బీమా పరిహారం పంపిణీ కార్యక్రమము శుక్రవారం జరిగింది. ఈ మేరకు ఇటీవలే అనారోగ్యం కారణంగా మృతి చెందిన స్థానిక జీవీఎంసీ 40వ వార్డు మర్రిపాలెం గవరవీధికి చెందిన శరగడం నూకరాజుకు ప్రధాన మంత్రి చంద్రన్న బీమా పరిహారం కింద 5 వేలరూపాయల చెక్కును అతడి బంధువులకి అందజేశారు. అలాగే మర్రిపాలెం మహరాణి వీధికి చెందిన ఈశ్వరావు ఇటీవలే మృతి చెందడంతో అతడి బంధువులకు 5 వేలరూపాయల చెక్కును మృతిని బందువులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి, బిజెపి వార్డు అధ్యక్షులు జాకీరుద్దీన్, కాళ్ళ ఆదిబాబు బీమా మిత్ర సభ్యురాలు పద్మజ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 67 వార్డు బుచ్చిరాజుపాలెం ఎస్‌సి కాలనీలో జీవీఎంసీ నిధులు అయినా రూ 60 లక్షల వ్యయంతో సిసి రోడ్ నిర్మాణం, గెడ్డ ఆధునిక నిర్మాణ పనులు లకు శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమునకు ఏఈ అర్చన హాజరయ్యి ఈ శంకుస్థాపనను ప్రారంభించారు. ఈ నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయుటకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రంలో వార్డ్ టీడీపీ అధ్యక్షుడు నమ్మి శ్రీను, టీడీపీ నగర కార్యదర్శి బొమ్మిడి రమణ, యలమంచిలి ప్రసాద్, నమ్మి పైడిరాజు, శ్రీకుమార్, మహిళలు జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తా : పైలా ప్రసాదరావు


మాడుగుల, న్యూస్‌లీడర్:
మండలంలోని కేజేపురం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ అధినేత స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఏపీ జన్మభూమి సమన్వయకర్త, పైలా ఫౌండేషన్ అధినేత పైలా ప్రసాదరావు అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన మాట్లాడుతూ కేజేపురంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, గ్రామానికి చెందిన కొంత మంది టీడీపీ సీనియర్ నాయకులు, పైలా అభిమానులు కోరారని, స్థలం ఏర్పాటు చేస్తే వెంటనే ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని పైలా ప్రసాదరావు అన్నారు. అలాగే శ్మశానాన్ని అభివృద్ధి చేస్తున్న పరిమి ధనుంజయ్, అతని స్నేహితులు శ్మశానం అభివృద్ధికి సహకరించాలని కోరారని, శ్మశానానికి మృతదేహంతో వెళ్లిన వారు కూర్చోడానికి ఐదు సిమెంట్ బెంచ్‌లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు డిజిటల్ లైబ్రేరీ ఏర్పాటు చేయడానికి తన వంతు సహాయం అందిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను


మాట్లాడుతున్న పైలా ప్రసాదరావు

గుర్తించి ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేసి వాటిని అమలయ్యే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ సీనియర్ నాయకులు, పైలా అభిమానులు ఆధ్వర్యంలో పాలకుర్తి భీమరాజును పైలా ప్రసాదరావు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. పైలా ప్రసాదరావును టీడీపీ సీనియర్ నాయకుడు పాలకుర్తి శ్రీనివాసరావు, ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీశెట్టి గోవిందరాజు, దాడి రామ లక్ష్మణరావు, మొల్లేటి గంగ అప్పారావు, యల్లపు రాము పాల్గొన్నారు.

శ్రీసుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ఠ

మాడుగుల, న్యూస్‌లీడర్: మండల కేంద్రం మాడుగుల నూకాలమ్మ కాలనీలో శ్రీగోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారి ఆలయంలో శుక్రవారం ఉదయం శ్రీసుబ్రహ్మణేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ ద్వితీయ వార్షికోత్సవం విశ్వ బ్రహ్మణ సంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఉదయం నుంచి సుబ్రహ్మణేశ్వరస్వామి వారికి ఎస్.కోటకు చెందిన వేద పండితులు, బొద్దూరు స్వామి రాజేష్, గంగులకుర్తి గంగాధరరావు, ఆలయ సిద్ధాంతి ఆధ్వర్యంలో స్వామివారికి యజ్ఞం, యాగం, అభిషేకాలు ఘనంగా జరిగాయి. విశాఖపట్నంకు చెందిన కంధాలం ఈశ్వరరావు ఆలయానికి లక్ష రూపాయలు విలువ గల పెయింటింగులతో అలంకరణ చేశారు. మధ్యాహ్నం



స్వామివారి ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్వామివారిని మోదకొండమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, ఉప సర్పంచ్ వేమవరపు వెంకటరమణ, కళాశాల ఛైర్మన్ శ్రీనాథు శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ సయ్యపు రెడ్డి సత్తిబాబు, డీసీసీ కార్యదర్శి బొమ్మిశెట్టి శ్రీనివాసరావు స్వామివారిని దర్శించుకున్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్

విశాఖపట్నం

శనివారం 24-3-2018

శిక్షణా తరగతులకు దరఖాస్తులు ఆహ్వానం

ఆరిలోవ, న్యూస్‌లీడర్ : పైనాపిల్ కాలనీలో వున్న మహిళా శిశు వికాశ కేంద్రంలో ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా వివిధ వృత్తి విద్య కోర్సుల్లో శిక్షణ కోసం నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవలసిందిగా కేంద్రం జిల్లా మేనేజర్ ఎస్ .సూర్య లక్ష్మి కోరారు. నర్సింగ్ ,డీటీపీ ప్రీస్కూల్ టీచర్ ,బ్యూటీషీయన్, సూయింగ్ మిషన్ ఆపరేషన్ ,జూట్ బ్యాగ్ తయారీ కోర్సుల్లో రెండు నెలలు శిక్షణ ఇస్తామన్నారు. విద్యార్హత, ఆధార్, పాస్‌పోర్టు ఫోటోలతో ఈ నెల 26వతేదీలోగా దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు.

సాహిత్య సంపదను సంరక్షించుకోవాలి

రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ సాహిత్య సంపదను సంరక్షించుకునే దిశగా యువత కృషిచేయాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు అన్నారు. తెలుగు శాఖలో విశాఖ సాహితి-ఏయూ తెలుగు శాఖ సంయుక్తంగా నిర్వహించిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నా రు. డాక్టర్ కె.సాయి కమల రచించిన నవల' మురిపించే స్నేహాలు-పలికించే రాగాలు'ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞ కలిగిన డాక్టర్ కమల నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. విభాగంలో ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ విద్యార్థుల్లో నూతనోత్తేజాన్ని కలిగిస్తాయన్నారు.విభాగాధిపతి ఆచార్య ఎం.జయదేవ్ మాట్లాడుతూ సాహిత్యం జన్మత వస్తుందన్నారు. సృజనాత్మక ప్రక్రియలను అందరూ నిర్వహించలేరన్నారు. నవలా రచన ఇటీవల కాలంలో మదగమనం సాగిస్తోందన్నారు.విశాఖ సాహితి అధ్యక్షులు ఆచార్య కె.మలయ వాసిని మాట్లాడుతూ సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచే విద్య డాక్టర్ కమల సొంతమన్నారు. సంగీతంతో చికిత్స చేయడం, విభిన్న కళలలో ప్రావీణ్యం ఆమె ప్రతిభకు నిదర్శనమన్నారు. తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ వి.అరుణ కుమారి పుస్తక పరిచయం చేశారు. అనంతరం పుస్తక రచయిత డాక్టర్ కె.సాయి కమల తమ అనుభవాలను పంచుకున్నారు.

హోదా, రైల్వేజోన్ కోసం డీవైఎఫ్ఐ కాగడల ప్రదర్శన



కాగడలతో ప్రదర్శన చేస్తున్న డీవైఎఫ్ఐ సభ్యులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటయోధుడు, విప్లవ కారుడు కామ్రేడ్ సర్దార్ భగత్‌సింగ్ స్ఫూర్తితో ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక కేటగిరి హోదా, విశాఖకు రైల్వేజోన్, విభజనచట్టం అమలుకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. 23న సర్దార్ భగత్‌సింగ్, రాజుగురూ, సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) గ్రేటర్ విశాఖనగర కమిటీ ఆధ్వర్యంలో నేడు విశాఖపట్నం ఆర్కేబీచ్ కాళీమాతా టెంపుల నుంచి వైఎంసీఏ దగ్గరలో ఉన్న భగత్‌సింగ్ విగ్రహం వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించాయి. బీజేపీ, తెలుగుదేశం యువతకు ఉద్యోగాలు ఇస్తామన్నాయి. ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టి నిరు ద్యోగాన్ని పెంచిందన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ కొత్తగా పరిశ్రమలు పెట్టకపోగా ఉన్న ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీకరం చేస్తున్నా యన్నరు. దేశ సమగ్రత కోసం, మతోన్మాద దాడులను ఎదుర్కొని, నిరుద్యోగ సైన్యానికి ఉపాధి కల్పించే విధంగా ఈ ప్రభుత్వాల మెడలు వంచి యువత పోరాటాలకు ముందుకు రావలన్నారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రయోజనాలకు, యువత ప్రయోజనాలు నెరవేర్చే రైల్వే జోన్, కడప ఉక్కు పరిశ్రమ, దుగ్గరాజు పట్నం పోర్టు, రాష్ట్రానికి ప్రత్యే క హోదాకై యువతను చైతన్యం చేసి ఉద్యమిస్తాం దన్నా రు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యారావు, నగర అధ్యక్ష, కార్యదర్శులు కె.పృథ్వీరా జ్, యు. ఎస్. ఎన్.రాజు, ఎస్.ఎఫ్.ఐ కేంద్ర కమిటీ సభ్యులు చిన్నారి, నగరఅధ్యక్షులుఎల్.జె.నాయుడుపాల్గొని ప్రసంగించారు.

వాహన చోదక నైపుణ్యాలను పెంచుకోండి

డెప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్



ఎల్ఎల్ఆర్ ధ్రువపత్రాలు అందజేస్తున్న డీటీసీ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ మైనర్లు, అవగాహన లేనివారు, నిర్లక్ష్యంగా మోటారు వాహనాలు నడిపి తమతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నరని డెప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ వెంకటేశ్వర రావు అన్నారు. గురువారం నాడు స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో లెర్నర్ లైసెన్స్ మేళాను ప్రారంభించారు. వాహనములు నడపడములలో అన్ని జాగ్రత్తలను పాటిస్తూ, తమతోపాటు ఇతరులు కూడా పాటించేలా ప్రోత్సహించాలని యువతకు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు డ్రైవింగు లైసెన్స్ కలిగి వుండాలని, రహదారి భద్రతా ప్రమాణాలను గౌరవించాలని ఇన్స్టిట్యూట్ ఇంచార్జ్ సీవీఎస్.దాసు అన్నారు.తమ పేర్లు నమోదు చేసుకుని, పరీక్ష పాసైన వందమందికి ఎల్.ఎల్.ఆర్ ధ్రువ పత్రాలను డీ.టీ.సీ అందజేశారు. 300 వందలమంది శిక్షనార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సింహాచలం ఆర్టీసీ డిపోలో మైక్యూర్ వైద్య సేవలు



వైద్యసేవలు అందిస్తున్న మైక్యూర్ వైద్యులు

సింహాచలం, ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్లకు , కండెక్టర్లకు ,మరియు ప్రయాణీకులకు మైక్యూర్ ఆసుపత్రి , విశాఖపట్నం వారిచే ఉచిత బి.పి మరియు మధుమేహ నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 220 మంది ఉచిత సేవలను అందుకున్నారు. వృత్తి రీత్యా పగలు రేత్రి అని తేడా లేకుండా ప్రయాణికులకు తమ సేవలను అందిస్తూ పనిలో నిమగ్నమయ్యే అర్.టీ.సి కార్మికులకు తమ ఆరోగ్యంపై అవగాహనను కల్పిం చేందుకు ఇటువంటి వైద్య శిబిరా లను ప్రజల కు కల్పిస్తున్నదని మైక్యూర్ ఆసుపత్రి ప్రతినిధులు శ్రీమతి పద్మజ మరియు శ్రీ మహేష్ దెగ్లూర్కర్ తెలియ జేశారు. ఇటువంటి ప్రాథమిక వైద్య పరీక్షలు ప్రతీఒక్కరి కీ ఎంతగానో ఉపయో గపడతా యని డిపో మేనేజర్ శ్రీమతి హెచ్‌దివ్య ఈ సందర్భంగా తెలియ చేస్తూ, ఇటువంటి సేవలకు శ్రీకారం చుట్టుకున్న మై క్యూర్ ఆసుపత్రి యాజమాన్యానికి అభినందనలు తెలి యచేసారు. ఈ శిబిరంలో సింహాచలం ఆర్టీసీ డిపో సూపెరింటెండెంట్ బి.చంద్ర మౌళి , సీనియర్ అసిస్టెంట్ సి. హెచ్. హరినాథ్, మైక్యూర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

ధర్మమార్గాన్ని చూపేది రామాయణం

విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె.పి.ఆర్ విఠల్ మూర్తి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ధర్మమార్గాన్ని చూపేది రామా యణ మని ఆంధ్రవిశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె.పి.ఆర్ విఠల్ మూర్తి అన్నారు. విజయనగరం జిల్లా, ఎల్ కోట మండలం శ్రీరామపురం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీరామ నవమి నవరాత్రి ఉత్సవాలలో అరణ్య కాండ ప్రవచనం జరిపారు. శ్రీరాముని వనవాసం, రాక్షస సంహారం, సీతాపహరణం ఘట్టాలను హృద్యంగా వివరించారు. ప్రజలకు ధర్మాన్ని ప్రబోధించే మహత్తర కావ్యంగా రామాయణం నిలుస్తుందన్నారు. ధర్మాన్ని అనుసరించడం ఎంతో అవసరమన్నారు.ఏయూ తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు కె.మలయ వాసిని మాట్లాడుతూ రామాయణం ఉత్కృష్ట విలువలతో వ్యక్తిత్వ వికాస గ్రంథంగా నిలుస్తుందన్నారు.. అనంతరం నిర్వాహకులు ఆచార్య కె.పి.ఆర్ విఠల్ మూర్తి, మలయ వాసిని దంపతులను సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు.కార్యక్రమంలో శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ తెన్నేటి సుబ్బారావు, ఉపాధ్యక్షురాలు పద్మ మాని కామేశ్వరమ్మ, కోశాధికారి వేదుల సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. పెద్దసంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని ప్రవచనం ఆలకించి, హరికథను తిలకించారు. అనంతరం ప్రసాద వితరణ జరిపారు.

జూ క్యూరేటర్‌గా యశోదాభాయ్

ఆరిలోవ న్యూస్‌లీడర్ : ఇందిరా గాంధీ జంతుప్రదర్శనశాల కూరేటర్ గా ఐ.ఎఫ్ .ఎస్ అధికారి యశోదాభాయ్ త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత విశాఖ జూ క్యూరేటర్ విజయకుమార్ స్థానానికి కడప సామాజిక అడవుల డీఎఫ్ఓగా విధులు నిర్వహిస్తున్న యశోదాభాయ్‌ని రాష్ట్రప్రభుత్వం బదిలీ చేసింది. ఎస్ఎఫ్ఎస్‌కు చెందిన విజయకుమార్‌ను అటవీశాఖ జిల్లా అధికారిగా నియమించే అవకాశం వున్నట్టు తెలిసింది.

8వ వార్డు జోనల్ కమిషనర్ పర్యటన



మల్కాపురం, న్యూస్‌లీడర్ జీవీఎంసి 48 వార్డు ప్రకాష్ నగర్ శుక్రవారం జోనల్ కమిషనర్ ఎస్ .రమణమూర్తి పర్యటించి పారిశుధ్య పనుల ,తడి - పొడి ,చెత్త సేకరణ ఎలా జరుగుతున్నదో తెలుసుకున్నారు .అనంతరం ప్రకాష్ నగర్ వద్ద వున్న దుకాణాలు వద్ద చెత్త బుట్ట లు లేని దుకాణాల కు 500 రూపాయి లు జరిమానా వేయమని 48 వార్డు శానిటరీ ఇనస్పెక్టర్ శ్రీధర్ సూచించారు .

మద్యం అక్రమార్కులపై ఉక్కు పిడికిలి



డిఫెన్స్ మద్యంతో పట్టుబడిన తివారీ

గాజువాక, న్యూస్‌లీడర్: మద్యం అక్రమ రవాణా, విక్రయాలు జరుపుతు న్నవారిపై కేసులు కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు గాజువాక ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఇన్‌స్పెక్టర్ ఎల్ ఉపేంద్ర చెప్పారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషనర్ కమిషనర్, డైరెక్టర్ల అదేశాల మేరకు బెల్ట్‌మద్యం దుకాణాలను ఏరివేస్తున్నట్టు చెప్పారు. వరుసుగా మూడు కేసులు నమోదైన వారిపై పిడియాక్ట్‌ను ప్రయోగిస్తున్నట్టు చెప్పారు. గాజువాక ఎక్సైజ్ పోలీసుస్టేషన్ పరిధిలో గడచిన అరునెలల్లో మద్యం బెల్ట్‌షాపులపై విస్తృత దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో 132కేసుల్లో 137 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వారి వద్దనుంచి 405లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడంతో పాటు 3వాహనాలను సీజ్‌చేసినట్టు చెప్పారు.

డిఫెన్స్ మద్యంతో ఒకని అరెస్ట్

కాగా, సింథియా నుంచి డిఫెన్స్ మద్యం (సెంట్రల్ క్యాంటీన్ సర్వీసెస్ కోసం సరఫరా చేసిన)అక్రమంగా తరలిస్తున్న రవీంద్రకుమార్ తివారీని అరెస్ట్ చేసి గురువారం రిమాండ్‌కు తరలించినట్టు ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర తెలిపారు. సింథియానుంచి డిఫెన్స్ మద్యంతో ద్విచక్రవాహనంపై తివారీ వస్తున్నట్టు ముందుగా అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో జింక్ గేట్ వద్ద మద్యంతో పాటు అదుపులోకి తీసుకొన్నట్టు చెప్పారు.


27న ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ సీనియర్ సాంస్కృతిక సంస్థ కె.వి.మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీసీహెచ్ తిరుపతిరాజు సంస్మరణదినం, ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు ఈ నెల 27న జరగనున్నట్టు సంస్థ కార్యదర్శి పి. శివప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం 9:30 గంటలకు మొదలైయ్యే వేడుకల్లో అభినయ నృత్యనికేతన్ (శ్రీకాకుళం)వారిచే సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సాంఘిక, చారిత్రాత్మక, పౌరాణిక రంగస్థల నటదర్శకులు బాగాది అచ్చన్నాయుడు, దర్శకులు, కళాపోషకులు ఎం.ఎస్.వి.కె.పాత్రుడు (డి.సి.టి.ఓ), నృత్య దర్శకురాలు డా॥ తిమ్మరాజు నీరజ సుబ్రహ్మణ్యం (శ్రీకాకుళం), నటులు, రచయిత, గాయకులు దెందేటి భూపతిరావు, ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ కార్యదర్శి నటులు, గాయకులు జీవీ త్రినాథ్‌లకు విచ్చేసిన అతిథుల చేతులమీదుగా సన్మాన కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమానికి కళాకారులు, కళాసంస్థల ప్రతినిధులు, ప్రేక్షకులు వచ్చేస్తారని ఈ ప్రకటనలో ఆయన తెలిపారు.

విజయనగరం బార్ అసోసియేషన్‌కు ఎన్నికలు

విజయనగరం :జిల్లా కేంద్రంలోని న్యాయవాదుల సంఘం ఎన్నికలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో విజయనగరం బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు జరగనున్నాయి. ఈమేరకు ఇప్పటికే న్యాయవాదుల సంఘం సభ్యుల సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. న్యాయవాదుల సంఘంలో సభ్యులైన న్యాయవాదులు నుంచి రెన్యువల్ రుసుమును వసూళు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. వాస్తవానికి బార్ అసోసియేషన్‌కు ఏడాదికి ఒకసారి కార్యవర్గం ఎంపిక జరుగుతుంది. గతంలో కార్యవర్గ ఎంపికలో ఏకగ్రీవానికి ప్రాధాన్యత ఇచ్చేవారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ హరినారాయణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు చినగంట్యాడ బ్రాంచిలో మహిళా సాధికారత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీ బ్యాంకు బ్రాంచి మేనేజర్ ఏఎస్ఎన్ మూర్తి, గాజువాక జోన్ ఒన్ కమిషనర్ చక్రధర్, జోన్‌సిబ్బంది, వీసీడీలతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఊడికలపాడులో నవమి ఉత్సవాలు ప్రారంభం

కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్ : భద్రాద్రిని తలపించేలా శ్రీరామనవమి ఉత్సవాలకు మండలంలోగల చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో శ్రీరామమందిరంలో శుక్రవారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా శుక్రవారం అశేష భక్తజన సంతోషం మధ్య స్వామి వారి తిరువీది కార్యక్రమం జరుగుతుందని ఆలయ ధర్మకర్త కరుణ్‌కుమార్ తెలిపారు. కళ్యాణం జరిగే సమయంలో వైశ్యారాజు రఘురామరాజు బృందం ఆధ్వర్యంలో అన్నమాచార్య కీర్తనలు ఆలపించబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా 25తేదీ మధ్యాహ్నం 12గంటల నుండి సుమారు 10వేలు మందికి అన్నసమారాధన ఉంటుందని భక్తులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

యువత సమాజంపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ సంపత్‌కుమార్

విజయనగరం, న్యూస్‌లీడర్ ప్రతీ యువతీ, యువకుడు సమాజంపై సానుకూల అభిప్రాయాన్ని కలిగి, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని ఒక మంచి పౌరునిగా ఎదగాలని ఎ.యు. ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఆర్.డి. సంపత్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక పూల్‌బాగ్ ఎంఆర్‌పిజి కళాశాలలో జరిగిన ఏడురోజుల బృహత్ కార్యశాల ఆహ్వాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఇతరులకు సహాయపడినప్పుడే మానవజీవితానికి సార్థకత అని అన్నారు. పూల్‌బాగ్ కాలనీ స్లమ్‌లో నిర్వహించనున్న ఈ ఏడురోజుల మెగా వర్క్‌కేంప్‌కు కన్వీనర్‌గా ఉన్న జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.ఎన్‌వివిఎస్ సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎ.యు. ప్రత్యేకాధికారి ప్రొఫెసర్ చౌదరి అప్పారావు ప్రత్యేకాతిథిగా పాల్గొని యువత, సామాజిక సేవా అవసరం అనే అంశంపై వివరించారు. కళాశాల సంచాలకులు ప్రొఫెసర్ ఐ.భాస్కరరెడ్డి, ఫార్మసీ కళాశాల అధ్యక్షులు పి.ఉదయశంకర్, కె.రమణయ్య, డా.సరోజ్‌కుమార్, గోటేటి హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతి పత్రం అందిస్తున్న కార్మికులు

బొబ్బిలి : బొబ్బిలి మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు జివో151 ప్రకారం రూ.11 నుంచి రూ.12వేలు ఇవ్వాలని, జివో అమలు చేయాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆర్‌డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జివో 151 ప్రకారం కాంట్రాక్టు కార్మికులందరికీ పెరిగిన 1000 రూపాయల వేతనం ఎరియర్స్‌తో చెల్లించాలని డిమాండ్ చేశారు. పని నిలుపుదల చేసిన వి.శంకరరావు, జె.రమేష్‌లను పనిలోకి తీసుకోవాలని, పిఎఫ్, మున్సిపల్ కోడ్ ద్వారా 2008లో రికవరీ అయిన డబ్బులు యూత్‌క్లబ్ కోడ్‌కు ట్రాన్స్‌ఫర్ చేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 20న మున్సిపల్ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.వెంకటరమణ, ఎం.గురువులు, జి.గౌరి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు వ్యవస్థపై త్వరలో చిత్రాన్ని నిర్మిస్తాం

జోగినాయుడు



జిల్లా ఎస్పీతో మాట్లాడుతున్న జోగినాయుడు

విజయనగరం, న్యూస్‌లీడర్ ప్రముఖ ఫిల్మ్ యాక్టర్, ఫిల్మ్ స్టూడియో అధినేత జోగినాయుడ (జోగి బ్రదర్స్) విజయనగరం జిల్లా ఎస్పీ జి. పాలరాజును జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పాలరాజుతో జోగినాయుడు సమావేశమయ్యారు. తాను పోలీసు వ్యవస్థ పనితీరుపై ఒక చిత్రాన్ని నిర్మించనున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ చిత్రాన్ని తీసేందుకుగాను పోలీసు వ్యవస్థ పనితీరు, పోలీసుశాఖ సామాన్య ప్రజానీకానికి అందించే సేవలు, క్రిందిస్థాయి పోలీసు వ్యవస్థ పనితీరు, కేసుల దర్యాప్తులో అవలంభించే విధి విధానాలు, క్రమశిక్షణ మొదలగు అంశాలను గురించి ఎస్పీతో జోగినాయుడు, డ్రోణా కన్సల్టెన్సీ అధినేత, ప్రముఖ వ్యక్తిత్వ వికాశ నిపుణులు సురేష్ బేతా చర్చించారు. పోలీసు వ్యవస్థ గురించి క్షేత్రస్థాయిలో ఇంకనూ పరిశీలన చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. త్వరలో తాము పోలీసులపై నిర్మించే చిత్రానికి ఇప్పటికే కథను సిద్ధం చేసుకున్నట్లు, చిత్రాన్ని నిర్మించేందుకు చర్యలను ఏప్రిల్‌మాసంలో ప్రారంభించనున్నట్లుగా జోగినాయుడు తెలియజేశారు.

తప్పిపోయిన బాలుడు తల్లిచెంతకు



విశాఖపట్నం,న్యూస్ లీడర్: మాదవదారకు చెందిన నీతూసింగ్ కుమారుడు అనుమోల్‌సింగ్ (4) తప్పిపోవడంతో ఈచిన్నారి ఆచూకీని కొందరు అపరిచిత వ్యక్తులు 1098 చైల్డ్‌లైన్‌కు గురువారం రాత్రి సమాచారమందించారు. తక్షణమే అప్రమత్తమైన చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్‌ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఫోరం ప్రతినిదులు సాయి, బాలకృష్ణల సహకారంతో మాదవదార ఉడాకోలనీలో వున్న చిన్నారిని రక్షించి స్థానిక పోలీసులకు అప్పగించారు. చిన్నారి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న సమాచారం తెలుసుకున్న తల్లి,బందువులు ఎయిర్ పోర్టుజోన్ సిఐ మళ్ళ శేషును కలుసుకున్నారు. బందువుల నుంచి రాతపూర్వక హామీతీసుకుని చిన్నారిని అప్పగించారు.

ఉద్యమకారులను అరెస్టు చేయడం అప్రజాస్వామ్యం

ప్రత్యేక హెూదా సాధన సమితి ప్రతినిధి మోహనరావు



సమావేశంలో మాట్లాడుతున్న మోహనరావు

ఆమదాలవలస,న్యూస్‌లీడర్: ప్రత్యేకహెూదాకోసం ప్రజలంతా రోడ్డెక్కి ఉద్యమాలు చేస్తుంటే ఉద్యమకారుల్ని అరెస్టులు చేయించడం ఉద్యమాన్ని అణగదొక్కడం వంటి ప్రభుత్వ అప్రజాస్వామిక విదానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రత్యేకహెూదా సాదన సమితి ప్రతినిది జెజె మోహనరావు తెలిపారు. శుక్రవారం సమితి ఆధ్వర్యంలో మోహనరావు ఇంటిఆవరణలో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం బేషరతుగా ఉద్యమ కారు లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత నాలుగేళ్ళుగా కేంద్రంతో లాలూచిపడి హెూదాయే వద్దు ప్యాకేజీయే ముద్దు అని ప్రగల్బాలు పలికిన చంద్రబాబు ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండటంతో రాజకీయ డ్రామాలాడుతున్నారని ఎద్దేవా చేశారు.హెూదాకోసం ఇప్పటిదాకా మౌనం వహించి ఇప్పుడు ఏదో జ్ఞానోదయం అయినట్లు ప్రజల్ని మభ్యపెడుతున్న టీడీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈకార్యక్రమంలో సమితి సభ్యులు సనపల అన్నాజీరావు, ప్రొఫెసర్ చింతాడ రవికుమార్, బొడ్డేపల్లి మోహనరావు, టి అన్నంనాయుడు, సనపల వరహానరసింహ పాల్గొన్నారు.

పని చేయని అధికారులపై చర్యలు తప్పవు

సమీక్ష సమావేశంలో కలెక్టర్ ధనుంజయరెడ్డి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్య సాధనలో పని చేయని అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె. ధనుంజయరెడ్డి హెచ్చరించారు. కోటబొమ్మాళి మండలంలో గల శివకేశవ పంచాయతన క్షేత్రంలో గల కళ్యాణమండపంలో వ్యక్తిగత మరుగుదొడ్లపై మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు సొంత మండలమైన కోటబొమ్మాళి జిల్లాలో 20వ స్థానంలో ఉండటంసిగ్గు చేటు అన్నారు. వెలుగు ఏపీఎం ఎస్. హేమసుందరరాజుతో పాటు వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు ఇతర అధికారులు పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ని సార్లు చెప్పినా మీ పద్ధతులు మారటం లేదని, 24 గంటలు మహిళలతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించే మీకు ఇంత నిర్లక్ష్యమా యని కలెక్టర్ మండి పడ్డారు. పనికి రాని పాత మరుగుదొడ్ల ఫోటోలు పెట్టి నమ్మబలికితే నమ్మేందుకు తానేమి పిచ్చివాడునుకాదని, గ్రామ స్థాయి, మండల స్థాయి, సమగ్ర సమాచారం నా వద్ద ఉందని, కథలు చెప్పవద్దని మందలించారు. ఒండల ప్రత్యేకాధికారి కె. శ్రీదేవి, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఈఈ రవేంద్ర, తహశీల్దార్ వి. శివబ్రహ్మానందం, ఎంపీడీఓ ఎం. రేణుక, ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, ఏఎంసీ చైర్మన్ వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు తదితరులు ఉన్నారు.

అమెరికాతో వాణిజ్య యుద్ధానికి సై అంటున్న చైనా



బీజింగ్:

అమెరికాతో వాణిజ్య యుద్ధానికి ఏమాత్రం భయపడేది లేదని చైనా నేడు స్పష్టంచేసింది. తాము కూడా అమెరికాపై వాణిజ్య ఆంక్షలు విధిస్తామని హెచ్చరించింది. అమెరికా నుంచి దిగుమతయ్యే వస్తువులపై సుంకాలను పెంచుతామని వెల్లడించింది. సుంకాలు పెంచాలనుకుంటున్న పలు అమెరికా వస్తువుల జాబితాను కూడా చైనా విడుదల చేసింది. తాజా పండ్లు, పంది మాంసం దగ్గరి నుంచి వైన్ వరకు పలు వస్తువులు జాబితాలో ఉన్నాయి. అయితే ఈ విషయంపై అమెరికాతో చర్చించి నిర్ణయం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వివాదాన్ని చర్చలతో పరిష్కరించుకోవడానికి సంసిద్ధత వ్యక్తంచేసింది.

చైనాపై అమెరికా ప్రభుత్వం నిన్న వాణిజ్య ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. చైనా నుంచి దిగుమతులపై 60బిలియన్ డాలర్ల వార్షిక సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం కార్యనిర్వహక ఉత్తర్వులు జారీ చేశారు. ఏ వస్తువు మీద ఎంత సుంకం విధించాలనేది మరో పదిహేను రోజుల్లో నిర్ణయిస్తామని తెలిపారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంతో చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తాము కూడా అమెరికా నుంచి దిగుమతయ్యే వస్తువులపై సుంకం విధిస్తామని హెచ్చరిస్తోంది. ట్రంప్ సర్కారు వాణిజ్య యుద్ధం మొదలుపెడితే తాము వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేసింది. అయితే తాము వాణిజ్య యుద్ధంలో పోరాడాలని అనుకోవట్లేదు..కానీ దాని గురించి ఏమాత్రం భయపడట్లేదని చైనా వాణిజ్య శాఖ వెల్లడించింది.

ట్రంప్ తాజా నిర్ణయంతో చైనా నుంచి దిగుమతయ్యే దాదాపు 1300 వస్తువుల ధరలు పెరిగే అవకాశముందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. చైనాపై వాణిజ్య ఆంక్షలు సహేతుకమైనవేనని ట్రంప్ సమర్థించుకున్నారు. అమెరికా కార్లపై చైనా 25శాతం పన్ను విధిస్తోంది.. అదే చైనా కార్లపై అమెరికాలో 2.5శాతం పన్ను మాత్రమే ఉందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ విషయంలో దీర్ఘకాలంలో చైనాతో సంప్రదింపులు సాగించినా ఫలితం లేకపోయిందనీ, దీంతో ఆంక్షలు విధించక తప్పలేదని ట్రంప్ అంటున్నారు. అమెరికా చరిత్రలోనే చైనాతో వాణిజ్య లోటు రికార్డు స్థాయిలో 375బిలియన్ డాలర్లకు చేరిందని చెప్పారు. కాబట్టి చైనాపై వాణిజ్య ఆంక్షలు సరియైనవేనని సమర్థించుకున్నారు. కాగా భారత్ విషయంలోనూ గతంలో ట్రంప్ ఇదే విధమైన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అమెరికా మోటార్‌సైకిళ్లపై భారత్‌లో అధిక సుంకాలు విధిస్తున్నారని, తాము మాత్రం భారత వాహనాలపై ఆ విధంగా సుంకాలు వేయడంలేదని, ఇలా కాకుండా పరస్పరం ఒకే విధమైన పన్నుల విధానం ఉండాలని ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు.

మూడింతలైన కరోడ్‌పతి ఎగ్జిక్యూటివ్‌లు



న్యూఢిల్లీ :


కార్పొరేట్ ఇండియాలో కరోడ్‌పతి సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల సంఖ్య గత రెండేళ్లలో మూడు రెట్లు పెరిగింది. 2015 ఆర్థిక సంవత్సరంలో రూ కోటికి పైగా వార్షిక వేతనం అందుకునే సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల సంఖ్య 422 నుంచి 2017లో ఏకంగా 1,172 మందికి పెరిగింది. కాపిటాలైన్ ఇతర వార్షిక నివేదికల గణాంకాల ఆధారంగా ఈ వివరాలు వెల్లడయ్యాయి. బడా కంపెనీలు సీనియర్ మేనేజ్‌మెంట్ ఉద్యోగులకు భారీ వేతనాలు చెల్లించడం, లాభాలు పెరగడంతో పలు మధ్యస్థాయి కంపెనీల నుంచి సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లుగా పలువురు ప్రమోట్ కావడంతో కరోడ్‌పతి ఎగ్జిక్యూటివ్‌ల సంఖ్య పెరిగింది. బీఎస్‌ఈ 200 గ్రూప్‌లో ప్రతి కంపెనీలో సగటున రూ 5.5 కోట్ల ప్యాకేజ్‌తో ఐదుగురు కరోడ్‌పతి ఎగ్జిక్యూటివ్‌లున్నారు. ఈ కంపెనీలు గత ఆర్థిక సంవత్సరంలో రూ 5000 కోట్లు (నికర లాభంలో 1.1 శాతం) సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల వేతనాలకు వెచ్చించాయి. ఇక హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో రూ కోటికి పైగా వేతనం అందుకుంటున్న సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల సంఖ్య అత్యధికంగా 105 కాగా, టీసీఎస్‌లో 91, భారతి ఎయిర్‌టెల్‌లో 82 మంది కరోడ్‌పతి ఎగ్జిక్యూటివ్‌లున్నారు.

700 మంది జవాన్ల ఆత్మహత్య!

న్యూఢిల్లీ :

నమ్మలేని నిజం ఇది. కేంద్ర బలగాలకు చెందిన 700 మంది జవాన్లు ఆత్మహత్య చేసుకున్నారు. గత ఆరేళ్లలో ఈ ఆత్మహత్యల పరంపర కొనసాగింది. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ గురువారం పార్లమెంటరీ ప్యానెల్‌కు తెలియజేసింది. నిస్సత్తువ, ఒంటరితనం, ఇంట్లో కారణాల వల్ల ఈ ఆత్మహత్యలు జరిగినట్లు కేంద్ర హోంశాఖ తన రిపోర్ట్‌లో వెల్లడించింది. కేంద్ర బలగాల్లో వాలెంటరీ రిటైర్మెంట్ ప్రతి ఏడాదికి 9 వేలు ఉన్నట్లు కూడా హోంశాఖ తెలిపింది. కేంద్ర బలగాలైన బీఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ, సీఐఎస్ఎఫ్, ఎస్ఎస్‌బీ, అస్సాం రైఫిల్స్ దళాలకు చెందిన జవాన్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. సీఆర్‌పీఎఫ్‌లో 2012 నుంచి 189 మంది జవాన్లు ఆత్మహత్య చేసుకున్నారు. మరో 175 మంది వివిధ ఆపరేషన్లలో ప్రాణాలు కోల్పోయారు. 2001 నుంచి బీఎస్ఎఫ్‌లో 529 సుసైడ్ చేసుకున్నారు. మరో 491 మంది దాడుల్లో మృతిచెందారు. ఇండో టిబెటన్ బోర్డర్ పోలిస్‌లోనూ 2006 నుంచి 62 మంది ఆత్మహతకు పాల్పడ్డారు. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూర్టీ ఫోర్స్‌లో 63 మంది సుసైడ్ చేసుకున్నారు. 2013 నుంచి శశస్త్ర సీమా బల్‌లో 32 మంది ఆత్మహత్య చేసుకున్నారు. 2014 నుంచి అస్సాం రైఫిల్స్‌లో 27 మంది సుసైడ్ చేసుకున్నారు.

బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు.. అయిదుగురి మృతి



నలంద :

బీహార్‌లోని ఓ బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు జరిగింది. ఆ ఘటనలో అయిదుగురు మృతిచెందారు. మరో 25 మంది గాయపడ్డారు. నలంద జిల్లాలో అక్రమంగా ఆ ఫ్యాక్టరీ నడిపిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పేలుడు వల్ల బాంబుల ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న అయిదు ఇండ్లు ధ్వంసమయ్యాయి. గాయపడ్డవారిని హాస్పటల్‌కు తరలించారు. 17 మంది పరిస్థితి విషమంగా ఉన్నది. ఇవాళ ఉదయం 5 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఘటనాస్థలానికి అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు చేరుకున్నారు. మంటల్ని అదుపు చేసేందుకు దాదాపు 2 గంటల సమయం పట్టింది. నలంద జిల్లాలోని జలాలాపూర్ ప్రాంతంలో ఫ్యాక్టరీ ఉన్నది. పేలుడుకు కారణాలను ఇంకా అన్వేషిస్తున్నారు. పేలుడు ధాటికి సుమారు కిలోమీటర వరకు ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ఏటీఎస్ పోలీసులు కూడా ఈ ఘటన పట్ల విచారణ మొదలుపెట్టారు.

ఒలింపియన్ పై రేప్, అబార్షన్ కేసు...

కామన్వెల్త్ గేమ్స్ బృందం నుంచి ఉద్వాసన



బెంగాల్:

ఒలింపిక్స్‌లో రెండు సార్లు భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారుడిపై రేప్, అబార్షన్ కేసు నమోదు కావడం సంచలనం రేపుతోంది. దాని వివరాల్లోకి వెళ్తే... వెస్ట్ బెంగాల్ కు చెందిన సౌమ్యజిత్ ఘోష్ (24) 2013లో టేబుల్ టెన్నిస్ లో జాతీయ చాంపియన్ గా అవతరించాడు. అదే సంవత్సరం బ్రెజిల్ ఓపెన్ ను కూడా గెల్చుకున్నాడు. 2014లో గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్ లో సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో క్వార్టర్స్ కు చేరుకున్నాడు, రెండు సార్లు (2012, 2016) ఒలింపిక్స్ లో పాల్గొన్న భారత జట్టులో సభ్యుడిగా ఉన్నాడు.

అతనికి అర్జున అవార్డు కూడా దక్కింది. కామన్వెల్త్ గేమ్స్ లో పాల్గొనేందుకు జర్మనీలో ప్రస్తుతం శిక్షణ పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో మూడేళ్ల క్రితం తనపై ఘోష్ అత్యాచారానికి పాల్పడ్డాడని యువతి (18) కోల్ కతా పోలీసులకు ఫిర్యాదు చేసింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగికదాడికి పాల్పడ్డాడని, తద్వారా గర్భం దాల్చగా కల్లబొల్లికబుర్లు చెప్పి అబార్షన్ చేయించాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. పెళ్లిపై ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంతో విసుగెత్తి పోలీసులను ఆశ్రయించానని వెల్లడించింది. దీంతో పోలీసులు, సౌమ్యజిత్ ఘోష్ పై అత్యాచారం (ఐపీసీ 376 సెక్షన్), మోసం (417 సెక్షన్), మహిళ అనుమతి లేకుండా గర్భస్రావం చేయించడం (313 సెక్షన్), మైనర్లపై లైంగికదాడి కేసులు నమోదు చేశారు. దీనిపై వేగంగా స్పందించిన కేంద్ర క్రీడామంత్రిత్వ శాఖ సౌమ్యజిత్ ను కామన్వెల్త్ కు వెళ్లే బృందం నుంచి తప్పించినట్లు ప్రకటించింది. ఆమె ఆరోపణలను ఖండించిన సౌమ్యజిత్ మాట్లాడుతూ, ఆమె తనకు బాగా తెలుసని అన్నాడు. ఆమె తల్లిదండ్రులతో కూడా తనకు సత్సంబంధాలు న్నాయని అన్నాడు. తామిద్దరం కలిసే ఉన్నామని, అయితే కెరీర్ కోసం ఆమెకు దూరమవుతున్నానని చెప్పానని అన్నాడు. ఏడాదిన్నర కాలంగా ఆమె బ్లాక్ మెయిల్ చేస్తోందని సౌమ్యజిత్ తెలిపాడు. దీంతో ఆమెతో సంబంధాన్ని, కేసులను పరీక్షంగా అంగీకరించినట్టైంది.

జస్టిస్ మంజునాథ రాజీనామా



అమరావతి:

ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ చైర్మన్ పదవికి జస్టిస్ కేఎల్ మంజునాథ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను మెయిల్ రూపంలో సీఎం చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్‌లకు పంపారు. రిజర్వేషన్లపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించినందున, ఇక తనకు పనిలేదని, అందువల్లే రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. కమిషన్‌కు చైర్మన్‌గా నియమించినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

ఆటోబోల్తా- 20 మంది విద్యార్థులకు గాయాలు

కర్నూలు :

కౌతాల మండలంలో పదో తరగతి విద్యార్థులు పరీక్ష రాసేందుకు వస్తున్న విద్యార్థుల ఆటో బోల్తా పడింది. 20 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన కౌతాల మండలంలో చోటు చేసుకుంది. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో 11 మంది బాలురు కాగా,9 మంది బాలికలు ఉన్నారు.

ఘోర అగ్నిప్రమాదం..13 మంది మృతి



హనోయ్ :

వియత్నాంలోని హో చి మిన్ నగరంలో శుక్రవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఓ నివాస సముదాయంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి సుమారు 13 మంది మృతిచెందారు. మరో 27 మంది తీవ్రంగా గాయపడ్డారు. అగ్ని ప్రమాదం జరిగిన మూడు బిల్డింగ్‌లలో సుమారు 700 ల అపార్టుమెంట్లు ఉన్నాయని, వీటిని 6 సంవత్సరాల క్రితమే నిర్మించారని అధికారులు తెలిపారు. అయితే ఎంత మంది మంటల్లో చిక్కుకున్నదనే విషయం, ప్రమాదానికి గల కారణాలు అధికారులు తెలియజేసేందుకు నిరాకరిస్తున్నారు.

చాలా మంది ప్రజలు గందరగోళంలో భవనంపై నుంచి దూకడం వల్ల చనిపోయారని స్థానికులు చెబుతున్నారు. అగ్ని ప్రమాదం కింద ఫ్లోర్‌లో చోటుచేసుకోవడం వల్లే ప్రమాద తీవ్రత ఎక్కువైందని అధికారులు చెబుతున్నారు. ప్రమాదస్థలంలో సుమారు 200 మంది అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. వియత్నాంలో 2002 సంవత్సరంలో జరిగిన అగ్నిప్రమాదంలో 60 మంది ప్రజలు చనిపోయారు.

అందుబాటులోకి ఐపీఎల్ టిక్కెట్లు



హైదరాబాద్:

ఈ ఏడాది హైదరాబాద్‌లో జరిగే ఐపీఎల్ మ్యాచ్‌లకు సంబంధించిన టిక్కెట్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న అభిమానులు ఇక వేచి ఉండాల్సిన అవసరం లేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంఛైజీ ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్ అమ్మకాలను శుక్రవారం ప్రారంభించింది. టిక్కెట్లు కావాల్సినవారు sunrisershyderabad.inను ఆశ్రయించాలి. రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఏప్రిల్ 9 నుంచి మే 19 వరకు జరిగే మొత్తం 7 మ్యాచ్‌లకు సంబంధించిన టిక్కెట్లను ఈ సైట్‌లో అందుబాటులో ఉంచారు. అంతేకాదండోయ్ అభిమానుల కోసం ప్రత్యేక ఆఫర్లు కూడా ప్రకటించారు. 5, 10 శాతం డిస్కౌంట్‌తోపాటు జెర్సీని కూడా సొంతం చేసుకునే అవకాశం కల్పించారు. టిక్కెట్ ధరలను ఆరు కేటగిరీలగా విభజించారు. రూ.500, రూ.781.25, రూ.976.56, రూ.1,171.88, రూ.2,734.38, రూ.3,906.25 ధరలతో టిక్కెట్లను అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్‌లోని 15 ఔట్‌లెట్ల ద్వారా టిక్కెట్లను అందుబాటులో ఉంచనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టోర్నీలో భాగంగా సొంతగడ్డపై హైదరాబాద్ ఏప్రిల్ 9న రాజస్థాన్ రాయల్స్‌ను ఢీకొట్టనుంది.

విలియమ్సన్ రికార్డు సెంచరీ



ఆక్లాండ్:

న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ అరుదైన రికార్డు సాధించాడు. అత్యధిక టెస్టు సెంచరీలు సాధించిన కివీస్ బ్యాట్స్‌మన్‌గా ఘనతకెక్కాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న డే & నైట్ టెస్టులో అతడు ఈ రికార్డు లిఖించాడు. టెస్టు కెరీర్‌లో 18వ శతకం నమోదు చేశాడు. 220 బంతుల్లో 11 ఫోర్లు, సిక్సర్‌తో 102 పరుగులు చేసి అవుటయ్యాడు.

తాజా శతకంతో మార్టిన్ క్రోవ్, రాస్ టేలర్‌ను విలియమ్సన్ అధిగమించాడు. వీరిద్దరూ 17 టెస్టు సెంచరీలు చేశారు. క్రోవ్, టేలర్ కంటే తక్కువ ఇన్నింగ్స్‌లోనే అతడు ఈ ఘనత సాధించడం విశేషం. 114 ఇన్నింగ్స్‌లోనే 18వ సెంచరీ తన ఖాతాలో వేసుకున్నాడు. క్రోవ్ 120 ఇన్నింగ్స్‌లో 17 సెంచరీలు చేయగా, టేలర్ 149 ఇన్నింగ్స్ తీసుకున్నాడు.

64వ టెస్ట్ ఆడుతున్న విలియమ్సన్ ఇప్పటివరకు 114 ఇన్నింగ్స్ ఆడి 5316 పరుగులు సాధించాడు. ఇందులో 18 సెంచరీలు, 26 అర్ధసెంచరీలు ఉన్నాయి. 28 ఏళ్ల విలియమ్సన్ భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధిస్తాడని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ఎఫ్‌బీతో పనిచేయడంపై ఈసీ పునరాలోచన

న్యూఢిల్లీ :

ఫేస్‌బుక్‌లో ఓటరు అవగాహనా కార్యక్రమాలు చేపట్టడంపై ఎన్నికల కమిషన్ (ఈసీ) పునరాలోచించనుంది. శుక్రవారం సాయంత్రం జరిగే ఈసీ ఉన్నతాధికారుల భేటీలో ఈ అంశం ప్రధానంగా చర్చకు రానుంది. ఫేస్‌బుక్‌లో డేటా ఉల్లంఘనలు చోటుచేసు



కోవడం, ఈ సమాచారాన్ని ఇతర దేశాల్లో ఎన్నికలను ప్రభావితం చేసేందుకు కేంబ్రిడ్జి ఎనలిటికా వంటి సంస్థలు ఉపయోగించడం వంటి అంశాలతో ఈసీ ఆందోళన చెందుతున్నట్టు సీఈసీ పేర్కొంది. ఎన్నికలపై ప్రతికూల ప్రభావం చూపేలా ప్రజాభిప్రాయాన్ని మలిచే ప్రయత్నాలు ఆందోళనకరమని..దీన్ని తాము తీవ్రంగా పరిగణిస్తామని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఓపీ రావత్ స్పష్టం చేశారు. ఈసీ భేటీలో దీనిపై విస్తృతంగా చర్చిస్తామని ఆయన పేర్కొన్నారు. ఓటరు అవగాహనా కార్యక్రమాలకు సంబంధించి ఈసీ ఇప్పటివరకూ సోషల్ మీడియాలో చురుకుగా ప్రచారం చేపడుతోంది. యువ ఓటర్ల నమోదు, వారు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించేందుకు ఈ వేదిక శక్తివంతమైందిగా ఈసీ భావిస్తోంది. రాష్ట్రాల్లో కూడా ఈసీ అధికారులు ఫేస్‌బుక్‌ను ఓటరు అవగాహనా ప్రచారానికి ఉపయోగిస్తున్నారు.

మెరుగైన సేవలందించడమే
అపోలో లక్ష్యం

అపోలో సిఈవో నీరజ్‌గార్గ్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్:

ప్రజలందరికీ నాణ్యమైన మెరుగైన సేవలందించడమే అపోలో లక్ష్యమని అపోలో ఆసుపత్రి సిఈవో నీరజ్‌గార్గ్ తెలిపారు. విశాఖలో అపోలో డయాగ్నిస్టిక్స్ పేరిట నడపబడుతున్న ల్యాబ్ అందించిన విస్తృత నాణ్యమైన సేవలకు గాను జాతీయస్థాయిలో ఎన్ఏబిఎల్ సర్టిఫికేషన్ హోదా పొందినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ వైద్యసేవలను అతితక్కువ ధరలకే అందిస్తూ నాణ్యమైన సేవలందిస్తున్నందుకుగానూ ఈఇరుదైన గౌరవం దక్కిందన్నారు. దేశవ్యాప్తంగా 50 కిపైగా డయాగ్నిస్టిక్స్ ల్యాబ్‌లు, 250కిపైగా పేషెంట్‌కేర్ సెంటర్లు వున్నాయన్నారు. అపోలో గ్రూపులో దేశవ్యాప్తంగా ల్యాబ్‌లు వున్నప్పటికీ విశాఖ బ్రాంచ్‌కు పురస్కారం దక్కడంతో సిబ్బందిని అభినందించారు. భవిష్యత్తులో మరో 100ల్యాబ్‌లు,1000 పేషెంట్ కేర్ సెంటర్లు నెలకొల్పనున్నట్లు తెలిపారు. అత్యంతనైపుణ్యం కలిగిన డాక్టర్ల పర్యవేక్షణలో మేరుగైన వైద్యసేవలందించడంలో దేశస్థాయిలో అపోలో ప్రధమంగా నిలుస్తుందన్నారు.

వన్‌టౌన్ సీఐ ఉమాకాంత్ సేవా కార్యక్రమం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:

స్వామి వివేకానంద అనాధశ్రమంలో శుక్రవారం విశాఖపట్నం వన్‌టౌన్ సీఐ ఉమాకాంత్ భార్య పుట్టిన రోజు సందర్భంగా వారి కుంటుంబ సభ్యులు పళ్ళు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సీఐ ఉమాకంత్ మాట్లాడుతూ ఎవరులేని అనాధలకు చేరదీసి వారికి సకల సౌకర్యాలు నిర్వహిస్తున్న సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సూరాడ అప్పారావు, దూడరాజు, దౌలపల్లి ఎల్లారావు తదితరులు పాల్గొన్నారు.




మాజీ అధ్యక్షుడి అరెస్టుకు రంగం సిద్ధం



సియోల్ :

అవినీతి ఆరోపణల కేసులో దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు లీ మ్యుంగ్-బక్ అరెస్టుకు రంగం సిద్ధమైంది. ఆయనను వెంటనే అరెస్టు చేయాలంటూ దక్షిణ కొరియా కోర్టు పోలీసు అధికారులను ఆదేశించింది. ఆయనపై చాలా అవినీతి ఆరోపణల కేసులు వచ్చాయని, అవన్నీ చేసినట్లు ఆధారాలు కూడా ఉన్నాయంటూ కోర్టు ఈ సందర్భంగా తెలిపింది. లీ మ్యుంగ్ 2008 నుంచి 2013 వరకు అధ్యక్షుడిగా పనిచేశారు. అయితే, ఆయనపై పలు అవినీతి కేసులు వచ్చాయి. దీంతో విచారణకు పిలిచిన సందర్భంలో ఆయన తనపై వచ్చిన ఆరోపణలు ఖండించారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని అన్నారు. దీంతో దర్యాప్తును సీరియస్‌గా చేసిన పోలీసులు కేసు విచారిస్తున్న సెంట్రల్ డిస్ట్రిక్ కోర్టుకు ఆధారాలు సమర్పించారు. ఈ నేపథ్యంలో ఆయనను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించింది. తాను అమాయకుడినని చెప్పుకుంటూనే సాక్ష్యాలు మాయం చేసే చర్యలకు లీమ్యుంగ్ దిగారని, సాక్షులను బెదిరించారని కూడా కోర్టు తెలిపింది. ఇదిలా ఉండగా, తన అరెస్టుకై ఆదేశాలు వచ్చిన వెంటనే లీమ్యుంగ్ సోషల్ మీడియాలో స్పందించారు. తాను అధ్యక్షుడిగా పని చేసినంతకాలం ప్రజలకు మంచి సేవలు అందించేందుకే కృషిచేశానని అన్నారు. ఏ క్షణంలో అయినా ఆయనను పోలీసులు అరెస్టు చేయవచ్చు. మోసం, అవినీతి, పన్ను ఎగవేత, బోగస్ చెల్లింపులువంటి ఆరోపణలు లీమ్యుంగ్‌పై నమోదు అయ్యాయి. సోమవారం ఆయనను అరెస్టు చేసే అవకాశం ఉంది.

సరిహద్దుకు బలగాలు



చర్ల:

సరిహద్దు ప్రాంతానికి ప్రత్యేక పోలీసు బలగాలు భారీగా తరలుతున్నాయి. సరిహద్దు ప్రాంతంలో నెలకొన్న విపత్కర పరిస్థితుల నేపథ్యంలో భద్రతను పటిష్ఠం చేసే క్రమంలో జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ నెల 26న భద్రాచలంలో శ్రీరామ నవమికి ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్నారు. ఈ నేపథ్యంలో, మావోయిస్టుల నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక భద్రతాచర్యలు చేపట్టారు.

మార్చి 2న బీజాపూర్ జిల్లాలోని పూజారికాంకేడ్ ఆటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పదిమంది మావోయిస్టులు మృతిచెందారు. ఈ నేపథ్యంలోనే, రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికార పార్టీ నేతలను మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ తీవ్రంగా హెచ్చరించిన విషయం పాఠకులకు తెలిసిందే. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మావోయిస్టుల నుంచి ఎటువంటి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకుగాను సరిహద్దులో విస్తృతంగా కూంబింగ్ ఆపరేషన్‌ను బలగాలు చేపట్టాయి. గ్రేహౌండ్స్, సీఆర్‌పీఎఫ్, స్పెషల్ పార్టీ, కోబ్రా బలగాలు కూడా సరిహద్దుకు తరలుతున్నాయి.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
శనివారం 24-3-2018

రకుల్ ఏం చెబుతుందంటే...

జీవితంలో గెలవడం అంత ఈజీ కాదు అనేది అందరికి తెలిసిన విషయమే. కానీ ఓటమి కూడా ఒక పాఠమే అనే ఆలోచన అందరికి అంత ఈజీగా తెలియదు. గెలవాలంటే ఎన్నో సార్లు ఓడిపోవాలి. గెలుపోటములు సహజం అని రోజు ఎవరో ఒకరు చెబుతూనే ఉంటారు. రీసెంట్ గా మాత్రం ఎక్కువగా రకుల్ జీవిత సత్యాన్ని తనదైన శైలిలో తెలుపడానికి ప్రయత్నం చేసింది. స్పైడర్ చిత్రం డిజాస్టర్ అవ్వడంతో రకుల్ కి తెలుగులో ఒక్క ఛాన్స్ రాలేదు. కార్తితో చేసిన తమిళ సినిమా మాత్రం కోలీవుడ్ లో అవకాశాలను అందిస్తోంది. అయితే రీసెంట్ గా ఇచ్చిన ఇంటర్వ్యూలో రకుల్ గెలుపోటముల గురించి వివరణ ఇచ్చింది. ఫెయిల్యూర్స్ అనేవి లైఫ్ లో విజయానికి పిల్లర్స్ లాంటివి. ఫెయిల్యూర్స్ లేకుంటే సక్సెస్ కి విలువ ఉండదు. ఓడినవారికే గెలుపు గురించి ఎక్కువగా తెలుస్తుంది.

ఆ మూవీకి అమీర్ సర్టిఫికేట్





కొంతమంది మాటలకు ఉండే విలువ అంతా ఇంతా కాదు. బాలీవుడ్ అగ్రహీరోల్లో ఒకరు అమీర్ ఖాన్. తనకు నచ్చిన విషయాన్ని వెంటనే పంచేసుకుంటాడు. నచ్చని విషయాన్ని ఎంత చెప్పమన్నా చెప్పని తీరు అతగాడి సొంతం. ఏదైనా సినిమా నచ్చితే.. ఆ మూవీ చిన్నదా? పెద్దదా? అన్న విషయాన్ని పట్టించుకోకుండా కాంప్లిమెంట్ ఇచ్చేయటం ఆయనకు అలవాటు.

తాజాగా అలాంటి కాంప్లిమెంట్ మాత్రమే కాదు.. సినిమా బాగుందన్న సర్టిఫికేట్ తో పాటు.. అప్పుడప్పుడు మాత్రమే ఇలాంటి సినిమాలు వస్తాయి.. మిస్ కాకండి అంటూ చెప్పటం మాటలా? ఈ రోజు రిలీజ్ అయిన హిచ్ కి మూవీకి అమీర్ సర్టిఫికేట్ ఇచ్చేశారు. రాణి ముఖర్జీ ప్రధానపాత్రలో పోషిస్తున్న ఈ మూవీని యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మించింది.

సిద్దార్థ్ మల్హోత్రా దర్శకత్వం వహించిన ఈ సినిమా గురించి అమీర్ ఖాన్ ట్వీట్ చేస్తూ.. చాలా కాలం తర్వాత ఒక మంచి సినిమా చూశాను. గొప్ప కథ.. అద్భుతమైన నటన.. సూపర్ సినిమా.. ఆద్యంతం ఆసక్తిని కలిగించేలా ఉంది.. అదే హిచ్ కి మూవీ..దయచేసి ఈ సినిమాను మిస్ కావొద్దు. చిత్ర బృందానికి ధన్యవాదాలు అంటూ ముగించారు. అమీర్ అంతటోడు ఇంతపెద్ద కాంప్లిమెంట్ ఇచ్చాక సదరు సినిమా సుడి తిరగకుండా ఉంటుందా?

హీటెక్కిస్తున్న హీనా



బిగ్ బాస్ సీజన్ 11కు అతి పెద్ద అట్రాక్షన్స్ లో ఒకరిగా నిలిచిన భామ హీనా ఖాన్. తన డ్రెసింగ్ కారణంగా జనాల్లో విపరీతమైన ఆసక్తిని క్రియేట్ చేయడంలో హీనా ఖాన్ బాగా సక్సెస్ అయింది. ఆ సీజన్ లో అనేక ఎపిసోడ్స్ లో డ్రామా అంత బాగా పండడంలో అత్యంత కీలక పాత్ర ఈ బ్యూటీదే.

కాస్ట్యూమ్స్ విషయంలో హీనా ఖాన్ చాలా నీట్ గా కనిపించింది. తనకు కంఫర్ట్ గా ఉండడానికి క్యాజువల్స్.. సాంప్రదాయ దుస్తులతో మాత్రమే బిగ్ బాస్ ఎపిసోడ్స్ లో కనిపించిన హీనా ఖాన్ ఒక్కసారిగా అవతారం మార్చేసింది. గ్లామర్ డాల్ అవతారం ఎత్తేసి.. ఫోటో షూట్స్ కూడా చేసేస్తోంది. అది కూడా మ్యాగజైన్ కవర్ పేజ్ కోసం కావడం మరీ విశేషం. ఫిట్ లుక్ అనే మేగజైన్ కవర్ పేజ్ కోసం ఫోటో షూట్ చేసిన హీనా ఖాన్.. అల్ట్రా మోడర్న్ అవతారం ఎత్తేసింది. ఈ మేగజైన్ మార్చ్ ఎడిషన్ కోసం అమ్మడిని ఎంపిక చేసుకుని.. ఆమె ఫిట్నెస్ కి గ్లామర్ జోడించి మరీ అందించారు.

సర్ ప్రైజ్ అంటూ ఈ అందాల ఫోటోను తనే అందరికీ చూపించింది హీనా ఖాన్. నీలి రంగులో ఉన్న బ్యాక్ లెస్ గౌన్ లో అమ్మడి అందాలు మరీ చూడముచ్చటగా ఉన్నాయి. పెదాల మెరుపుల నుంచి ప్రతీ డిపార్ట్ మెంట్ లో ఎన్నెన్నో జాగ్రత్తలు తీసుకున్న సంగతి అర్థం అవుతుంది. హీనా కళ్లలో కనిపించే కాన్ఫిడెన్స్ ఈ ఫోటోకు అసలు సిసలైన అట్రాక్షన్.

మూవీ రివ్యూ



ఓ సందర్భంలో కల్యాణ్ (కల్యాణ్ రామ్) ఇందు (కాజల్)ను చూస్తాడు. ఆమెను చూసిన వెంటనే ప్రేమిస్తాడు. కానీ ఇందు.. కల్యాణ్ నుంచి తప్పించుకుని తిరుగుతుంటుంది. ఈ నేపథ్యంలో ఇందు ఓ సమస్యలో ఇరుక్కుంటుంది. ఆ సమస్య నుంచి తన తెలివితేటలతో బయట పడేస్తాడు కల్యాణ్. ఈ తరుణంలో ఇం దుకి కల్యాణ్‌పై ప్రేమ పెరుగుతుంది. ఇందు నాన్న జయ ప్రకాశ్‌రెడ్డి ఎమ్మెల్యేని అల్లుడిగా చేసుకోవాలనుకుంటాడు. కానీ ఆ నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా గాడప్ప (రవి కిషన్)బాధ్యతలు నిర్వర్తి స్తుంటాడు. దాంతో ఇందును గాడప్పకి ఇచ్చి పెళ్లి చేయాలనుకుంటాడు. ఈ నేపథ్యంలో కల్యాణ్ వచ్చి ఇందుని ప్రేమిస్తున్నా నంటాడు. అది విని 'నువ్వు కూడా ఎమ్మెల్యే అవ్వు' అని కల్యాణ్‌తో చెప్తాడు జయప్రకాశ్. దాంతో ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకోవడానికి ఎమ్మెల్యే అవుతానని చెప్పి కల్యాణ్.. గాడప్పతో ఛాలెంజ్ చేస్తాడు. మరి ఆ ఛాలెంజ్‌లో కల్యాణ్ ఎలా నెగ్గాడు? ఇందుని పెళ్లి చేసు కున్నాడా? అన్న విషయాలు తెరపై చూడాలి.

కథాంశం : ఇదో కమర్షియల్ సినిమా. ప్రతీదీ కమర్షియల్‌గానే సాగుతుంది. ప్రథమార్థంలో కథేమీ ఉండదు. కేవలం ఇందుని ఇంప్రెస్ చేయడానికి కల్యాణ్ పడే తాపత్రయం కనిపిస్తుంది. కల్యాణ పాత్రను మంచి లక్షణాలను అబ్బాయిగా చూపించడానికి తొలి సగాన్ని వాడుకున్నాడు దర్శకుడు. కబ్జా అయిన ఇందు ఆస్తిని తిరిగి రప్పించడానికి కల్యాణ్ వేసే ప్లాన్, దాన్ని అమలు పరిచే తీరు లాజిక్‌కి దూరంగా ఉన్నా ఫన్నీగా అనిపిస్తుంది. ప్రేక్షకులకు కావా ల్సిన వినోదం ఆ ఎపిసోడ్‌లో దొరకు తుంది. ద్వితీయార్థం పూర్తిగా ఎమ్మెల్యే అవడానికి కల్యాణ్ చేసే ప్రయత్నం నుంచే మొదలవుతుంది. కమర్షియల్ విలువలతో పాటు చిన్న పిల్లలు చదువుకోవాలి తప్ప పనికి వెళ్ల కూడదు అనే మంచి పాయింట్‌ని చూపించాడు. ప్రతి సన్నివేశం ఊహకు అందుతూ సాగుతుంటుంది. కానీ వినోదం మాత్రం ఖాయం. చాలా సన్నివేశాలు లాజిక్‌కు దూరంగా ఉంటాయి. కానీ ఇలాంటి సినిమాల్లో లాజిక్ పట్టించుకోకూడదు. అలా పట్టించుకోకపోతే ద్వితీయార్థం కూడా నచ్చుతుంది. పాటలు, ఫైట్‌లు పంచ్ డైలాగులు కమర్షియల్‌గానే సాగాయి. మొత్తంగా చూస్తే ఇది తెలిసిన కథే. కమర్షియల్ విలువలు జోడించి వినోదాత్మకంగా తెరకెక్కించాడు దర్శకుడు.

అతన్ని ఒక్కసారే కలిసిందట




హీరోయిన్లకు ఉండే పరిమితలకు అతీతం కాజల్. సినిమా సినిమాకు రెట్టింపు సొగసుతో టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకు తిరుగులేదన్నట్లుగా ఉండే ఈ ముద్దుగుమ్మ నటించిన తాజా చిత్రం ఎంఎల్ఏ. కల్యాణ్ రామ్ తో జత కట్టిన ఈ చందమామ ఏ విషయమైనా ఓపెన్ గా మాట్లాడేస్తుందన్న పేరుంది.

ఇదే ఆమెకు కొన్నిసార్లు ఇబ్బందులకు గురి చేయటం వేరే విషయం. దెబ్బలు తిన్నప్పుడే రాటు తేలతారన్న చందంగా .. తన మాటలతో తనను తొక్కేయాలన్న ప్రతిసారీ ఆమె తన టాలెంట్ తో తన స్థానాన్ని కాపాడుకుంటూ వచ్చింది. గతంతో పోలిస్తే అవకాశాలు కాసిన్ని తగ్గినా.. ఆమె ఇండస్ట్రీ చూసినప్పుడు ఇప్పుడామె చేతిలో ఉన్న సినిమాలు చూసినప్పుడు ఆమె బిజీ అనే చెప్పాలి.

ఒక్క సినిమా చేసి చదువుకోవటానికి వెళ్లిపోదామన్న ఆలోచనతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చినట్లుగా కాజల్ చెప్పింది. ఆమె మొదటి సినిమా లక్ష్మీ కళ్యాణం. అందులో హీరో కల్యాణ్ రామ్. మళ్లీ ఇదే జంట.. పదేళ్ల తర్వాత కలిసి నటించటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

తన మొదటి సినిమా హీరో అయిన కల్యాణ్ రామ్ తో మూవీ చేసిన తర్వాత.. గడిచిన పదేళ్లలో ఒక్కసారి మాత్రమే కలిసినట్లుగా కాజల్ చెప్పింది. ఎవరి వ్యక్తిగత జీవితాలతో.. సినిమాలతో బిజీగా ఉండటంతో కలవటం సాధ్యం కాలేదని చెప్పింది. ఉన్నది ఉన్నట్లుగా చెప్పే విషయంలో కాజల్ కు సరిసాటి మరెవరూ ఉండరన్న విషయాన్ని తాజా మాటలతో మరోసారి ప్రూవ్ చేసిందని చెప్పక తప్పదు.

మూవీ రివ్యూ



నాలుగు సార్లు ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న రుద్రరాజు దేవీ ప్రసాద్(దేవీ ప్రసాద్) కుమారుడు రుద్రరాజు సాగర్ (శ్రీ విష్ణు). 'పండిత పుత్ర పరమ శుంఠ' అన్నట్టుగా చదువుల్లో పరమ పూర్. డిగ్రీ తన్నుతూ తన్నుతూ తన చెల్లెలితో కలిసి పరీక్షలు రాస్తాడు. చదువు అస్సలు ఎక్కదు. పరీక్ష లంటే భయం. కానీ, తన తండ్రి ఆనందం కోసం ఏదైనా చేద్దామని తహతహ లాడుతుంటాడు. అందుకోసం వ్యక్తిత్వ వికాస పుస్తకాలు చదువుతూ, ఆ క్లాస్‌లకు వెళ్తూ తనని తాను మార్చుకుంటూ.. నాన్నకు నచ్చే ట్లుగా బతకడానికి ప్రయత్నిస్తుంటాడు. కానీ, ఆ ప్రయత్నాలు విఫలమవుతుంటాయి. ఈ ప్రయత్నంలో సాగర్ ఏం తెలుసు కున్నాడు? జీవితానికి, జీవితంలో స్థిర పడ టానికి తనిచ్చిన నిర్వచనం ఏంటి? అనేదే కథ.

కథాంశం : జీవితంలో స్థిర పడటం అంటే ఏంటి? డబ్బులు సంపాదించ డంలోనే ఆనందం ఉంటుందా? అనే పాయింట్‌ను టచ్ చేస్తూ సాగే కథ ఇది. వ్యక్తిత్వ వికాస పుస్తకాలు.. వ్యక్తిత్వ వికాస విజ్ఞులు చెప్పే మాటలు అన్నీ శుద్ధ దండగ అనే తెల్చి చెప్పే ప్రయత్నం చేశాడు దర్శకుడు. సాగర్ అనే కుర్రాడి పాత్రని మలిచిన విధానం ఆకట్టుకుంటుంది. ఆ పాత్రని ఈతరం కుర్రకారు చాలామంది తమతో పోల్చి చూసుకుంటారు. సన్నివేశాలు, పాత్రల మధ్య సంఘర్షణ అన్నీ సహజంగా ఉన్నాయి. పరీక్షల కోసం కుర్రాళ్లు పడే కుస్తీలు, పిల్లలపై తల్లిదండ్రుల ఆశలు, వ్యక్తిత్వ వికాస నిపుణులు ఇచ్చే ఉపన్యాసాలు ఇవన్నీ కళ్లకు కట్టినట్లు చూపించాడు. 'తారే జమీన్ పర్', 'త్రీ ఇడియట్స్' సినిమాల స్ఫూర్తి ఇందులో కనిపిస్తుంది. మనకు నచ్చిన పనిచేయడంలోనే ఆనందం ఉంది అనే ఇతివృత్తాన్ని మనసుకు హత్తుకునేలా చూపించాడు దర్శకుడు. పతాక సన్నివేశాలు కూడా అందుకు బలాన్ని ఇస్తాయి. విద్యార్థుల మనస్తత్వాలు.. తల్లిదండ్రుల ఆలోచలు.. ర్యాంకుల కోసం పరుగు.. ఇలాంటివి మారాలని చాటి చెప్పే చిత్రం ఇది. భవిష్యత్‌లో ఏదో కావాలని చిన్న చిన్న ఆనందాలను వదిలేసి వెంపర్లాడే ఈ తరానికి కళ్లకు కట్టేలా గట్టి సందేశాన్ని ఇచ్చింది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832